RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం


PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

04 జనవరి 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:184

## ఆర్ఆర్ఆర్ కు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**సెక్రెటేరియేట్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ మణిహారం రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్)కు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇందుకోసం అటవీ - ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ప్రత్యేకంగా నియమించుకోవాలని చెప్పారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , మంత్రివర్గ సహచరులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో రీజినల్ రింగ్‌రోడ్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్షించారు. నాగ్‌పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రాలకు కచ్చితంగా బీటీ రోడ్లు ఉండాల్సిందేనని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వీలైనంత వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలన్నారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , కొండా సురేఖ , ధనసరి సీతక్క , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి , పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు

# మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి
### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన మంత్రి పొంగులేటి



పాలేరు నియోజకవర్గ ప్రతినిధి జనవరి 3 (ప్రజాబలం) పాలేరు నియోజకవర్గం సంక్రాంతిలోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ (ఎర్రగడ్డ తండ)లో 29,



నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఇండ్లకు కూడా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని, మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధుల నివేదిక తయారు చేయాలని అన్నారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ...

### తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.



ఖమ్మం, జనవరి 3, దేశ నిర్మాణంలో, వివిధ రంగాలకు నిపుణులను అందించడంలో ఐఐటీల పాత్ర చాలా గొప్పదని, ఇవి భారతదేశ కలల కర్మాగారాలని ప్రశంసించారు.. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. ఐఐటీ కందిలో నిర్వహించిన ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ వర్క్ షాప్ లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి.. దేశ నిర్మాణంలో ఐఐటీల ప్రాముఖ్యతను వివరించారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించనున్న పాలసీలు, అమలు చేయాలని భావిస్తున్న అనేక అంశాలను ఈ సదస్సులో ప్రస్తావించారు.హైదరాబాద్ ఐఐటీ ఆవిష్కరణలు, అద్భుతమైన పనితీరుకు చిరునామాగా మారిందన్న డిప్యూటీ సీఎం.. ఇవి కేవలం విద్యాసంస్థలు మాత్రమే కాదని.. దేశ నిర్మాణానికి వేదికలు అని అన్నారు. ఐఐటీ హైదరాబాదు ద్వారా ఇప్పటి వరకు 11,500 పరిశోధన ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు లభించాలని ప్రశంసించిన భట్టి విక్రమార్క.. ఇక్కడ నుంచి మొదలైన స్టార్టప్ ల ద్వారా రూ.1,500 కోట్ల ఆదాయం సమకూరడం చాలా గొప్ప మార్పుగా చెప్పారు.ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ కింద మోనాష్ యూనివర్సిటీ సహకారంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మొత్తం దేశానికి, ప్రపంచానికి ఉపయోగపడతాయన్నారు. తెలంగాణలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించడంలో ఈ వర్క్ షాప్ సహకార స్ఫూర్తి కి అద్దం పడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.దేశీయ విద్యారంగంలో అత్యున్నత విద్యాసంస్థలుగా రూపుదిద్దుకున్న ఐఐటీ సంస్థలను స్థాపించాలనే ఆలోచనకు ఆద్యుడు ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అని గుర్తు చేసిన డిప్యూటీ సీఎం, ఈ సంస్థల్ని ఆధునిక భారతదేశ దేవాలయాలుగా అభివర్ణించారని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా దేశంలోని పేదరికం, అసమానతల పై పోరాడడానికి అవసరమైన సాధనాలుగా ఐఐటీలను నెహ్రూ అభివర్ణించారని భట్టి విక్రమార్క గుర్తు చేశారు.రాష్ట్రంలోని హైదరాబాద్ విశిష్ట గుర్తింపు సాధిస్తున్న ఐఐటీ ఏర్పాటుకు ఎంతో కృషి జరిగిందన్న భట్టి విక్రమార్క.. నాటి సీఎం, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. వైఎస్ హయాంలోనే ఈ సంస్థలకు హైదరాబాద్ లో పునాదులు పడ్డాయని, ఆ సమయంలో తాను ఎమ్మెల్సీగా భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానంటూ వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పరిశోధనల్ని, సాంకేతికతల వినియోగాన్ని ప్రోత్సహిస్తోందన్న భట్టి విక్రమార్క.. క్లిష్టమైన ఖనిజాలను వెలికి తీసేందుకు సమర్థవంతమైన మార్గాలు కనుగొనడం, స్థిరమైన మైనింగ్ పద్ధతులను రూపొందించడం అవసరమని అన్నారు. అందుకే.. ఈ రంగంలో ప్రత్యేక ప్రోత్సాహకాల్ని ప్రకటించడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ప్రకారం.. పరిశోధన.. వాటి సంబంధిత సైన్స్ ఆధార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.క్లిష్టమైన ఖనిజాలు.. పారిశ్రామిక ముడి పదార్థాలు మాత్రమే కాదని, అవి హరిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి ఉపయోగపడతాయని అన్నారు. సోలార్ పవర్ ప్యానెల్స్, విండ్ టర్బైన్లు, ప్రతి ఎలక్ట్రిక్ వాహనం, విద్యుత్తు నిల్వ బ్యాటరీలు వంటివి క్లిష్టమైన ఖనిజాల ద్వారానే తయారవుతాయని అన్నారు. అందుకే.. వాటిని పర్యావరణ అనుకూలంగా వెలికి తీసి రాష్ట్ర, దేశ నిర్మాణానికి వినియోగిస్తామని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ అనుకూల విధానాలు అనుసరించనుందన్న భట్టి విక్రమార్క? 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయనున్నట్లు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీని భవిష్యత్తు ఇంధనం గా భావిస్తున్నామని.. ఈ రంగంలో మరిన్ని పరిశోధనల్ని ప్రోత్సహిస్తామని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ, స్థిరమైన టెక్నాలజీ, శాస్త్రీయ ఆవిష్కరణలలో దేశంలో మొదటి స్థానంలో నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని వెల్లడించారు.

## రైతులకు క్షమాపణ చెప్పండి కేటీఆర్



హైదరాబాద్, జనవరి 3, ఇచ్చిన హామీలు అమలు చేసే సత్తా లేకుంటే రైతన్నలకు క్షమాపణ చెప్పండి. అంతేగానీ ప్రమాణ పత్రాల పేరుతో రైతుల పై కేసులు పెట్టే ప్రయత్నం మానుకోవాలి. రైతులను భయాందోళనకు గురి చేసే కుట్ర చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతన్నలను దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం మానుకోవాలి. ప్రజల సొమ్మును రైతన్నలు తింటున్నారన్న దుష్ప్రచారం ఆపాలని' బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్ లో కేటీఆర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. రైతు భరోసాను ఎగొట్టే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది. హామీలు నెరవేర్చే సత్తా లేకుంటే రైతన్నలకు క్షమాపణ చెప్పండి. రైతన్నల నుంచి ప్రమాణపత్రాలు అడగడానికి సిగ్గు ఉండాలి. రైతన్నలకు హామీ ఇచ్చి మోసం చేసిన ప్రభుత్వమే ప్రమాణ పత్రం చేయాలి. ప్రభుత్వానికి దమ్ముంటే రైతన్నలకు ఇచ్చిన రైతు భరోసా పైన లబ్ధిదారుల జాబితా బయట పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో కౌలు రైతులకు, రైతు కూలీలకు రైతుబంధు ఇచ్చారో సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి. రైతు భరోసాకు దరఖాస్తులంటూ కొత్త డ్రామా మొదలుపెట్టింది. ప్రజాపాలన - అభయ హస్తం పేరుతోనే ప్రజలందరి నుంచి దరఖాస్తులు తీసుకుంది. 6 గ్యారంటీల కోసమని కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంది.దరఖాస్తుల పేరుతో కాంగ్రెస్ కాలయాపన చేస్తోంది. గతంలో శాసించే స్థాయికి తెచ్చిన రైతన్నను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం యాచించే స్థితికి తీసుకువచ్చింది. గతంలో ప్రమాణాలు పెట్టి ఓట్లు పెట్టి గుడుల దగ్గరికి పోయిన కాంగ్రెస్ నేతలు నేడు రైతన్నలతోని ప్రమాణ పత్రాలు అడుగుతోంది. ప్రమాణపత్రాలు అడగడానికి సిగ్గు ఉండాలి. పుటి దాకా రైతుల నుంచి కొన్న పంట కొనుగోలు వివరాలు, ఇచ్చిన బోనస్ వివరాలను వివరాల జాబితాలను గ్రామాలలో పెట్టాలి. మేం రైతుబంధు పథకాన్ని తీసుకువస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని బొంద పెట్టాలని చూస్తోంది. రైతు బంధులో 22000 కోట్లు పక్కదారి అని దుష్ప్రచారం చేస్తుంది. గ్రామాల వారీగా దుర్వినియోగంపై జాబితా విడుదల చేయాలి. పత్తి రైతుకి, కంది రైతుకి, పసుపు, చెరుకు, పోడు భూముల రైతన్నలకు ఇచ్చిన రైతుబంధును దుబారా అని ప్రభుత్వం అబద్ధాలు ఆడుతున్నది. ప్రమాణ మాత్రం ఎందుకివ్వాలని రైతన్నలు ప్రభుత్వాన్ని నిలదీయాలి. గతంలో 12 సార్లు డబ్బులు వచ్చాయని ప్రభుత్వానికి చెప్పాలి. ఇప్పటికే ఒక్కో రైతుకి ఎకరానికి 17500 వేల చొప్పున రాష్ట్ర రైతులకు రూ.26 వేల కోట్లకు పైగా బాకీ పడింది. రూపాయి లంచం లేకుండా కోటి 52 లక్షల మందికి రైతుబంధు వేశాం. రుణమాఫీ, రైతు భరోసా గురించి అడిగితే రైతులను బిచ్చగాళ్ళని మంత్రులు అంటున్నారు. రైతుల పట్ల ఉన్న ఆలోచన ధోరణి ఇది. వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలి. 22 లక్షల కౌలు రైతాంగానికి రేవంత్ రెడ్డి ఉత్తరం రాసిండు. ఇప్పుడు రైతు భరోసా ఎగ్గొట్టడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ప్రజలకు తెలియజేసి రాష్ట్ర రైతాంగాన్ని చైతన్యవంతం చేద్దాం. సంక్రాంతిలోగా రైతు భరోసాను అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దాం. ఎన్నికల్లో చెప్పకున్నా దేశ చరిత్రలో రైతుకి పెట్టుబడి సాయం ఇచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్ ఒక్కరే. ఎలాంటి దరఖాస్తులు చేయకుండా రైతుబంధు అందించాం. 11 సీజన్లలో రూ.73 వేల కోట్లు రైతుల ఖాతల్లోకి వేశాం. 12వ సీజన్లో రైతులకు ఇవ్వాల్సిన డబ్బులను కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్ కు లేఖరాసి ఆపింది. ఏడాది దాటినా రైతు భరోసా రూపంలో రైతన్నలకు ఒక్క రూపాయి ఇయ్యలేదు. బీఆర్ఎస్ దాచిపెట్టిన 7500 కోట్లు మాత్రమే రైతు భరోసా పేరుతో ఇచ్చారు. వరంగల్లో రాహుల్ గాంధీని తెచ్చి రైతన్నలను ఉద్ధరిస్తామని చెప్పారు. రైతు డిక్లరేషన్ లో భాగంగా ఎకరానికి రూ.15 వేలు, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఆర్థిక భరోసా ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఇప్పుడు రైతులతోనే ప్రమాణ పత్రాలు తీసుకుంటూ వారిని ఆందోళనకు గురిచేస్తోంది' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.

ప్రజాబలం

04 జనవరి 2025 శనివారం

# ఇజ్రాయెల్ యుద్ధకాంక్ష!

ఉధృతమైన మారణహోమంగా 2024 సంవత్సరం చరిత్రలో నిలిచిపోయినా కానీ, కొన్ని ధనిక, అత్యంత శక్తివంతమైన సంస్థలు మాత్రం ఈ మారణహోమం సాధారణమైనదే అన్న భావనతో ఉంటున్నాయి. ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణహోమానికి పాశ్చాత్య ప్రభుత్వాలు నివారించే ప్రయత్నాలు చేపట్టడం లేదు. ప్రపంచంలో అగ్రరాజ్యం అమెరికా కూడా ఇజ్రాయెల్ రణజ్వాలలతో చలికాచుకుంటోంది. ప్రధాన స్రవంతి మీడియా సైతం గాజాలోని ఇజ్రాయెల్ మారణహోమాన్ని ప్రేక్షకునిలా చూస్తోంది. మొత్తం మీద ఏ దేశమూ ఇజ్రాయెల్‌కు యుద్ధ విరమణకు పిలుపు ఇవ్వకుండా వెనుకంజ వేస్తున్నాయి. 14 నెలలుగా గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఆపలేకుంటున్నాయి.

ఆక్రమిత పాలస్తీనా భూభాగం వెస్ట్‌బ్యాంక్ నుంచి అణచివేతలను అడ్డుకోలేకుంటున్నాయి. అలాగే ఎలాంటి హెచ్చరికలు లేకుండా లెబనాన్‌లో సాగుతున్న దాడులను నిలువరించలేకుంటున్నాయి. ఈ 14 నెలల్లోనే 45,000 మంది కన్నా ఎక్కువ సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వీరిలో అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులే ఉండడం గమనార్హం. ఈ దారుణాలపై ప్రపంచ దేశాలు మౌనం పాటించడం బాధ్యతారాహిత్యమైన సంక్లిష్టతే కాదు ఎంతో నష్టదాయకం. దీనికి తోడు మరో వాస్తవ విషయం ఏమిటంటే ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులకు కావలసిన ఆయుధాలు సరఫరా చేస్తున్నది అమెరికాయే. ఇటీవల యెమెన్ నుంచి వచ్చిన హౌతీ బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకోవడానికి మొట్టమొదటిసారి థాడ్ (టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్) అనే బ్రహ్మాస్త్రాన్ని ఇజ్రాయెల్ ప్రయోగించింది. థాడ్ భారీ క్షిపణి వ్యవస్థను రూపొందించింది అమెరికాయే.

దీన్ని బట్టి ఇజ్రాయెల్ మారణహోమానికి పరోక్షంగా అమెరికా ఏ విధంగా సహకరిస్తోందో తెలుస్తుంది. ఈ మారణహోమం రెండో ప్రపంచ యుద్ధకాలం నాటి బీభత్సకాండను గుర్తుకు తెస్తోందని శాంతికాముకులు ఆక్షేపిస్తున్నారు. పాలస్తీనాకు ప్రత్యేక పాత్రికేయులుగా వ్యవహరిస్తున్న ఫ్రాన్‌కెస్కా అల్బనీస్ ఇజ్రాయెల్ హత్యలకు కచ్చితమైన పదం మారణహోమమేనని వ్యాఖ్యానించారు. డిసెంబర్ 26న ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అథనామ్ ఘెబ్రోయెసెస్, ఆయన బృందం యెమెన్‌లోని సనా విమానాశ్రయం వద్ద ఉండగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరగడం అత్యంత దారుణం.దాడుల నుంచి కొన్ని మీటర్ల దూరంలోనే తప్పించుకుని వీరు బయటపడడం మానవతా వాదులందరికీ ఆందోళన కలిగించింది. యెమెన్‌లోని సనా విమానాశ్రయాన్ని ఇజ్రాయెల్ టార్గెట్ చేసుకోవడం వల్లనే ఈ సంఘటన జరిగింది. ఈ దాడిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్న దానికి ఉదాహరణ ఇది మొదటిసారి కాదు, సెప్టెంబరులో ఇజ్రాయెల్ అక్రమంగా ఆక్రమించుకున్న తన ఆక్రమిత ప్రాంతాల నుంచి తక్షణం వైదొలగాలన్న ఐక్యరాజ్య సమితి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందినా ఫలితం కనిపించలేదు. ప్రపంచ సమస్యల పరిష్కారంలో ఐక్యరాజ్యసమితి ప్రయత్నాలు ఏమాత్రం ఫలించని నిరుత్సాహపరిచే నిష్క్రియకు ఇది మరో తార్కాణంగా నిలిచిపోయింది. ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెతన్యాహుపై అవినీతి ఆరోపణలు కోర్టు వరకు అతన్ని దోషిగా తీసుకువచ్చినా ఆ దేశ శాసన వ్యవస్థ నుంచి ఆయనకు కొంత మినహాయింపు కనిపిస్తోంది. నెతన్యాహుపై అవినీతి, మోసం, నమ్మకద్రోహం వంటి కేసులు ఉన్నా అతడ్ని ఏమీ చేయలేకపోతున్నాయి. తనపై అవినీతి ఆరోపణలు అర్థరహితమని, తాను నిబద్ధతగల నాయకుడినని, ఇజ్రాయెల్ ప్రయోజనాల రక్షకుడినని నెతన్యాహు తన వాదాన్ని బలంగా వినిపిస్తున్నారు. ఇజ్రాయెల్ దేశాన్ని రక్షించే క్రమంలో ఇలాంటి ఆరోపణలు చేయడమంటే సముద్రంలో నీటి చుక్కను వేయడమేనని వ్యాఖ్యానించారు. భద్రతా కారణాల దృష్ట్యా రహస్య బంకర్‌లో ఆయన ఇటీవల విచారణకు హాజరయ్యారు. కీలకమైన యుద్ధ సమయంలో ప్రధానిగా బాధ్యతలను నిర్వహిస్తూనే విధిగా కోర్టుకు హాజరయ్యానని తన సాహసాన్ని మరోసారి చెప్పుకున్నారు. ఇజ్రాయెల్ చట్టాల ప్రకారం దోషిగా తేలినా ప్రధాని రాజీనామా చేయవలసిన అవసరం లేదు. గాజాలో ఏర్పడిన మానవతా సంక్షోభాన్ని నివారించాలంటూ భారత్ కూడా పలుమార్లు పిలుపునిచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా పాలస్తీనియన్ల సంక్షేమం కోసం 2.5 మిలియన్ డాలర్ల (రూ. 20.83 కోట్లు) సాయం విడుదల చేసింది. పాలస్తీనా శరణార్థుల కోసం పని చేసే ఐక్యరాజ్యసమితి సంస్థ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ)కు భారత్ విరాళం అందజేసింది. యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎకు వార్షికంగా 5 మిలియన్ డాలర్ల సాయం అందజేస్తామని భారత్ 2018లోనే హామీ ఇచ్చింది. ఇందులో భాగంగానే 2023 24 సంవత్సరానికి సంబంధించి తొలి విడతగా 2.5 మిలియన్ డాలర్లను అందజేసింది. విద్య, వైద్యం వంటి వాటికి ఐక్యరాజ్య సమితి సంస్థ ఈ నిధులను వెచ్చించనుందని వెస్ట్‌బ్యాంక్ రామల్లాలోని భారత ప్రతినిధి తెలిపారు. పాలస్తీనాకు సహాయం అందించే అలాంటి ఐరాస సంస్థను వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్ తీర్మానించడం గర్హనీయం. పాలస్తీనా రాజ్యస్థాపనకు ఇజ్రాయెల్ వ్యతిరేకిస్తోంది. ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్ మారణహోమాన్ని నివారించడానికి చొరవ తీసుకోకుంటే మరింత అధ్వాన పరిస్థితులు ఏర్పడి మానవత్వమన్నది అసలు చిరునామా లేకుండాపోతుంది. 2024 అత్యంత విషాద ఘట్టంగా గడిచిపోయింది. ఇప్పుడీ కొత్త సంవత్సరంలోనైనా ఇజ్రాయెల్ వంటి రణపిపాస దేశాలకు తగిన ప్రాయశ్చితం కలగాలని మేధావులు కాంక్షిస్తున్నారు.

## స్కూల్ విద్యార్థుల పై ఆటోడ్రైవర్లు శ్రద్ధ వహించాలి :సీఐ టంగుటూరి శ్రీను

### ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలపై అవగానా కల్పిస్తున్న సీఐ



గద్వాల: స్కూల్ విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు, ఆటోలను నడిపే సమయంలో విద్యార్థులపై శ్రద్ధ వహించి,తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరు శ్రీను అన్నారు.జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యాలయం లో శుక్రవారం ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాలతో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై మరియు రోడ్డు ప్రమాదాల ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు,టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగ సీఐ టంగుటూరు శ్రీను ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి అయన పలు సూచనలను చేశారు.ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలను నడపడం, నిర్లక్ష్యంగా రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపివేసి, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. డ్రైవర్ సీటు వెనక భాగంలో డ్రైవర్ పేరు, ఫోన్ నెంబరును ప్రయాణికులకు కనిపించే విధంగా కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పట్టణం లో కొన్ని రోజులుగా జరుగుతున్నా దొంగతనాల విషయంలో కూడా డ్రైవర్ల అప్రమత్తంగా అనుమానం ఉన్న వ్యక్తులపై కూడా ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేసారు.ఆటోలను మితి మీరు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని.ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలను నడపడం, నిర్లక్ష్యంగా రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపివేసి,ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది,కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## పోర్టులు, ఎయిర్ పోర్టులతో అభివృద్ధికి బాటలు

### ఏడు కొత్త ఎయిర్ పోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

### గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ, భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం.....



అమరావతి, : రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు రానున్నాయి. వీటిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా.... పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ గా ఉంది. వీటికి తోడు భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కొన్ని ప్రాజెక్టులకు అడుగులు వేయగా...తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పక్కన పెట్టింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ వాటిని పట్టాలు ఎక్కించేందుకు, భవిష్యత్ అవసరాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎయిర్ పోర్టుల విస్తరణ, నిర్మాణంతో పాటు, కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష చేశారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వం కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జున సాగర్, తుని-అన్నవరం, ఒంగోలులో కొత్తగా ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయనుంది. కుప్పం ఎయిర్ పోర్ట్ కోసం ఫీజిబులిటీ రిపోర్ట్ సిద్ధం చేశారు. రెండు దశల్లో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనుంది. మొదటి దశలో 683 ఎకరాలు, 2వ దశలో 567 ఎకరాలు కలిపి మొత్తం 1,250 ఎకరాలు ఇప్పటికే గుర్తించారు. అయితే దీనికి సమీపంలో ఐఎఫ్, హెచ్ఎఎల్, బెంగుళూరు ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్న కారణంగా... ఎయిర్ స్పేస్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. ఈ కారణంగా దీనికి సంబంధిత వర్గాల నుంచి ఎన్‌వోసి తీసుకోవాల్సి ఉందన్నారు . శ్రీకాకుళం ఎయిర్ పోర్టు విషయానికి వస్తే ఫీజిబులిటీ సర్వే పూర్తి అయిందని రెండు ఫేజుల్లో 1,383 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే భూ సేకరణ ప్రారంభం అయ్యింది. ఫేజ్ 1లో 680, ఫేజ్ 2లో 536 ఎకరాల్లో దీన్ని చేపట్టనున్నారు. దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్ణయించారు. 1379 ఎకరాల్లో నిర్మించాలని నాడు నిర్ణయించగా... అందులో 635 ఎకరాల భూసేకరణ టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేసింది. మరో 745 ఎకరాలు సేకరణ చేయాల్సి ఉంది. ఈ ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో బిపిసిఎల్ రిఫైనరీ వస్తోంది. వీటికి తోడు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది కార్గోకు, ఇండస్ట్రీకి ఉపయోగపడేలా మంచి ఎయిర్ పోర్టు అవుతుంది. అదే విధంగా శ్రీ సిటీ సెజ్ లో ఎయిర్ స్ట్రిప్ తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించామన్నారు. దీనిపై ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉందని పల్నాడు జిల్లా పరిధిలో నాగార్జున సాగర్ వద్ద 1670 ఎకరాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో 500 ఎకరాలు సేకరించాల్సి ఉందని దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్టు 1123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించారు. అయితే దీని సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దీంతో ఇక్కడ ఎయిర్ పోర్టు ఫీజిబులిటీని పరిశీస్తున్నారు. ఇకపోతే తుని-అన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్ పోర్టు తేలవాలని ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని... ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్టు అవసరం ఉందని సిఎం అన్నారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఈ ఎయిర్ పోర్టు వచ్చేలా చూడాలని సిఎం అన్నారు. అదే విధంగా... తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్టుకు అవకాశం ఉందని... దాన్ని కూడా పరిశీలించాలని సిఎం చంద్రబాబు సూచించారు. అనంతరం గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్లను అధికారులు సిఎం వద్ద ప్రదర్శించారు. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్ గా ఎయిర్ పోర్టు డిజైన్లు సిద్దం చేశారు. ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసి జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని సిఎం సూచించారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల పురోగతిని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్ పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని... వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సీఎం తెలిపారు .

## ప్రజాభవన్ కు 2008 డీఎస్సీ అభ్యర్థులు

హైదరాబాద్, జనవరి 3, కొలువు గ్యారంటీ అనే ప్రకటనతో ఆనంద పడ్డారు. సర్కారు బడిబాట పట్టే అవకాశం కల్పించారని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇటు ప్రైవేటు స్కూల్లో కొలువుపోయి.. అటు సర్కారు వారి ప్రకటనా ప్రకారం పోస్టింగ్ రాక.. ప్రజాభవన్ కు క్యూ కట్టారు. వీళ్లంతా 2008 డీఎస్సీ అభ్యర్థులు. తమకు న్యాయం చేయాలంటూ ఇలా ప్రజాభవన్ లో ఆందోళన చేపట్టారు. తెలంగాణ 2008 డీఎస్సీ అభ్యర్థులకు కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇవ్వాలని ఇటీవల తెలంగాణ కాబినెట్ నిర్ణయించింది. ఆ మేరకు తెలంగాణ విద్యాశాఖ నోటిఫికేషన్లు జారీ చేసింది. జిల్లాల వారిగా సర్టిఫికెట్లు వెరిఫికేషన్ ప్రక్రియ కూడా పూర్తయింది.ఇక కొలువులో చేరడమే తరువాయి అనుకున్నారు. ఇక ప్రభుత్వ బడి పడదామన్న ఉద్దేశంతో ప్రైవేటు స్కూళ్లలో ఉద్యోగాలు కూడా వదిలేశారు. తమకు సెప్టెంబర్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిందని, దాదాపు మూడు నెలలు గడిచినా నియామక పత్రాలు ఇవ్వలేదంటూ.. బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే తమకు నియామక పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. ఉన్న ఉద్యోగాలు కోల్పోయి రోడ్డు మీద పడ్డామని, తమ పరిస్థితి రెంటికి చెడ్డ రేవులా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.మీరు చేసిన ఈ సర్టిఫికేట్ వెరిఫికేషన్ల వల్ల తమ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిపోయి.. ఆత్మహత్యలకు దారితీసే విధంగా ఏర్పడిందని.. డీఎస్సీ 2008 అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసేందుకు ప్రజాభవన్‌కు చేరుకున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయ్యి రెండు, మూడు నెలలు గడుస్తున్న పోస్టింగ్ రాకపోవడంతో.. తమ సర్వీస్ కాలపరిమితిని, ఆ సమయం లోని ప్రయోజనాల్ని కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి తమ విన్నపాన్ని తక్షణమే ప్రభుత్వం ఆలకించి ఒకవారంలోనే ఉద్యోగంలో చేరేలా అభ్యర్థులు వేడుకున్నారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవం...

హైదరాబాద్, జనవరి 3, భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ జీవో విడుదల చేసింది. జనవరి 3వ తేదీన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా వేడుకలు జరుపుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల పలు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సంస్కర్త సావిత్రి బాయీ పూలే జయంతి రోజైన జనవరి 3వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ జీవో నంబర్ 9ను విడుదల చేయడాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇది బీసీల పోరాట విజయంగా బావిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.బీసీల ఆకాంక్షలను గౌరవించి సావిత్రి బాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా గొప్ప నిర్ణయమని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. సావిత్రి బాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జయంతి కార్యక్రామలను పెద్ద ఎత్తున నిర్వాహిస్తున్నామని, ఇందులో భాగంగానే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర స్థాయి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీలు పెద్ద ఎత్తున హాజరు కావాలని శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# విశ్వరహస్యాల ఆవిష్కర్త

అధునిక సైన్సును కొత్త పుంతలు తొక్కించిన మహనీయుడు న్యూటన్. గణిత శాస్త్రంలోనూ అంతటి ప్రతిభాశాలి, ప్రభావశీలి మరొకరు లేరు. ఆయన కాలంలో ఆయనను ప్రకృతి తాత్వికులుగా పిలిచేవారు. మానవ ప్రపంచానికి విశ్వ రహస్యాలను విడమర్చి చెప్పిన "సర్ ఐజాక్ న్యూటన్" ఒక ఆంగ్ల భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్త. ఆయన ఓ సిద్ధాంత కర్త, తత్వవేత్త కూడా. ప్రకృతి సిద్ధమైన తత్వశాస్త్రం సైన్సుగా ఎలా పరిణామం చెందిందన్న అంశంపై చేసిన ఎనలేని కృషికిగానూ ఆధునిక ప్రపంచం ఆయనను "సైన్సు పితామహుదు"గా కీర్తించింది. ప్రపంచం లోనే మేటి శాస్త్రవేత్తల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్నారు. ఈ రోజు అంతరిక్షంలోకి రాకెట్లలో రివ్వున దూసుకెళ్తున్నామంటే, అందుకే న్యూటన్ ప్రతిపాదించిన సిద్ధాంతాలే కారణం. విశ్వ రహస్యాలను మానవాళికి విశ్లేషించి చెప్పిన న్యూటన్ జనవరి 4, 1643వ సంవత్సరంలో ఇంగ్లండ్‌కు దగ్గర్లోగల ఉల్‌తోప్ అనే గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. న్యూటన్ చిన్నప్పుదు స్కూల్లో చదువుకంటే ఇతర సైన్సు పుస్తకాలు చదవటం, పెద్ద వస్తువుల్ని చూసి వాటినే చిన్న సైజులో తయారు చేయటం లాంటి పనులు చేస్తుండేవారు. అలా చిన్న చిన్న మిషన్లు, నీటి గడియారం, ఎండలో పనిచేసే గడియారం లాంటివి కూడా ఆయన తయారు చేశారు. ఆయన చేతిలో రూపుదిద్దుకున్న ఈ వస్తువులన్నీ ఇప్పటికీ లండన్ రాయల్ సొసైటీ మ్యూజియంలో భద్రంగా ఉన్నాయి. గణితంలో న్యూటన్ పట్ల ఎంతో ఆసక్తి చూసిన ఒక ఉపాధ్యాయుదు, న్యూటన్ ను ఉన్నత విద్యను అభ్యసించడానికి విశ్వవిద్యాలయానికి పంపండని న్యూటన్ తల్లికి గట్టిగా చెప్పారు. ఆ ఉపాధ్యాయుదు న్యూటన్ విద్యకు అయ్యే ఖర్చును భరించటానికి అంగీకరించారు. న్యూటన్ జూన్ 1661 లో ఉన్నత విద్య కోసం కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయంలో చేరిన న్యూటన్.. గణిత, భౌతిక, ఖగోళ శాస్త్ర పరిశోధనలపై మక్కువ పెంచుకున్నారు. చిన్నతనంలో చెట్టు నుంచి రాలిన యాపిల్‌ను గమనించిన న్యూటన్ అందుకు కారణాన్ని అన్వేషించే క్రమంలో గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. లైబ్రరీ లో చాలా సమయం అతను పుస్తక పఠనంలో గడిపేవారు. పూర్తి సమయం లెక్కలు మరియు భౌతిక శాస్త్రం అభ్యాసానికే వినియోగించారు. ఒక్కొక్కసారి తిండి నిద్ర కూడా మరిచేవారు. న్యూటన్ యూనివర్సిటీలో గ్రీకు, లాటిన్, హీబ్రు భాషలను, లాజిక్, జ్యామితి మరియు త్రికోణమితి లను ఎంచుకున్నారు. లైబ్రరీ లో న్యూటన్ తరచుగా మేధావులైన కెప్లర్ మరియు ఇతరులు రాసిన / తయారుచేసిన గొప్ప ప్రయోగాలపై అధ్యయనం చేసేవారు. ఆ తరువాత అక్కడే ప్రొఫెసర్‌గా నియమితుడైన న్యూటన్, 1667లో పరావర్తన దూరదర్శినిని నిర్మించి సంచలనం సృష్టించారు. ప్రొఫెసర్ న్యూటన్ విశ్లేషణాత్మక జ్యామితి, బీజగణితం, మరియు క్యాల్కులస్ రంగాలమీద తన దృష్టి సారించారు. బైనామినల్ సిద్ధాంతం, అనంతం సిరీస్ విస్తరణ కోసం కొత్త పద్ధతులు, %టశ్రీబఙఊశీఅం% యొక్క ప్రత్యక్ష మరియు విలోమ పద్ధతులు – ఇవీ ఆ కాలంలో ఆయన చేసిన ప్రధాన ఆవిష్కరణలు. న్యూటన్ 1665 నుండి 1666 వరకు కాంతి అధ్యయనం మీద దృష్టి కేంద్రీకరించారు. భూమి, చంద్రుదు, గ్రహాలు, సూర్యుదు సహా విశ్వంలోని వస్తువులపై గురుత్వ శక్తి ఎలా పని చేస్తుందో వివరిస్తూ విశ్వ గురుత్వ నియమాన్ని ప్రతిపాదిస్తూ, గమన సూత్రాలను నిర్వచించారు. గురుత్వాకర్షణ శక్తి గురించి, న్యూటన్ ప్రతిపాదించిన మూడు గమన నియమాల గురించి ప్రస్తావించారు. తరువాతి మూడు శతాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్సు దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తరువాత ఆధునిక ఇంజనీరింగ్ కూ ఆయన పరిశోధన ఫలితాలే పునాదిగా ఉన్నాయి. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనం, భూమి మీదైనా లేక ఇతర గ్రహాలమీదైనా ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని నిరూపించారు. దీనికి ఆధారంగా కెప్లర్ నియమాలకూ మరియు గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపారు. దీంతో సూర్య కేంద్రక సిద్ధాంతంపై పూర్తిగా అనుమానం తొలిగి పోవడమే కాకుండా ఆధునిక సైన్సు అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. విజ్ఞాన శాస్త్ర రంగం మీదకు ఐన్ స్టయిన్ వచ్చేదాకా మూడు దశాబ్దాల పాటు శాస్త్ర సామ్రాజ్యాన్ని ఏకఛత్రాధి పత్యంగా ఏలిన మేధావి ఐసాక్ న్యూటన్. ఇప్పటికీ ఆయన చలన సూత్రాలు కొన్ని పరిమితులకు లోబడి సజావుగా పనిచేస్తోనే ఉన్నాయి. (1).మొదటి సూత్రము... "బాహ్యబల ప్రయోగము లేనంత వరకు చలన స్థితిలో ఉన్న వస్తువు చలన స్థితిలోను, నిశ్చల స్థితిలో ఉన్న వస్తువు నిశ్చల స్థితిలోనూ ఉంటుంది". ఈ వస్తు ధర్మాన్ని జడత్వము అంటారు. (2).రెండవ సూత్రము... "ఒక వస్తువు ద్రవ్య వేగంలోని మార్పు ఆ వస్తువు పై ప్రయోగించిన బలానికి అనుపాతముగా ఉంటుంది. మరియు ఆ బలం ప్రయోగించిన దిశలో ఉంటుంది". (3).న్యూటన్ మూడవ నియమం..."చర్యకు ప్రతి చర్య సమనంగా ఉండి వ్యతిరేక దిశలో పనిచేయును". భౌతిక శాస్త్ర భావనలను వివరిస్తూ "ప్రిన్సిపియా మేథమేటికా" అనే గ్రంథాన్ని రచించారు. కాంతిపై న్యూటన్ చేసిన పరిశోధనల ఫలితంగా "దృశాశాస్త్రం" పుట్టింది. మూడు శతాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్సు దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తరువాత ఆధునిక ఇంజనీరింగ్ కూ ఈ గ్రంథమే పునాది. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనం, భూమి మీదైనా లేక ఇతర గ్రహాలమీదైనా ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని నిరూపించారు. దీనికి ఆధారంగా కెప్లర్ నియమాలకూ, గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపారు.ఆయనకు 1672లో రాయల్ సొసైటీ ఫెలోషిప్ లభించింది. అప్పటి వరకూ ప్రకృతి శాస్త్రంలో ఒక భాగంగా ఉన్న భౌతిక శాస్త్రాన్ని న్యూటన్ ఆవిష్కరణలు, సిద్ధాంతాల వల్ల ప్రత్యేక శాస్త్రంగా గుర్తించారు. అందుకే న్యూటన్‌ను భౌతిక శాస్త్ర పితామహుదు అంటారు. 1705లో బ్రిటిష్ ప్రభుత్వం "సర్" అని బిరుదునిచ్చి సత్కరించింది. ఇక అప్పటినుంచి ఐజాక్ న్యూటన్ "సర్ ఐజాక్ న్యూటన్"గా పేరెన్నిక గన్నారు.తరువాత కూడా ఎన్నో మైలురాళ్లను అధిగమించిన న్యూటన్ తన 85 సంవత్సరాల వయస్సులో మార్చి 20, 1727న మరణించారు.

## అంధుల ఆశాదీపం

జనవరి 4ను వరల్డ్ బ్రెయిలీ దినోత్సవంగా జరుపుకుంటారు. అంధులకు చదువుకొనే అవకాశాన్ని కల్పించిన బ్రెయిలీ జననం మరణం రెండూ రెండు రోజుల తేడాతో జనవరి 4, జనవరి 6న జరుపుకుంటారు. కంటి చూపు లేకపోయినా..ముందు చూపు ఉన్న వ్యక్తి లూయీ బ్రెయిలీ. బ్రెయిలీ కనిపెట్టిన అంధుల లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించ బడిందంటే ఆయన ముందుచూపు ఏమిటో అర్థమవుతుంది. బ్రెయిలీ, పేపర్ మీద ఎత్తు చుక్కల ఆధారంగా ఒక భాష రూపొందించారు. ఈ చుక్కలను స్పర్శించడం ద్వారా కనిపించక పోయినప్పటికీ ఏదైనా చదువవచ్చు. ఈ లిపి చూపు లేని వారికి రాయటంతో పాటు చదవడంకు కూడా సహాయ పడుతుంది.

ప్రపంచ అంధులకు జ్ఞాన నేత్రాలను ప్రసాదించిన మహనీయుడు లూయీ బ్రెయిలీ. మానిక్ బారన్, సైమన్ రెనా బ్రెయిలీ దంపతులకు లూయీ బ్రెయిలీ 1809 జనవరి 4న పారిస్ లోని క్రూవే గ్రామంలో జన్మించారు. బాల్యంలోనే ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోయారు. పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలకు బ్రెయిల్ చదువు కోవడానికి వెళ్ళారు. బ్రెయిల్ అసాధారణ ప్రతిభ సామర్థ్యాలు గల వ్యక్తిగా రాణించి, అప్పటికి అమలులో ఉన్న "లైన్ టైపు" పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులోనే అదే స్కూలులో ప్రొఫెసరుగా నియమించబడ్డారు. పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీ కోసం అసాధారణ ప్రతిభ కలిగిన వ్యక్తిగా విశేష కృషి చేశారు. అందు కోసం ఒక ప్రత్యేక లిపిని కనుగొని దానికి "బ్రెయిలీ లిపి" అని నామకరణం చేశారు. అంధులు తేలికగా చదవగలిగే రాయగలిగే లిపిని తయారు చేయడానికి కృషి చేశారు. అంధులకు పుస్తకాలు ప్రింటుచేయడానికి అంతవరకు ఉన్న విధానాలు బ్రెయిలుకు లోపభూయిష్టంగా కనబడ్డాయి. అంధులకు చూసే అవకాశం లేదు. కనుక ఆ ప్రింటింగు విధానం స్పర్శపై ఎక్కువగా ఆధారపడి వుండాలని గ్రహించారు. ఆ అక్షరాలు సున్నగా కాకుండా చుక్కలు చుక్కలుగా వుండాలని భావించారు. ఒక గీతగా కాకుండా, చుక్కలు చుక్కలుగా వుంటే చదవటం తేలిక అని బ్రెయిల్ నిశ్చయానికి వచ్చారు.1821 లో ఛార్లెస్ బార్బియర్ అనే సైనికాధికారి, తన సైనికులు చీకటిలో కూడా తాను పంపిన సమాచారం గుర్తించేందుకు 12 ఉబ్బెత్తు చుక్కలతో సంకేత లిపిని తయారు చేసారు. దీని గురించి తెలుసుకున్న బ్రెయిలీ 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను అంకెలను, సంగీత చిహ్నాలను రూపొందించారు. 20 సంవత్సరాల యువకుడైన బ్రెయిల్ తన నూతన పద్ధతి సిద్ధాంతీకరించాడు. 5 సంవత్సరాల పరిశోధనలో బ్రెయిల్ తన పద్ధతిలో సంపూర్ణత సాధించారు. ఆరు చుక్కలను వివిధ రకాలుగా ఉపయోగించడం వల్ల బ్రెయిలీ మొత్తం అక్షరాలను రూపొందించారు. ఇది విప్లవా త్మకమైన మార్పు.ఈ విధంగా మొత్తం భాషకు 250 గుర్తులు ఈ ఆరు చుక్కలలో బ్రెయిల్ రూపొందించారు. ఈ రకంగా గ్రుడ్డివారు బ్రెయిలులో వ్రాయగలరు. చదవగలరు. వారికి ఇతరుల సహాయం అక్కరలేదు. ఇంగ్లీషు, తెలుగు, భాషలన్నీ ఎడంనుండి కుడికి వ్రాస్తే, బ్రెయిల్‌లో కుడినుండి ఎడమకు వ్రాయడం జరుగుతుంది. బ్రెయిలులో టైపురైటర్లు కూడా రూపొందించడం జరిగింది. సంగీతాన్ని కూడా తన లిపిలో వ్రాయడం బ్రెయిలీ కృషికి నిదర్శనం. బ్రెయిలీ లిపిని మరింత ముందుకు తీసుకెళ్ళే కృషిలో భాగంగా లెక్కల్ని అభ్యసించడానికి, సంగీతాన్ని నేర్చుకోవడానికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దారు. 1829 లో 'మెథడ్ ఆఫ్ రైటింగ్, మ్యూజిక్ అండ్ ప్లెయిన్ సాంగ్స్ బై మీన్స్ ఆఫ్ డాట్స్ ఫర్ యూస్‌బై ది బ్లైండ్ అండ్ ఎరేంజ్‌డ్ ఫర్ దెమ్' అనే పుస్తకాన్ని లూయీ బ్రెయిలీ ప్రచురించారు. 1839లో డాట్స్‌తో ముద్రణ చేసే విధానం గురించి కూడా పుస్తకాల్ని ప్రచురించారు. యూరప్‌లో 1873లో, యుఎస్‌ఏలో 1883లో బ్రెయిలీలిపి వాడుకలో వచ్చింది. మొదటిసారి ఇంగ్లిష్ భాషలోకి బ్రెయిలీని 1932లో ప్రవేశపెట్టారు.అంధులకోసం అవిశ్రాంత కృషి చేసిన లూయీ బ్రెయిలీ జనవరి 6,1852 తన 43 సంవత్సరాల వయస్సులో క్షయ వ్యాధికి గురై మరణించారు.

19 శతాబ్దంలో కనిపెట్టిన ఆరు చుక్కల అంధుల లిపిని నేటికి ప్రపంచంలోని అన్ని దేశాల ఆంధులు విద్యావంతులుగా రాణించడానికి దోహదం చేస్తున్నాయి. బ్రెయిలీ లిపిలో అనేక పుస్తకాలు నేడు అందుబాటులోకి వస్తున్నాయి. లెబ్రరీల్లోనూ ఈ పుస్తకాలు చోటు చేసుకుంటున్నాయి. లూయిస్ మరణానంతరం లూయీ బ్రెయిలీ పేరు మీద స్టాంపులు, కరెన్సీ రూపొందించారు. పలు విద్యాసంస్థలకు, సిటీలకు ఆయన పేరు పెట్టుకున్నారు. భారతదేశం రెండు రూపాయల నాణెం మీద, యుఎస్ డాలర్ మీద లూయీ బ్రెయిలీ ముఖచిత్రాన్ని ముద్రించారు. ఫ్రాన్స్, జర్మనీ దేశాలు ప్రపంచ వ్యాప్తంగా చెల్లుబాటయ్యే పోస్టల్ స్టాంప్‌లను కూడా విడుదల చేశాయి.

## సాటిలేని మేటి చిత్రకారుడు

పాకాల తిరుమల్ రెడ్డి అంటే చాలామందికి తెలియక పోవచ్చు.. కాని. పి.టి.రెడ్డి అంటే చిత్రకళా ప్రపంచంలో తెలియనివారు బహుశా ఉండరేమో. పాకాల తిరుమల్ రెడ్డి (జనవరి 4, 1915 – అక్టోబర్ 21, 1996) చిత్రకళా రంగంలో పి.టి.రెడ్డి గా చిరపరిచితుదు. అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన చిత్రకారుల్లో పి.టి.రెడ్డి ముఖ్యుదు. ఆరు దశాబ్దాలుగా చిత్రకళా రంగంలో అలుపెరుగని కృషి చేసిన గొప్ప చిత్రకారుడు ఆయన. మరణించే వరకు కుంచెలను విశ్రాంతి ఈయని తెలంగాణ గర్వించ దగిన చిత్ర కారుదు. సుమారు ఏదు దశాబ్దాల క్రితం అమృతా షేర్గిల్, రవీంద్రనాథ్ ఠాగూర్లతో సమానంగా ప్రథమశ్రేణి చిత్రకారుడుగా గుర్తింపు పొందిన పి.టి.రెడ్డి భారతీయ చిత్రకళా రంగంలో ప్రథమశ్రేణి చిత్ర కారుడుగానే గుర్తింపు కలిగి ఉన్నాదు. చిత్ర శిల్పకళలలో తన జీవిత సర్వస్వం ధారపోసిన నిత్యకృషీ వలు దాయన. సుమారు ఐదున్నర దశాబ్దాల కళాజీవితపు వెలుగు నీడలలో తనను ప్రభావితం చేసిన అనేక సమకాలీన సంఘటనలకు తన చిత్రాలతో ప్రాణంపోసిన కళాకారుదు పి.టి. రెడ్డి. అన్ని తరగతుల ప్రేక్షకుల కళాభిజ్ఞతకు అనుగుణంగా చిత్రాలను, శిల్పాలను సృజించాదు. వాటిలోని మంచి చెదులను, తారతమ్య వివక్షతతో వీక్షించి, తెలుగు జీవితానికి అన్వయించే రీతిలో రంగుల మేలు కలయికతో, రమణీ యతను, సృజనాత్మకతను సమా నంగా మేళవించిన మేటి చిత్రకా రుడు పి.టి.రెడ్డి. నిత్య జీవితంలో తారసపడే అనేక సంఘటనల ఆధారంగా వేసిన చిత్రాలను, గ్రామీణ జీవితానికి అద్దంపట్టే చిత్రాలుగా రూపొందిం చడం ఆయన ప్రత్యేకత. ప్రత్యేక తెలంగాణ పోరాటం సుదీర్ఘంగా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆయన గీసిన చిత్రాలు ప్రశంసనీయమైనవి. కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామంలో 1915, జనవరి 4 న జన్మించాదు. 1942లో బొంబాయి సర్ జె.జె.స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నుంచి చిత్రకళల మొదటి ర్యాంకుతో డిప్లొమా పొందాడు. దేశంలోని అన్ని ముఖ్య పట్టణాల లోన కాక ఆస్ట్రేలియా, యు.కె, జపాన్, పశ్చిమ జర్మనీ తదితర విదేశాల్లో సైతం చిత్రకళా ప్రదర్శనలు నిర్వ హించాడు. తనతో భావ సారూ ప్యత కలిగిన నాటి యువ చిత్ర కారులు మాజిద్, ఎం. ఏ. భోస్లే, బాప్టిస్టా, ఎం.వి, కులకర్ణిలతో కలిసి "ది కాంటెంపరరీ గ్రూప్ ఆఫ్ పైంటర్స్" అనే సంస్థను కూడా స్థాపించి నిరంతరం చిత్రకళా కార్యక్రమాలను నిర్వహించేవాడు. పి.టి.రెడ్డి అనేక పదవులు కూడా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన చిత్రకారుడుగా ఆయన చేసిన సేవలు చెప్పుకోదగినవి. ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ విశిష్ట సభ్యునిగా, కార్యదర్శిగా, అధ్యక్షు డిగా అనేక హోదాల్లో పని చేసాడు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవార్డు లెన్నో అందు కున్నాడు. హైదరా బాదు నారాయణగూడలోని తన నివాసాన్ని ఒక పెద్ద చిత్రకళా ప్రదర్శనా నిలయంగా తీర్చిదిద్దిన కళా దర్శకుడు పి.టి.రెడ్డి.జాతీయంగా, అంతర్జాతీయంగా ఎన్నో ప్రదర్శనలలో పి.టి.రెడ్డి చిత్రాలు చోటు చేసుకున్నాయి. వీటిలో ప్రముఖంగా బకింగ్ హాం పేలస్, లండన్, న్యూఢిల్లీ నందలి రాష్ట్రపతి భవన్, ఎంబసీ ఆఫ్ జి.డి.ఆర్., పార్లమెంట్ హౌస్ ఇంకా ఢిల్లి కాలేజీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, నేషనల్ గేలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్,కేంద్ర లలితకళా అకాడమీ న్యూఢిల్లి, కర్నాటక, కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీలతో పాటు జే.జే. స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ బొంబాయి, అకాడమి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కలకత్తా, హైదరాబాద్ స్టేట్ మ్యూజియం, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ హైదరాబాద్, సాలార్ జంగ్ మ్యూజియం, ఆల్ ఇండియా ఫైన్ ఆర్ట్స్‌అండ్ క్రాఫ్ట్స్. న్యూఢిల్లి, టాటా ఇన్స్టి ట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసర్చ్ బొంబాయి మరికొన్ని యునైటెడ్ కింగ్‌డం, అమెరికా, యుగోస్లో వియా, ఫిలిపీన్స్, ఫ్రాన్స్, స్విడ్జ ర్లాండ్, జర్మనీ ఆస్ట్రేలియా తదితర దేశాలనందు వివిధ ప్రైవేట్ వ్యక్తుల సేకరణలో కూడా ఆయన చిత్రాలు వున్నాయి. కళ ప్రజల కోసం అని భావించి, ఎనభై ఏళ్ళ ప్రస్థానంలో అనితర సాధ్యమైన కృషి, పట్టుదలతో తెలుగు చిత్రకళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన అసమాన ప్రతిభాశాలి 1996, అక్టోబర్ 21న మరణించాదు. పి.టి.రెడ్డి భార్య ప్రముఖ రచయిత్రి పి.యశోదారెడ్డి. పి.టి.రెడ్డిని 1947లో ప్రేమ వివా హం చేసుకున్న ఆమె, తిరు మల్ రెడ్డి గీసిన అనేక చిత్రాలకు ఆమే స్ఫూర్తి. ఆమె కూడా కళాపిపాసి. ఆమె రకరకాల ఇత్తడి విగ్రహాలను హాబీగా సేకరిం చేది. పి.టి రెడ్డి సాంగత్యంతో వాటి లోని కళానైపుణ్యాన్ని, వైటభవాన్ని ఆమె గుర్తించగలిగేది. భర్త చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసినపుడు అది విజయవంతం అయ్యేందుకు దోహదపడేది.

## వైసీపీకి షాక్ ఇవ్వనున్న ఎమ్మెల్సీలు

విజయవాడ, జనవరి 3 ఏపీలో అధికారం కోల్పోయిన వైసీపీకి వరుస పెట్టి షాక్‌లు తగులుతున్నాయి. ఓవైపు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు వలస బాట పడుతుండగా..ఇక సిట్టింగ్ ఎమ్మెల్సీలు కూడా జంపింగ్ జపాంగ్ అంటున్నారు. మండలిలో మెజార్టీ ఉండటంతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్న వైసీపీకి సొంత పార్టీ ఎమ్మెల్సీలు ఝలక్ ఇస్తున్నారు. పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి ఇప్పటికే టీడీపీలో చేరారు. ఆ ముగ్గురి రాజీనామాలను మండలి ఛైర్మన్ ఆమోదించలేదు.ఇక లేటెస్ట్‌గా జయమంగళ వెంకటరమణ జనసేన కండువా కప్పుకున్నారు. ఇక రాయలసీమకు చెందిన ఎమ్మెల్సీ, మండలి వైస్ ఛైర్మన్ జకియా ఖానమ్..ఈ మధ్యే కడప పర్యటనకు వెళ్లిన డిప్యూటీ సీఎం పవన్‌ను కలిశారు. అంతకముందు మంత్రి లోకేశ్‌ను కలిశారు జకియా. అయితే టీటీడీ సిఫార్సు లేఖల విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న జకియాను చేర్చుకోవడంపై టీడీపీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే జనసేనలో చేరే ప్రయత్నాలు ముమ్మరం చేశారట జకియా. ఇక ఇందుకూరి రఘురాజు టీడీపీ కండువా కప్పుకోకపోయినా ఎన్నికల ముందు కూటమి గెలుపునకు సహకరించారు.ఏపీ శాసనమండలిలో 58 మంది సభ్యులకు గాను ప్రస్తుతం వైసీపీకి 30 మంది, టీడీపీకి 9, జనసేనకు 1, పీడీఎఫ్‌కు 2, ఇండిపెండెంట్లు 4, నామినేటెడ్ సభ్యులు 8 మంది ఉన్నారు. అయితే వైసీపీ 30 మంది సభ్యుల్లో చాలా మంది టీడీపీలోకి టచ్‌లోకి వెళ్లినట్లు జరుగుతున్న ప్రచారమే హీట్ పుట్టిస్తోంది. రాయలసీమకు చెందిన ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్సీలు టీడీపీలో చేరడానికి సిద్ధమవుతున్నారని టాక్. అదే విధంగా వైసీపీ మద్దతుతో ఉపాధ్యాయ కోటాలో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్సీలు కూడా సైకిల్ సవారీకి ఆసక్తిగా ఉన్నారంటున్నారు.అయితే ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకునే విషయంలో టీడీపీ ఆచితూచి వ్యవహరిస్తోంది. గత ఐదేళ్లలో టీడీపీ లీడర్లు, క్యాడర్‌ను ఇబ్బంది పెట్టిన వారిని ఎట్టి పరిస్థితుల్లో పార్టీలో చేర్చుకోకూడదని భావిస్తున్నారు. అందుకే దాదాపు పది మంది మండలి సభ్యులు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నా, సైకిల్ పార్టీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం లేదట. ఇదే ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది.టీడీపీ డోర్స్ ఓపెన్ చేస్తే మండలిలో వైసీపీ సీట్ల సంఖ్య తగ్గడం ఖాయమన్న చర్చ జరుగుతోంది. అయితే వైసీపీ బలాన్ని మండలిలో తగ్గించేద్దామని కూటమి వేస్తున్న స్కెచ్‌కు పలువురు ఎమ్మెల్సీలు అట్రాక్ట్ అవుతున్నారు. కొందరు ఎమ్మెల్సీలు అయితే తామంతట తామే..అయితే టీడీపీలో లేకపోతే జనసేనలో చేరేందుకు ఉవ్విళ్లూరుతున్నారటమరోవైపు పార్టీ కండువా మారిస్తే అనర్హత వేటు పడుతుందన్న అంశం తెరమీదకు వస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్సీల విషయంలో వైసీపీ న్యాయపోరాటం చేస్తోంది. మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసి ఒత్తిడి తెస్తుంది. అయితే ఎమ్మెల్సీలు రాజీనామా చేసి పార్టీ మారుతుండటం..వాళ్ల రిజైన్ లెటర్లు మండలి ఛైర్మన్ దగ్గర పెండింగ్‌లో ఉండటంతో ఇప్పటికే పార్టీ మారిన ఎమ్మెల్సీలకు సమస్యలు రావడం లేదు. నలుగురైదుగురు వెళ్లినా ప్రస్తుతానికి అయితే శాసన మండలిలో వైసీపీ సేఫ్‌గానే ఉంది. పెద్ద మొత్తంలో ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు రెడీ అయితే మాత్రం విలీనం వైపు అడుగులు పడే అవకాశం ఉంది. ప్రస్తుతం మండలిలో ప్రతిపక్ష నేతగా వైసీపీని లీడ్ చేస్తున్నారు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.గత ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే టికెట్ దక్కని నేతలు కొందరు ఎమ్మెల్సీలు.. తమ సొంత పనుల కోసం, వ్యక్తిగత అవసరాల కోసం జంప్ అవుతున్న వారు మరికొందరు ఉన్నారు. ఇలా అధికారం కోల్పోయిన షాక్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వైసీపీకి వరుస ఝలక్‌లు ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఇంకా వైసీపీ లీడర్లు ఎవరో..కూటమి టార్గెట్‌లో ఉన్న నేతలెవరో.

## ఎర్రచందనం దొంగల ఆటకట్టించిన పోలీసులు

తిరుపతి, జనవరి 3, పుష్ప సినిమా ఫీవర్ ఏమో కానీ, ఇటీవల పుష్పాల ఆట కట్టించేందుకు పోలీసులు మాత్రం, సినిమాలోని పోలీస్ ఆఫీసర్ పాత్ర షేకావత్ కంటే వేగంగా పావులు కదుపుతున్నారు. దీనితో పుష్పలు ఇట్టే పోలీసులకు చిక్కుతున్నారని చెప్పవచ్చు. శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమల నుండి ఎర్రచందనం దుంగలను రవాణా చేస్తూ, పలువురు స్మగ్లర్లు టీటీడీ విజిలెన్స్ అధికారులకు గురువారం పట్టుబడ్డారు.శేషాచలం అడవుల్లో నుండి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ముఠాను అటవీ శాఖ, టీటీడీ విజిలెన్స్ అధికారులు మాటు వేసి పట్టుకున్నారు. తిరుమల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా సాగుతుందని టీటీడీ విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. దీనితో పక్కా ప్రణాళిక రచించి అటవీ అధికారులు, స్మగ్లర్ల ఆట కట్టించారు.కారులో అక్రమంగా ఎర్రచందనం రవాణా అవుతున్నట్లు సమాచారం అందుకొని, వాహన తనిఖీల నిమిత్తం కారును శిలా తోరణము సమీపంలో నిలిపివేశారు. కారును తనిఖీ చేయగా, వెనుక సీటులో గ్రేడ్–ఏ కు చెందిన ఎర్రచందనం దుంగలు పోలీసులకు కారులో కంటపడ్డాయి. ఓవైపు తనిఖీలు జరుగుతుండగా, మరోవైపు కారు డ్రైవర్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు.గమనించిన సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని, కారును సీజ్ చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పవిత్రమైన తిరుమల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా సాగుతున్నట్లు సమాచారం అందుకున్న అధికారులు పక్కా ప్రణాళికతో స్మగ్లర్ల ఆట కట్టించారు. అయితే స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల విలువ తెలియాల్సి ఉంది

# ముందుకు సాగేదెలా...

విజయవాడ, జనవరి 3,వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు ఎన్నడూలేని విధంగా భయం పట్టుకుంది. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. బీజేపీయే జమిలి ఎన్నికలు జరిగినా అధికారంలోకి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో తనకు ఇక ఆంధ్రప్రదేశ్ లో గెలుపునకు అవకాశం లేదన్న భయం ఆయను వెంటాడుతుందని చెబుతున్నారు. జగన్ బీజేపీ పెద్దలతో సఖ్యత గా ఉన్నప్పటికీ ఆ పార్టీతో నేరుగా సంబంధాలు మాత్రం పెట్టుకోలేదు. పొత్తు కుదుర్చుకోకపోవడం వల్లనే మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యామని గట్టిగా నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ అదే కూటమితో పోటీ పడి తన పార్టీ విజయం వైపు వెళుతుందా? అన్న అనుమానం క్యాడర్ తో పాటు లీడర్ లోనూ కలుగుతుంది. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడే జగన్ ఈవీఎంల మీద నెపం నెట్టారు. ఈవీఎంల ద్వారా మ్యాజిక్ చేయకపోతే కూటమికి అంత భారీ స్థాయిలో విజయం దక్కేది కాదని, అదే సమయంలో తమకు కూడా అంత తక్కువ సంఖ్యలో సీట్లు వచ్చేవి కావని నమ్ముతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధించడం వెనక ఈవీఎంలే కారణమని చెబుతున్నారు. అనేక ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో జమిలి ఎన్నికలు వచ్చినప్పటికీ ఈసారి కూడా తనకు విజయం దక్కే అవకాశాలు ఎంత వరకూ ఉన్నాయన్న దానిపై అనేక అనుమానాలు వైసీపీ నేతల్లో వ్యక్తమవుతున్నాయి. కూటమి బలంగా ఉండటంతో పాటు బీజేపీతో కలసి ఉండటంతో వచ్చే ఎన్నికల్లోనూ అధికారానికి దూరంగా ఉంటామని భావిస్తున్నారు. అది గ్రహించి వైసీపీ నుంచి కీలక నేతలు పార్టీని వీడి వెళ్లిపోతున్నారన్నది కూడా జగన్ దృష్టికి వచ్చిందట. కూటమిని వచ్చే ఎన్నికల్లోనూ ఎదుర్కొనడం కష్టమని భావించిన నేతలు తమ దారి తాము చూసుకుంటున్నారు. జగన్ కు ఇప్పుడు బీజేపీ నేరుగా సాయం అందించే పరిస్థితుల్లో మాత్రం లేదు. అధికారంలో లేకపోవడంతో పాటు చంద్రబాబు, పవన్ కల్యాణ్ నుంచి మద్దతు పుష్కలంగా ఉండటంతో జగన్ ను పార్టీ కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకోవడం మానేసిందంటున్నారు. అంతేకాకుండా జగన్ పార్టీ వల్ల బీజేపీకి పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉపయోగం ఏమీ లేనందున జగన్ ను దూరం పెట్టారంటున్నారు. ఢిల్లీలో వైసీపీకి చెందిన నేతలు చేసిన సయోధ్య ప్రయత్నాలు కూడా ఫలించలేదని చెబుతున్నారు ఈ క్రమంలోనే ఈ గండం నుంచి బయటపెడేదెలా? అన్నది జగన్ కు అర్థం కాకుండా ఉంది. కీలక నేతలు వెళ్లిపోయినా క్యాడర్ లో నుంచి లీడర్లను ఎంపిక చేస్తున్నప్పటికీ వారు ఎంత వరకూ విజయం దిశగా పయనిస్తారన్నది పెద్దడౌటు. పర్చూరు నియోజకవర్గంలో గాదె కుటుంబానికి మళ్లీ టిక్కెట్ ఇవ్వడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. అదే సమయంలో ఇటు గెలుపుపై అనుమానాలు, అటు కేసులు చుట్టుముడతాయన్న సమాచారంతో జగన్ కొంత ఇబ్బంది పడుతున్నారని తెలిసింది. లాబీయింగ్ చేసేందుకు కూడా జగన్ కు దారులు మూసుకుపోయాయని, ఈ తరుణంలో మరోసారి ఓటమి పాలయితే ఇక పార్టీని చాపచుట్టేయాల్సిందేనంటున్నారు. అదే జగన్ బెంగ.. అసలు భయమన్నది పార్టీ వర్గాల ద్వారా తెలుస్తున్న విషయం.

## ఏడాదిలో 1365 కోట్ల హుండీ ఆదాయం

తిరుమల, జనవరి 3, 2024 ఏడాదిలో తిరుమల శ్రీవారికి వచ్చిన హుండీ ఆదాయం వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. శ్రీవారికి హుండీ ద్వారా రూ.1,365 కోట్ల ఆదాయం వచ్చినట్లు పేర్కొంది. మొత్తం 2.55 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని టీటీడీ ప్రకటించింది. 99 లక్షల మంది తలనీలాలు సమర్పించారని తెలిపింది. 6.30 కోట్ల మంది అన్నప్రసాదం స్వీకరించారని? మొత్తం 12.44 కోట్ల లడ్డూలు విక్రయించినట్లు పేర్కొంది.ఇక నూతన సంవత్సరం వేళ జనవరి 1, 2025వ తేదీన తిరుమల శ్రీవారి 69,630 భక్తులు దర్శించుకున్నారు. 18,965 మంది తలనీలాలను సమర్పించగా? రూ. 3.13 కోట్లు హుండీ కానుకులు వచ్చినట్లు టీటీడీ పేర్కొంది..తిరుమలలో వైకుంఠ ఏకాదశికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమయంలో అన్నిరకాల ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నట్లు పేర్కొంది.వైకుంఠ ద్వార దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తారు. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలను రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చు.జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేస్తారు. తదుపరి రోజులకు (13 నుండి 19వ తేదీ వరకు) ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. దర్శన టోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది.భక్తుల అధిక రద్దీ దృష్ట్యా ఈ 10 రోజులలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు, అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది. జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.

కిటకిటలాడుతున్న కొండ

తిరుమలలో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. శుక్రవారం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. జనవరి 1వ తేదీ నుంచి తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంది. కొత్త ఏడాది ఏడుకొండలవాడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరుతున్నారు. అదే సమయంలో దర్శన సమయం కూడా ఆలస్యమవుతుంది. కంపార్ట్ మెంట్ లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఇక ఈ నెల 10వ తేదీ నుంచి వైకుంఠ ద్వార దర్శనాలు ఉండటంతో తిరుమల రద్దీ మరింత ఎక్కువగా ఉంది. ఇప్పటికే లక్షల్లో టిక్కెట్లు అమ్ముడుపోయాయి. వైకుంఠం ద్వార దర్శనం ఈ నెల 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ ఉంటుంది. ఉత్తర ద్వార దర్శనం నుంచి స్వామి వీక్షించేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు తిరుమలకు చేరుకుంటారని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ మేరకు ఇప్పటి నుంచే దానికి సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా తగ్గించేందుకు టీటీడీ సిద్ధమయింది. సిఫార్సు లేఖలను కూడా ఈ సమయంలో పెద్దగా అనుమతించబోరని అంటున్నారు. ఇప్పటికే టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. మరొకవైపు ఇంకో లక్ష టిక్కెట్లను తిరుమల, తిరుపతిలో కౌంటర్లు ఏర్పాటు చేసి విక్రయించడానికి టీటీడీ సిద్ధమవుతుంది. వైకుంఠ ద్వార దర్శనం చేసుకోలేని భక్తులు ముందుగానే వచ్చి తిరుమల ఏడుకొండల వాడిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## ఆ మూడింటిపైనే ఆశలు

విజయవాడ,జనవరి 3, రాష్ట్ర విభజన జరిగి 2014 తర్వాత ముఖ్యమంత్రి అయిన తర్వాత నుంచి కేవలం మూడు అంశాలనే ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు. నాడు ఐదేళ్లలో ఆ మూడు పనులు పూర్తి చేయలేకపోయారు. అందులో ఒకటి రాజధాని అమరావతి. రెండోది పోలవరం. మూడోది నదుల అనుసంధానం. ఇప్పుడు 2024లోనూ అవే సబ్జెక్టులు ఏపీ చుట్టూ తిరుగుతున్నాయి. కాదు.. కాదు.. చంద్రబాబు వాటిని ఏమాత్రం మర్చిపోలేదు. వాటి వెనక పడుతున్నారు. ఆ మూడింటి గురించే ఎక్కువగా ప్రస్తావిస్తుంటారు. ? వేదిక ఎక్కడయినా... ఏ సభలో ఆయన ప్రసంగించినా... అది వేదిక ఎక్కడయినా.. ఏపీలోనైనా.. విదేశాల్లోనైనా ఈ మూడు అంశాలు ప్రస్తావనకు రాకుండా ఆగవు. అయితే ఈసారి మాత్రం అమరావతిపై కొంత అడుగులు వేస్తున్నట్లే కనిపిస్తుంది. ఎక్కడ పట్టినా ఆయన అమరావతి గురించి మాత్రమే ప్రస్తావిస్తున్నారు. రాజధాని నిర్మాణం పూర్తయితే సంపద దానంతట అదే పెరుగుతుందని ఆయన భావిస్తున్నారు. కానీ మళ్లీ హైకోర్టు, అసెంబ్లీ భవనాల నిర్మాణాలను చేపడుతున్నారు. అలాగే రహదారుల నిర్మాణం కూడా పూర్తి కావాలని సంకల్పించారు. ఈ నెలలోనే పనులను ప్రారంభించేందుకు సిద్ధమవుతారు. ప్రతిష్టాత్మకమైన సంస్థలను అమరావతికి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడే ఆయన ఐదు ఎకరాలను కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేపడతానని ప్రకటించి ఇక్కడి భూములకు హైప్ తెచ్చే ప్రయత్నంచేశారు.. ఇక పోలవరం పనులను కూడా ఈ నెలలోనే ప్రారంభించాలని రెడీ అవుతున్నారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టును సందర్శించి సమీక్ష చేసిన అనంతరం ఆయన జనవరి నెల నుంచి పనులు ప్రారంభించాలని అధికారులకు టైం బౌండ్ కార్యక్రమాన్ని కూడా నిర్దేశించారు. పోలవరం నిర్మాణ పనులను ఈసారైనా పూర్తిచేయగలరా? అన్న అనుమానం టీడీపీ నేతల్లోనే వ్యక్తమవుతుంది. ఎందుకంటే భారీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో సహకారం కావాల్సి ఉంటుంది. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వంటివి కల్పించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ అధిగమించుకుని ఈ టర్మ్ లో దానిని పూర్తిచేయగలిగితేనే చంద్రబాబుకు రాజకీయంగా ఇబ్బందులుండవు మరోవైపు నదుల అనుసంధానం గురించి కూడా పదే పదే ప్రస్తావిస్తుంటారు. గోదావరి నది నీటిని రాష్ట్ర మంతటా నింపి ఆయకట్టు పెంచాలన్నది ఆయన ఆకాంక్ష. దానికి జలహారతి అని పేరు పెట్టారు. మరి దీనిని ప్రారంభించాలంటే వేల కోట్ల రూపాయల నిధులు అవసమవుతాయి. ప్రాజెక్టుల నిర్మాణం,నిర్వహణ ప్రయివేటు సంస్థలకు అప్పగించాలనుకుంటున్నారన్న విమర్శలు కూడా ఆయన లెక్కచేయడం లేదు. తాను అనుకున్నదే చేస్తానని చెబుతున్నారు. ఈ మూడు అంశాలకు సంబంధించి వేల కోట్ల రూపాయలు వెచ్చించేందుకు సిద్ధమయిన చంద్రబాబు సూపర్ సిక్స్ హామీల అమలుకు వచ్చేసరికి మాత్రం బీదపలుకులు పలుకుతుండటంపై ప్రజల్లో ఒకరకమైన అసంతృప్తి నెలకొంది. కానీ చంద్రబాబు మాత్రం ఈ మూడు అంశాలనే ముందుకు తెస్తూ ఆ విధంగా ముందుకు వెళుతున్నారన్నమాట

# ఉత్తరాంధ్రపై జనసేనాని గురి

విశాఖపట్టణం, జనవరి 3, ఉత్తరాంధ్రలో ఏజెన్సీ ప్రాంతం.. ఆ పార్టీకి కంచుకోట. ఎన్నికలు ఏవైనా.. అభ్యర్థి బరిలో ఉంటే చాలు.. గెలుపు వాళ్ల ముంగిట్లో ఉంటుందంటే అతిశయోక్తి కాదేమో. ఇక్కడ వరకూ ఓకే. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినా.. ఆ నేతకు. ఆనందం లేదట. పార్టీ నాయకులతో పాటు శ్రేణుల నుంచి సపోర్టు లేక ఇబ్బంది పడుతున్నారట. దీంతో ఇప్పుడు సీన్ అంతా.. ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యేగా మారిపోయిందనే టాక్ నడుస్తోంది. ఇంట గెలిచినా.. రచ్చ గెలవలేక పోతున్న ఆ ఎమ్మెల్యే ఎవరు.. ఎందుకు వివాదాల్లో చిక్కుకున్నారు. వాచ్ దిస్ స్టోరీ..ఉత్తరాంధ్రలో.. ముఖ్యంగా ఉమ్మడి విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పాడేరు నియోజకవర్గం కీలకమైంది. ఆ ప్రాంతాన్ని వైసీపీ.. తన కంచుకోటలా భావిస్తుందట. 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో జగన్ వెంటే ఆ ప్రాంత ఓటర్లు ఉన్నట్లు.. అభ్యర్థుల గెలుపు చూస్తే అర్థం అవుతోంది. ఏజెన్సీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎవరనేది అనవసరం.. వైసీపీ పార్టీ నుంచి బరిలో నిలిస్తే కచ్చితంగా గెలిచి తీరుతారనే టాక్ ఉంది. అలాంటి గెలుపు సునాయాసంగా ఏజెన్సీ నియోజకవర్గాల్లో వస్తుండగా.. పదేళ్లుగా ప్రతి ఎన్నికల్లోను వైసీపీ నుంచి సీటు దక్కించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపిస్తున్నారు.

అలాంటి ఏజెన్సీ నియోజకవర్గాల్లోని.. వైసీపీ నాయకుల్లో ఒకరిపై ఒకరికి పడక వర్గ పోరు మొదలైందట.అల్లూరి సీతారామరాజుజిల్లా పాడేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యేల మధ్యవర్గ పోరు మొదలైందట. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు వైసీపీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులు విజయం సాధించడంతో.. ఈ నియోజకవర్గంపై వైసీపీ అధినేత జగన్‌కు ప్రత్యేకమైన అభిమానం ఉందట. 2024 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి గాలి వీచినా.. పాడేరు నియోజకవర్గంలో మాత్రం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు.. టీడీపీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరిపై ఘనవిజయం సాధించారు.సిట్టింగ్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని కాదని.. మత్స్యరాస విశ్వేశ్వర రాజుని వైసీపీ అభ్యర్థిగా జగన్ ప్రకటించడం.. ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అవ్వడం చకచకా జరిగిపోయాయి. ఇక్కడవరకూ ఓకే . అధికారంలో కూటమి ప్రభుత్వం ఉండటం.. నియోజకవర్గ అభివృద్ధి పనులు జరిగే అవకాశం లేకపోవడం?విశ్వేశ్వర రాజుకు కొంత ఇబ్బందికరంగా మారిందట. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని ఆరు నెలల నుంచి కూటమికి చెందిన టీడీపీ నాయకులు విమర్శలు చేస్తూ విశ్వేశ్వర రాజును టార్గెట్ చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది.పాడేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు అధికార పార్టీ నాయకుల నుంచి.. ఏ స్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయో.. అదే స్థాయిలో వైసీపీ నాయకులు నుంచి కూడా వర్గ పోరు మొదలైందట. ప్రస్తుతం పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును.. అల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా వైసీపీ అధిష్టానం నియమించింది. మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి.. రాష్ట్ర ఎస్టీ విభాగంలో కీలకపదవితో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా సోషల్ మీడియా టాస్క్ ఫోర్స్ టీం సభ్యురాలుగా ప్రకటించింది.ఆ పదవులు

కేటాయింపు జరిగిన రోజు నుంచి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వర్గాల మధ్య వర్గ పోరు మొదలైనట్లు ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా వైసీపీ పిలుపునిచ్చిన పార్టీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వర్గీయులు పాల్గొంటున్నా.. కార్యక్రమాలు పూర్తైన తర్వాత నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు.. తన సన్నిహితుల దగ్గర చెప్పుకుంటున్నట్లు సమాచారం.అధికార పార్టీ ఇబ్బందులకు గురి చేస్తుంటే.. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి సర్ది చెప్పుకునే అవకాశం ఉంటుంది. కానీ..సొంత పార్టీలోని వైసీపీ నాయకులే.. ఎమ్మెల్యేను టార్గెట్ చేసుకుని సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారం చేస్తుండడం, వైసీపీ అధిష్టానం నిర్ణయంతో? అసెంబ్లీకి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు వెళ్లకపోవడం ఇబ్బందికరంగా మారిందట. వైసీపీకి కంచుకోట లాంటి పాడేరు నియోజకవర్గంలో.. రోజురోజుకీ పెరుగుతున్న వర్గ విభేదాలతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నట్లు తెలుస్తోంది. తనపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని వైసీపీ అధ్యక్షుడు జగన్ దృష్టికి విశ్వేశ్వరరాజు తీసుకెళ్లారట.

మరోవైపు.. నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలను.. విశ్వేశ్వర రాజు పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కంచుకోట లాంటి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న వర్గపోరును? ఇక్కడితో ఆపివేయాలని జగన్ హెచ్చరించినట్లు సమాచారం.అధికారం కోల్పోయిన ఆరు నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి అనేకమంది పార్టీ మారిపోతున్న నేపథ్యంలో పాడేరుపై దృష్టి సారించాలని జగన్ తీవ్రయత్నాలు చేస్తున్నారు. బలమైన నియోజకవర్గంగా ఉన్న పాడేరులో అంతర్గత సమస్యలపై ఫోకస్ చేయకుంటే.. భారీ నష్టం జరిగే అవకాశం ఉందని గమనించిన వైసీపీ అధినేత.. దిద్దుబాటు చర్యలో పడినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో 11 సీట్లకే పరిమితం అయిన నేపథ్యంలో పాడేరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే, నియోజకవర్గంలో ఉన్న క్యాడర్‌ను కాపాడుకోకపోతే భవిష్యత్తులో పార్టీకి మనుగడ కూడా కష్టమనే భావనలో అధిష్టానం ఉందట. ఇప్పటికే జనసేనాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఏజెన్సీ నియోజకవర్గాలపై దృష్టి పెట్టిన నేపథ్యంలో వర్గపోరులతో వైసీపీ నాయకులు సతమతం అవుతుంటే.. భవిష్యత్ ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత నియోజకవర్గాల్లో వైసీపీ పట్టుకోల్పోయే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## అనకాపల్లి, ఆనందపురం రోడ్లకు లైన్ క్లియర్

విశాఖపట్టణం, జనవరి 3, వైజాగ్ వాసులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్నో ఏళ్లుగా వైజాగ్ వాసుల ఎదురు చూపులకు నేటి ప్రకటనతో తెరపడింది. విశాఖపట్నం జిల్లాలోని ఔఊ-516అలో అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్‌ను షీలానగర్ జంక్షన్‌కు కలుపుతూ రహదారిని అభివృద్ధి చేసేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటన విడుదల చేశారు.విశాఖపట్నం జిల్లాలోని ఔఊ-516అలో అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్ ఉంది. ఈ రహదారిలో నిరంతరం వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. అయితే దగ్గరలోని షీలానగర్ జంక్షన్‌కు 6 లైన్ల రహదారిని విస్తృత పరచాలని ఎప్పటి నుండో డిమాండ్ వినిపిస్తోంది. ఈ రహదారిని అభివృద్ధి పరచడం ద్వార, వైజాగ్ పోర్టుకు వెళ్లే వాహనాలు అతి త్వరగా తమ గమ్యానికి చేరుకుంటాయి. ఈ విషయాన్ని ఏపీ ప్రభుత్వం, కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. దీనితో తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటన జారీ చేశారు.విశాఖపట్నం పరిధిలోని అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్‌ను షీలానగర్ జంక్షన్‌కు కలుపుతూ 6 లైన్ల హైవే నిర్మాణం కోసం ?963.93 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. 12.66 కి.మీ విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్ సబ్బవరం గ్రామానికి తూర్పు వైపున ప్రారంభమై షీలానగర్ జంక్షన్‌లోని ప్రస్తుత పోర్టు రోడ్డులో గెయిల్ కార్యాలయం దగ్గర ముగుస్తుందన్నారు. ఈ రహదారి అభివృద్ధి చేయడం ద్వార, ట్రాఫిక్ అంతరాయాలను అధిగమించడం సాధ్యమవుతుందన్నారు. షీలానగర్ ? ఆనందపురం ట్రాఫిక్‌ను వేరు చేయడం ద్వారా విశాఖపట్నం పోర్టుకు కనెక్టివిటీ గణనీయంగా పెంచుతుందని గడ్కరి అన్నారు.ఈ ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి గడ్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఏపీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఏపీ విశేషమైన పురోగతిని సాధిస్తోందని పవన్ అభిప్రాయపడ్డారు. తాజాగా రహదారిని విస్తరించడం ద్వార, వైజాగ్ వాసుల కల నెరవేరిందని పవన్ ట్వీట్ చేశారు.

## అమరావతి మెట్రో రోడ్ మ్యాప్ రెడీ

విజయవాడ, జనవరి 3, విజయవాడ- అమరావతి మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి.. మెట్రో స్టేషన్ల స్థలాలను ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్.. ఖరారు చేసింది. ఫేజ్-1 కింద మొత్తం 38.4 కిలోమీటర్ల మేర మెట్రో అందుబాటులోకి రానుంది. కారిడార్- 1ఏలో గన్నవరం నుంచి పీఎస్బీఎస్ ఉంటుంది. దీంట్లో 22 స్టేషన్లు ఉండనున్నాయి. కారిడార్-2 బీలో పెనమలూరు నుంచి పీఎస్బీఎస్ వరకు 11 స్టేషన్లు ఉండనున్నాయి.కారిడార్- 1ఏ గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు ఉంటుంది. దీంట్లో గన్నవరం బస్టాండ్, యోగాశ్రమం, విమానాశ్రయం, కేసరపల్లె, వేల్పూరు, గూడవలి, శ్రీ చైతన్య కళాశాల, నిడమనూరు రైల్వేస్టేషన్, ఎనికెపాడు, ఎంబిటి సెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు రింగ్, గుణదల, పడవలరేవు, సీతారామపురం ఎస్.సి. బీసెంట్ రోడ్, రైల్వే స్టేషన్ తూర్పు, రైల్వే స్టేషన్ సౌత్ స్టేషన్లు ఉండనున్నాయికారిడార్-2 బీ పీఎన్‌బీఎస్ నుండి పెనమలూరు వరకు ఉంటుంది. దీంట్లో పీఎన్‌బీఎస్, విక్టోరియా జూబ్లీ మ్యూజియం, మున్సిపల్ స్టేడియం, టిక్కిల్ రోడ్, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, అశోక్ నగర్, కృష్ణ నగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకితో సహా 11 స్టేషన్లు ఉన్నాయి. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి మొదటి దశ డీపీఆర్‌ను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది.మొదటి దశలో.. 1ఏ కారిడార్‌లో భాగంగా.. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. 1బీలో భాగంగా.. పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం దూరం 38.40 కిలోమీటర్లు ఉంటుంది. దీనికి అంచనా వ్యయం రూ.11,009 కోట్లు ఉంది. ఇందులో భూసేకరణ ఖర్చు రూ.1,152 కోట్లు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది. రెండో దశలో పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి.. రిజర్వాయర్ స్టేషన్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం దూరం 27.75 కిలోమీటర్లు ఉంటుంది.

అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్‌ను ట్రాక్‌లో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 2024-25 వార్షిక బడ్జెట్‌లో ఆ సంస్థకు రూ.50 కోట్లు కేటాయించింది. భూ సేకరణ పనులకు ఈ నిధులు వినియోగించనున్నారు. కూటమి ప్రభుత్వం విజయవాడ, విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టులకు అయ్యే మొత్తం ఖర్చును దశల వారీగా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. చంద్రబాబు ప్రధాని మోదీకి లేఖ రాసి మెట్రో ప్రాజెక్టులకు సహకరించాలని కోరారు.

## నేవీ డే రిహార్సల్స్‌లో కమాండోలకు తప్పిన ప్రమాదం

భువనేశ్వర్ భారత నౌకాదళం ఆధ్వర్యంలో ఒడిశాలోని పూరీ తీరంలో డిసెంబర్ 4న 'నేవీ డే' నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా గురువారం నేవీ డే రిహార్సల్స్‌లో పాల్గొన్న కమాండోలకు పెద్ద ప్రమాదం తప్పింది. కిందికి దిగుతుండగా కమాండోల పారాషూట్లు ఢీకొన్నాయి. పారాషూట్లు ఢీకొనడంతో సముద్రంలో కమాండోలు పడిపోయారు. వెంటనే అప్రమత్తమై నేవీ సిబ్బంది ఆ కమాండోలను రక్షించారు.

## నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారానికి యత్నం

రంగారెడ్డి ఓ కామాంధుడు నాలుగు సంవత్సరాల చిన్నారిపై లైంగికదాడికి ప్రయత్నించాడు. పాప కేకలు వేయడంతో స్థానికులు వచ్చి కాపాడారు. తరువాత యువకుడిని చితకబాదారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్లో అప్పగించారుర. నిందితుడు చిలుకూరు గ్రామానికి చెందిన యశ్వంత్గా గుర్తించారు. చిన్నారి తల్లిదండ్రులు గద్వాల్ జిల్లా ధరూర్ మండలం అల్లపాడు. బతుకుదేరువుకోసం మొయినాబాద్ వచ్చింది

# పాపం... నానిలు...

ఏలూరు, జనవరి 3, నాని. ఈ పేరు తెలుగు స్టేట్స్‌లో చాలా ఫేమస్. ఆ పేరున్న నేతలు రాజకీయాల్లో రాణిస్తుండటంలో ఇంకా పాపులర్ అయింది నాని అనే పేరు. నామ్ చోటా హై.. సౌండ్ బడా హై అన్నట్లుగా..గత ఐదేళ్లలో నాని అనే పేరు ఏపీలో ఓ మోత మోగింది. ఏ న్యూస్ చూసినా..ఎవరిని ఎవరు విమర్శించుకున్నా..నాని అనే పేరు లేకుండా ఏపీ రాజకీయం నడవ లేదు.ఇప్పుడు కూడా ఆ ముగ్గురు నేతలు నిత్యం వార్తల్లో ఉంటూనే వస్తున్నారు.

2019 నుంచి 2024 మధ్యలో అయితే ఏపీ పాలిటిక్స్‌లో నానీ అన్న పేరు ఎంత బాగా నలిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏపీ రాజకీయాల్లో నానీలు చాలా మంది ఉన్నా..వారి అసలు పేర్లు వేరే అయినా..ఈజీగా పలికేలా ఉండే నాని అనే పేరు అయితే లైమ్‌లైట్‌లో ఉంటూ వచ్చింది.ముగ్గురు నానీలపై ఏపీ పాలిటిక్స్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. గత ఐదేళ్లలో ఓ వెలుగు వెలిగారు ఆ ముగ్గురు నానీలు. వైసీపీ ప్రభుత్వంలో కొడాలి నాని, పేర్నినాని, ఆళ్లనాని ముగ్గురు మంత్రులుగా పనిచేశారు. వీరిలో ఇద్దరు ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన నేతలు అయితే మరొకరు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఆళ్లనాని అలియాస్ కాళీ కృష్ణ శ్రీనివాస్. ఇక గుడివాడలో కొడాలి వెంకటేశ్వరరావు అలియాస్ నాని వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా నిలిచారు. సెటైర్లు పంచులు వేస్తూ పేర్ని వెంకటరామయ్య అలియాస్ పేర్నినాని కూడా వైసీపీలో కీలకంగా ఉంటూ సమాచార మంత్రిగా వ్యవహరించారు. ఇలా ఈ ముగ్గురు నానీలు 2019 నుంచి 2022 దాకా మూడేళ్ల పాటు అమాత్యులుగా పనిచేశారు. ఆ తర్వాత ముగ్గురు పదవులు ఊడాయి. దాంతో మాజీమంత్రులు అయ్యారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓటమి పాలు కావడంతో..నానీల పరిస్థితి గమ్మత్తుగా మారింది. ఒక్కొక్కరిది ఒక్కో కష్టం అన్నట్లుగా మారిపోయింది సీన్.ఎన్నికల రిజల్ట్ వచ్చిన వెంటనే కొడాలి నాని ఫుల్ సైలెంట్ అయిపోయారు. ఆయనను వరుస కేసులు చుట్టు ముడుతున్నాయి. కొడాలి నాని అనుచరులు అరెస్ట్ అవుతూ వస్తున్నారు. నాని మీద కూడా అక్కడక్కడ కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ ఎంక్వైరీలు జరుగుతున్నాయి. ఆయనను అరెస్ట్ చేయాలంటూ టీడీపీ క్యాడర్ నుంచి కూటమి ప్రభుత్వం మీద తీవ్ర ప్రెజర్ కొనసాగుతోంది. న్యూఇయర్‌లో కొడాలి నానికి కష్టాలు తప్పవన్న టాక్ వినిపిస్తోంది. ఇక మరో నేత ఆళ్లనాని వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ గడప దగ్గర ఉన్నారు. ఆ పార్టీలో చేరేందుకు ఆయన వెయిట్ చేస్తున్నారు. అయితే ఆళ్లనాని సైకిల్ సవారీకి ఏలూరు టీడీపీ లీడర్లు బ్రేకులు వేస్తుండటంతో వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు.పేర్నినాని మీడియా ముందుకు వచ్చి వైసీపీకి ఒక బలమైన వాయిస్‌గా ఉంటున్నా ఈ మధ్యే రేషన్ బియ్యం వ్యవహారంలో ఆయన చిక్కుల్లో పడ్డారు. పేర్నినానితో పాటు ఆయన సతీమణి మీద కేసు నమోదు అయింది. పేర్నినాని భార్య పోలీస్ విచారణకు హాజరు కావాల్సి వచ్చింది. ఇంకా నోటీసులు, అరెస్ట్‌లు అంటూ హంగామా కంటిన్యూ అవుతోంది. ఇలా ముగ్గురు నానీలకు ఇప్పుడు రాజకీయం అంతా రివర్స్ లో నడుస్తోంది.అలా ముగ్గురు నానిల చుట్టూ వెలుగులన్నీ పోయి చిమ్మ చీకట్లు కమ్ముకున్నట్లు అయింది. కొడాలి నాని అయితే గుడివాడ ముఖం కూడా చూడటం లేదట. అంతేకాదు కొడాలి నాని పాలిటిక్స్‌కు గుడ్‌బై చెప్పి తన సోదరుడి కుమారుడ్ని రాజకీయ వారసుడిగా ప్రకటిస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. పేర్నినాని కూడా బాగా డీలా పడిపోతున్నారు. తన కుటుంబం మీద ఆరోపణలు రావడం..భార్య పోలీస్ విచారణను ఎదుర్కోవడంతో కలత చెందారట.

ఆయన ఇప్పటికే ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండి గత ఎన్నికల్లో తన తనయుడు పేర్ని కిట్టును బరిలోకి దింపారు. ఇక ఆళ్లనాని కూడా టీడీపీలో చేరికకు గ్రీన్‌సిగ్నల్ రాకపోతే పొలిటికల్ చౌరస్తాలో నిలబడ్డట్లు అవుతుందని ఆళ్లనాని డైలమాలో ఉన్నారట.ఇక వీరితో పాటుగా మరో నాని..కేశినేని నాని. రాజకీయంగా ఆగమైన నాయకుల్లో ఆయన ఒకరు. విజయవాడ ఎంపీగా వరుసగా రెండు సార్లు టీడీపీ నుంచి గెలిచిన ఆయన 2024లో మాత్రం వైసీపీలో చేరి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లుగా ప్రకటించేశారు. అలా ఐదేళ్ల పాటు లైమ్‌లైట్‌లో ఉంటూ వచ్చిన నానీల రాజకీయం ఇప్పుడు తలకిందులైంది. ఇలా అయిందేంటి నానీ అంటూ టీడీపీ క్యాడర్ సెటైర్లు వేసే పరిస్థితి వచ్చేసింది.

# అయ్యప్ప స్వాముల బస్సు బోల్తా

# డ్రైవర్ మృతి.. పలువురికి గాయాలు



హైదరాబాద్ హైదరాబాద్ పాతబస్తీ మదన్న పేట ఉప్పర్ గూడా కి చెందిన అయ్యప్ప స్వాముల బస్సు బోల్తా పడింది. ఎరుమెలి నుండి పంపా నది శబరి వెళ్తున్న గురు స్వామి రాంపాల్ యాదవ్, అభి యాదవ్, రామ్ యాదవ్, పెద్ది యాదవ్ ల అద్వర్యంలో వెళ్తున్న అయ్యప్ప స్వాములు బస్సు పంపా నది కి 15కిలోమీటర్ల దూరం లోని ఘాట్ రోడ్డులో బోల్తా పడింది.. ఘాట్ రోడ్డు మలుపులో అదుపు తప్పి బోల్తా పడ్డ బస్సు మూడు చెట్ల పై ఒరగడం తో పెద్ద ప్రమాదం తప్పింది . బస్సులో ఉన్న 22 మంది అయ్యప్ప స్వాములు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.క్షతగాత్రులను కొట్టాయం మెడికల్ కాలేజి ఆసుపత్రికి తరలించారు తీవ్రగాయాలు పాలైన డ్రైవర్ రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. అయ్యప్ప స్వాములు అందరూ స్వల్పగాయలతో బయటపడ్డారు...

# నాసా, ఇస్రో కలిసి ప్రయోగాలు

బెంగళూరు, జనవరి 3, 2025లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరింత దూకుడుగా ప్రయోగాలు చేపట్టబోతోంది. ఇప్పటికే చంద్రయాన్, ఆదిత్య ఎల్-1 మిషన్‌తో ఇస్రో ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. అగ్రరాజ్యాల సరసన తలెత్తుకుని నిలబడేలా స్థాయికి వెళ్లింది. సొంత ఉపగ్రహాలనే కాదు? విదేశీ శాటిలైట్స్‌నూ నింగిలోకి పంపి కమర్షియల్‌గానూ సూపర్ సక్సెస్ అయ్యింది ఇస్రో. అలాగే 2025లో కూడా ప్రపంచం మొత్తం నివ్వెరపోయేలా.. అంతా ఇస్రో వైపు చూసేలా ప్రయోగాలు చేస్తామంటున్నారు శాస్త్రవేత్తలు.

ఈ ఏడాది ఇస్రో నాలుగు ఖూఒ౦, మరో నాలుగు ఊఒ౦, మూడు ఊఒ౦ మార్క్ 3 ప్రయోగాలు చేపట్టబోంది ఇస్రో. ఇందులో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాతో కలిసి ఇస్రో ఔమొంఖీ ప్రయోగం చేపట్టబోతోంది. ఇప్పటికే దీని బడ్జెట్ 12వేల 505 కోట్లుగా ప్రకటించారు. ఫిబ్రవరి లేదా మార్చిలో ఈ ప్రయోగం ఉండే ఛాన్స్ ఉంది. ఈ నాసా ఇస్రో సింథటిక్ అపర్చర్ రాడార్ తక్కువ భూకక్ష్యలో తిరుగుతూ భూమిని 12 రోజుల్లో చుట్టేయగలదు. ఇది భూమికి సంబంధించిన విలువైన సమాచారాన్ని అందిస్తుంది. భూమిపై ఉన్న సముద్రాల్లో వచ్చే మార్పులు, భూకంపాలు, సునామీలు వంటి ప్రకృతి విపత్తులను వెంటనే పసిగట్టి సమాచారం ఇస్తుంది. అవసరమైతే శాటిలైట్ చిత్రాలను పంగలదు. దీంతో ఈ ప్రయోగాన్ని ఇటు ఇస్రో అటు నాసా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.ఇక గత దశాబ్ధంగా ఇస్రో నాలుగు వందల మిలియన్ డాలర్ల ఆదాయాన్ని కమర్షియల్ శాటిలైట్ వెహికిల్స్‌ను లాంచ్ చేయడం ద్వారా సంపాదించింది. అమెరికాకు కూడా 172 మిలియన్ డాలర్ల రెవెన్యూ తెచ్చిపెట్టింది. ఇప్పుడు జీఎస్ఎల్వీ, పీఎస్ఎల్వీ, ఎస్ఎస్ఎల్వీ ప్రయోగాలతో సత్తా చాటనుంది. ఎన్‌వీఎస్ 2 నేవిగేషన్ శాటిలైట్, ఎల్‌వీయమ్ 3 అండ్ ఎమ్5 మిషన్‌ను కూడా షెడ్యూల్ చేసింది. దీంతో 2025లో కూడా అస్సల్ తగ్గేదేలే అంటున్నారు శాస్త్రవేత్తలు.

## ఈ నెల 8 న ప్రధాని మోడీ విశాఖ రాక

విశాఖపట్నం ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ రానున్నారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 7 గంటల వరకూ విశాఖలో ఉంటారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసే బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో ఎన్‌టీపీసీ నిర్మించనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంటుకు శంకుస్థాపన, రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభిస్తారు.మోదీ పర్యటన నేపద్యంలో అధికారులతో కలసి సమీక్ష నిర్వహించినట్లు అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ తెలిపారు.

## మన్యంలో చలి పులి

మన్యం అల్లూరి జిల్లాను చలి పులి వణికిస్తోంది.చింతపల్లిలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవ్వడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయని అదికారులు అంచనా వేస్తున్నారు.మన్యంలో రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రత అధికంగా ఉంటుందని, సాయంత్రం 4 గంటలకే చలి ప్రారంభమవుతోంది.దీంతో పలువురు చలి మంట కాగుతూ ఉపశమనం పొందుతున్నారు.

# ఆర్థికంగా బలపడుతున్న భారత్

భారత్ బలపడుతోంది. ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. కొవిడ్‌తో కల్లోలంగా మారిన భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి గాడిన పడుతోంది. ప్రపంచంలో అత్యధిక వేగంతో ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత నిలవనుంది. పలు రంగాలూ మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. ముఖ్యంగా నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి.న్యూ ఇయర్ సందర్భంగా, దేశం ఆర్థిక రంగంలో ఉపశమనం కలిగించే వార్త ఇది. నవంబర్ 2024లో కోర్ సెక్టార్ 4 నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి. అక్టోబర్ నెలలో ప్రధాన రంగాలు 4 శాతం దిగువన కనిపించాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య దాదాపు 8 శాతంగా ఉంది. ప్రభుత్వం వివిధ కోర్ సెక్టార్ గణాంకాలను వెల్లడించింది.ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, డిఫెన్స్, న్యూక్లియర్ ఎనర్జీ, స్పేస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ 2024 సంవత్సరం భారతదేశానికి కీలకమైన సంవత్సరంగా గుర్తింపునిచ్చింది. పరివర్తన విధానాలు, ఆవిష్కరణలు భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా నాయకత్వ స్థానానికి నడిపించాయి. స్థిరమైన, సమ్మిళిత వృద్ధికి దోహదపడ్డాయి. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఖఒఎ), బల్క్ డ్రగ్ పార్క్స్ వంటి కార్యక్రమాల ద్వారా ఆధారితమైన 2024తో ముగిసిన దశాబ్దంలో భారతదేశ ఔషధ ఎగుమతులు 15 బిలియన్ల డాలర్ల నుండి 28 బిలియన్ డాలర్లకు పెరిగాయి. బయోటెక్నాలజీ 2014లో 10 బిలియన్ల నుండి 2024లో జూఆ 130 బిలియన్లకు 13 రెట్లు విస్తరించింది. 2030 నాటికి 300 బిలియన్ డాలర్లు లక్ష్యంగా పెట్టుకుంది. 2024లో పురోగతిలో భారత్ మొట్టమొదటి స్వదేశీ యాంటీబయాటిక్, నాఫిత్రోమైసిన్, డ్రగ్-రెసిస్టెంట్ న్యుమోనియాకు వ్యతిరేకంగా విప్లవాత్మక చికిత్సను అందిస్తోంది. క్యాన్సర్ కోసం దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ అంఖీ-ు సెల్ థెరపీ అయిన ఔవలీఅంఖీ19 అందుబాటులోకి వచ్చింది. 30 సంవత్సరాల తర్వాత పెన్సిలిన్ ఉ ఉత్పత్తిని పునఃప్రారంభించడం భారతదేశ ఔషధాల స్వయం-విశ్వాసాన్ని బలపరిచింది. ప్రపంచవ్యాప్తంగా, ఔషధ సరఫరా సవాళ్లను పరిష్కరించడానికి భారతదేశం దక్షిణ కొరియా, అమెరికా, జపాన్, ఇఖ లతో పాటు బయోఫార్మాస్యూటికల్ అలయన్స్‌లో చేరింది. విప్లవాత్మక సంస్కరణలు 2024లో దేశీయ ఉత్పత్తిని రికార్డు స్థాయిలో రూ.1.27 లక్షల కోట్లకు పెంచాయి. ఎగుమతులు 30 రెట్లు పెరిగాయి.ఇక నవంబర్ 2024లో ఎనిమిది ప్రధాన మౌలిక సదుపాయాల రంగాల ఉత్పత్తి 4.3 శాతం క్షీణించింది. విశేషమేమిటంటే అక్టోబర్‌లో ఈ సంఖ్య 3.7 శాతంగా నమోదైంది. నెలవారీ ప్రాతిపదికన, ఈ రంగాల ఉత్పత్తి వృద్ధి నవంబర్‌లో నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. మరోవైపు, ఏడాది క్రితం ఇదే నెలలో ఇది 7.9 శాతంగా ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన కోర్ సెక్టార్‌లో పెద్ద క్షీణత కనిపించింది. నవంబర్ 2024లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించింది. బొగ్గు 7.5 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు-7.5 శాతం, ఎరువులు- 2.9 శాతం, ఉక్కు రెండు శాతం, విద్యుత్ ఉత్పత్తి వృద్ధి 4.8 శాతం, నమోదైంది. గతేడాది నవంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 10.9 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు 12.4 శాతం, ఎరువులు 3.3 శాతం, ఉక్కు 9.7 శాతం, విద్యుత్ 5.8 శాతం. సమీక్షలో ఉన్న నెలలో, సిమెంట్ ఉత్పత్తి పెరుగుదల వేగం 13 శాతానికి పెరిగింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-నవంబర్ మధ్యకాలంలో కీలకమైన మౌలిక రంగాల వృద్ధి రేటు 4.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 8.7 శాతంగా ఉంది. ఎనిమిది ప్రధాన ప్రాథమిక పరిశ్రమలలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్ ఉన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ)లో 40.27 శాతం వాటాను కలిగి ఉంది. చీఫ్ ఎకనామిస్ట్, అదితి నాయర్, కోర్ సెక్టార్ పనితీరులో క్రమానుగత పెరుగుదల, ముఖ్యంగా సిమెంట్ ఉత్పత్తిలో బలమైన వృద్ధికి కారణమైందని అన్నారు. నవంబర్ 2024లో ఎఐఖ 5-7 శాతం వృద్ధి చెందుతుందని మేము భావిస్తున్నామని, ఇది ప్రధానంగా వేగవంతమైన మౌలిక సదుపాయాల రంగం వృద్ధి నుండి ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు.కొత్త ఏడాది ఐటీ రంగానికి కలిసొచ్చేలా ఉంది. ఐటీ ఉద్యోగ నియామకాల్లో దాదాపు 20 శాతం వృద్ధి కనిపించే అవకాశం ఉందని హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్ఆర్) ప్లాట్‌ఫామ్ ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ తెలిపింది. 2024 ఏడాది మొత్తం ఒక్కసారి కలియజూస్తే.. వేగవంతమైన డిజిటల్ పరివర్తన, అభివృద్ధి చెందుతున్న టెక్ ఉద్యోగ ప్రొఫైల్‌ను గమనించవచ్చు. దీని ప్రభావంతో ఐటీ ఉద్యోగాలకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో 2025లో కొత్త ఉపాధి అవకాశాలలో ఇంటియన్ ఎ, టెక్ ఎకోసిస్టంలో 17 శాతం వృద్ధి ఖాయం అని ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ నివేదిక వెల్లడించింది.

ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ సీఈఓ, ఐటీ స్టాఫింగ్ సునీల్ నెహ్రా మాట్లాడుతూ.. కోవిడ్ సంక్షోభం తర్వాత ఐటీ రంగం తిరిగి ఊపందుకుంది. 2025లో మరింత వృద్ధి కొనసాగుతుంది. అదే సమయంలో అప్లికేషన్ డెవలపర్‌లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఆవలూజూబ ఇంజనీర్లు, ఒఎ, ఓఒ, సైబర్ వంటి ప్రొఫైల్‌లలో సగటున 20 శాతం పెరుగుదల ఖాయమని తెలిపారు. దీనితోపాటు 2024లో ట్రెండ్ సృష్టించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఒఎ) 2025లో మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని నెహ్రా పేర్కొన్నారు.ఈ రంగంలో డేటా అనలిస్ట్‌లు, డేటా ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు వంటి ఇతర ప్రొఫైల్స్‌కు అధిక డిమాండ్ రానుంది. 2028 నాటికి ఒక్క ఉవని-ఒఎ ఇండస్ట్రీలోనే ఏకంగా 10 లక్షల కొత్త ఉద్యోగావకాశాలు సృష్టిస్తుందని ఆయన అంచనా వేశారు. జెనరేటివ్ ఒఎ ఇంజనీర్, అల్గారిథమ్ ఇంజనీర్, ఒఎ సెక్యూరిటీ స్పెషలిస్ట్ వంటి ఉవని-ఒఎ జాబ్స్‌కు వేతనాలు గతేడాది కంటే భారీగా పెరుగుతాయని పేర్కొన్నారు. ఇది దేశ జీడీపీలో 25-30 శాతం పెరుగుదలను సూచిస్తుంది.

# ఆరువేల కోట్లు ఎక్కడ...

ముంబై, జనవరి 3, రూ.2,000 నోట్లను దేశీయ మార్కెట్లో వినియోగం నుంచి ఆర్బీఐ ఎప్పుడో తీసేసింది. అవును.. ఈ నోట్లు ఇప్పుడు వినియోగంలో లేవు. ఆగండి.. ఆగండి.. అంటే అప్పట్లో రూ.1000, రూ.500 నోట్ల రద్దులా పూర్తిగా పనికి రాకుండా పోలేదు. కేవలం వినియోగంలో లేవు అంతే. తేడా ఏంటి అంటారా.. ఏంటంటే.. ఈ నోట్ల విలువను ఆర్బీఐ రద్దు చేయలేదు. కేవలం.. మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటోంది. అంటే.. బ్యాంకుల ద్వారా ఈ నోట్లను ఎవరికీ ఇవ్వరు.బ్యాంకుల దగ్గరకు వచ్చిన నోట్లన్నింటినీ సేకరించి.. ఆర్బీఐ దగ్గరకు పంపుతారు. అలా.. ఆర్బీఐ జారీ చేసిన రూ.2 వేల నోట్లన్నీ తిరిగి వచ్చేసిన తర్వాత.. వాటిని రద్దు చేసే అవకాశాలున్నాయి..పెద్ద నోట్ల రద్దు సమయంలో ప్రవేశపెట్టిన రూ.2,000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనకి తీసేసుకుంది. అప్పటి అవసరాలు మేరకు ఈ నోట్లను ముద్రించి వినియోగంలోకి తీసుకువచ్చిన ఆర్బీఐ? ఇప్పుడు వీటి అవసరం తీరడంతో వ్యవస్థ నుంచి తొలగిస్తోంది. ఇందులో భాగంగానే.. 2023 మే 19న రూ.2 వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. దీంతో సామాన్య జనం నుంచి వ్యాపారుల వరకు.. వారి దగ్గరున్న రూ.2,000 నోట్లను బ్యాంకుల్లో మార్పిడి చేసుకున్నారు. కాగా తాజాగా ఆర్బీఐ కీలక ప్రకటన విడుదల చేసింది. దేశీయ విపణిలో ఉన్న మొత్తం రూ.2 నోట్లలో దాదాపు 98.12% తిరిగి వచ్చేసినట్లు తెలిపింది. ప్రజల వద్ద ఇంకా.. 6,991 కోట్ల విలువైన నోట్లు ఉన్నట్లు వెల్లడించింది. ఈ డబ్బులు సైతం తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వస్తే.. రూ.2 వేల నోట్ల విలువను పూర్తిగా రద్దు చేయాలని భావిస్తోంది. కానీ.. రోజులు గడుస్తున్నా.. అవి మాత్రం తిరిగి రావడం లేదు.ఎప్పుడు వస్తుందని ఆర్మీ ఎదురుచూస్తుంది కానీ ఇప్పటివరకు అవి తిరిగి బ్యాంకులు చేరుకుపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆర్బీఐ కీలక మార్గదర్శకలను విడుదల చేసింది మీ వద్ద 2000 రూపాయల నోట్లు ఉంటే వాటిని ఏ విధంగా మార్చుకోవచ్చు తెలుపుతూ ప్రకటన విడుదల చేసింది.కాగా.. 2023 మే నెలలో రూ.2 వేల నోట్ల ఉపసంహరణ ప్రకటన చేసే నాటికి దేశీయ విపణిలో ఏకంగా రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయని ఆర్బీఐ వెల్లడించింది. ఆ తర్వాత క్రమంగా వాటిని విపణి నుంచి తిరిగి ఉపసంహరించుకుంటూ వస్తున్న ఆర్బీఐ..మొదట్లో దేశంలోని అన్ని బ్యాంక్ శాఖల్లో వీటిని మార్చుకునేందుకు అవకాశం కల్పించింది. ఇప్పుడు మాత్రం..బ్యాంకులు వీడిని స్వీకరించేందుకు, మార్పిడి చేసేందుకు అనుమతి లేదు. దీంతో.. ప్రత్యామ్నాయంగా.. దేశంలోని 19 ప్రాంతీయ కార్యాలయాల్లోనే ఈ నోట్లను మార్పిడి చేసుకునేందుకు అవకాశం కల్పించారు.మీ దగ్గర ఇంకా రూ.2 వేల నోట్లు ఉంటే వాటిని మార్చుకునేందుకు ఆర్బీఐ సులభతర విధానాన్ని అమలు చేస్తుంది. ఇందులో భాగంగా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో ఈ నోట్లను మార్పిడి చేసుకోవచ్చు. ఈ కార్యాలయాలు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీఘర్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్ కత్తా, లక్నో, ముంబై, నాగపూర్, న్యూఢిల్లీ, పాట్నా మరియు తిరువనంతపురంలోని కార్యాలయాల్లో నోట్లను డిపాజిట్ చేసుకోవచ్చు లేదా మార్పిడి చేసుకోవచ్చుమరో మార్గంలో సామాన్యులకు ఉపయోగపడేలా.. వారు పెద్ద నగరాల్లోని కార్యాలయాలకు వెళ్ళలేని పరిస్థితుల్లో తపాలా శాఖ ద్వారా రూ.2 వేల నోట్లను మార్చుకునే అవకాశం ఉంది. ఇందు కోసం ఇన్సూర్డ్ పోస్ట్ లేదా టీఎల్ఆర్ అనే రక్షణ కలిగిన కవర్ ని వినియోగించుకొని సురక్షితమైన మార్గంలో ఈ రూ.2 వేల నోట్లని మార్చుకోవచ్చని పోస్టల్ అధికారులు వెల్లడిస్తున్నారుఇందులో భాగంగా పోస్టల్ శాఖ జారీ చేసే ప్రత్యేక అప్లికేషన్ ను నోట్లు మార్చుకునేవారు పూర్తి చేయాల్సి ఉంటుంది ఇందులో వారి వ్యక్తిగత వివరాలతో పాటు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్ ను జత చేసి పోస్ట్ ఆఫీసులో రూ.2 వేల నోట్లను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈ వివరాలన్నిటినీ ఆర్బీఐ తనిఖీ చేసి వివరాలను సరిచూసుకుని రూ.2 వేల నోట్లను మార్పిడి చేసి.. ఆ సొమ్మును అప్లికేషన్ లో అందించిన బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేస్తుంది. ఒక వ్యక్తి ఒకేసారి గరిష్టంగా రూ.2 లక్షలు ఈ విధానంలో నోట్ల మార్పిడి చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

# రామ్ చరణ్ తో సుకుమార్ కూతురు ...

హైదరాబాద్, జనవరి 3, పుష్ప 2 మూవీలో సుకుమార్ పాన్ ఇండియా డైరెక్టర్ గా తన స్థానం సుస్థిరం చేసుకున్నాడు. వెయ్యి కోట్ల వసూళ్లు అందుకున్న దర్శకుల్లో ఒకరిగా రికార్డులకు ఎక్కాడు. కాగా సుకుమార్ కూతురు కూడా నటి. ఆమె చేసిన మూవీ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతుందకెరీర్ బిగినింగ్ లో విభిన్నమైన సినిమాలు చేశారు సుకుమార్. అయితే పక్కా కమర్షియల్ చిత్రాలు ఆయనకు పేరు తెచ్చాయి. రంగస్థలం మూవీతో ఫస్ట్ ఇండస్ట్రీ సుకుమార్ నమోదు చేశాడు. పీరియాడిక్ రివేంజ్ డ్రామాగా తెరకెక్కిన రంగస్థలం బాక్సాఫీస్ దుమ్ముదులిపింది. హీరో రామ్ చరణ్ కెరీర్ బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చాడు. పుష్ప చిత్రంలో మరో కమర్షియల్ హిట్ కొట్టాడు సుకుమార్. దానికి కొనసాగింపుగా వచ్చిన పుష్ప 2 సంచలనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 రూ. 1700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.హిందీలో పుష్ప 2 చిత్రానికి వచ్చిన రెస్పాన్స్ ఎవరు ఊహించనిది. హిందీ వెర్షన్ రూ. 800 కోట్ల వసూళ్లకు దగ్గరైంది. అల్లు అర్జున్ క్రేజ్ ఏ స్థాయిలో ఉందో పుష్ప 2 వసూళ్లు రుజువు చేశాయి. దర్శకుడు సుకుమార్ పేరు దేశవ్యాప్తంగా మారుమ్రోగుతుంది. కాగా సుకుమార్ కూతురు కూడా నటి. ఆమె చైల్డ్ ఆర్టిస్ట్ గా గాంధీ తాత చెట్టు టైటిల్ తో ఒక చిత్రం చేసింది. ఈ మూవీ అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించబడుతూ, ప్రశంసలు, అవార్డులు దక్కించుకుంటుంది.గాంధీ తాత చెట్టు సందేశాత్మకంగా తెరకెక్కిన ఆర్ట్ మూవీ అని సమాచారం. ఈ మూవీలో సుకుమార్ కుమార్తె సుకృతి వేణి ప్రధాన పాత్ర చేసింది. ఉత్తమ నటిగా సుకృతికి అంతర్జాతీయ అవార్డు దక్కింది. ఈ క్రమంలో సుకుమార్ నేషనల్ అయితే.. కూతురు ఇంటర్నేషనల్ అంటూ సోషల్ మీడియాలో అభిమానులు కామెంట్స్ పెడుతున్నారు. సుకుమార్ కి సుకృత తండ్రికి తగ్గ కూతురు అంటున్నారు.గాంధీ తాత చెట్టు చిత్రానికి పద్మావతి మల్లాది దర్శకత్వం వహించారు. సుకుమార్ సతీమణి బబిత సమర్పించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించాయి. గాంధీ తాత చెట్టు జనవరి 24న థియేటర్స్ లో విడుదల కానుంది. చూస్తుంటే భవిష్యత్ లో సుకుమార్ కుమార్తె సుకృతి స్టార్ హీరోయిన్ గా సత్తా చాటడం ఖాయంగా కనిపిస్తుంది. ఇక సుకుమార్ నెక్స్ట్ ప్రాజెక్ట్ హీరో రామ్ చరణ్ తో చేస్తున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా జరిగింది. రంగస్థలం అనంతరం రామ్ చరణ్-సుకుమార్ కాంబోలో వస్తున్న ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# పెట్టుబడుల కోసం చంద్రబాబు వర్సెస్ రేవంత్



హైదరాబాద్, జనవరి 3 రాష్ట్రాలకు పెట్టుబడులను ఆకర్షించడం ముఖ్యమంత్రుల విధి. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాల సీఎంల మధ్య గట్టి ఫైట్ నడిచే అవకాశం ఉంది. ఇందుకు ప్రపంచ పెట్టుబడుల సదస్సు వేదిక కానుంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహృద్భావ వాతావరణం కొనసాగుతోంది. పరస్పర రాజకీయ విరుద్ధ ప్రభుత్వాలు ఉన్నా సఖ్యత మాత్రం కొనసాగుతోంది. రాష్ట్ర విభజన తరువాత సానుకూల వాతావరణం ఏర్పడింది. గత ఐదేళ్ల కిందట ఏపీలో జగన్, తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వాలు నడిచాయి. వారి మధ్య స్నేహం రాజకీయాల వరకే పరిమితం అయ్యింది కానీ.. రాష్ట్రాల ప్రయోజనాలకు ఎంత మాత్రం ఉపయోగపడలేదన్న కామెంట్స్ ఉన్నాయి. అయితే తాజాగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఏపీలో టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నాయి. అయినా సరే రెండు రాష్ట్రాల మధ్య మంచి వాతావరణమే నడుస్తోంది. దానికి కారణం చంద్రబాబు, ఆయన ఒకప్పటి సన్నిహితుడు రేవంత్ రెడ్డితెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఓ రెండుసార్లు కలిశారు. కలిసి మాట్లాడుకున్నారు. ఇప్పుడు మరోసారి విదేశీ గడ్డపై కలవనున్నారు. ప్రపంచ పెట్టుబడుల సదస్సులో ఎదురెదురు పడనున్నారు. ఈనెల 20 నుంచి ఐదు రోజుల పాటు స్విట్జర్లాండ్ లోని దావోస్ నగరంలో ప్రపంచ స్థాయి పెట్టుబడుల సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెళ్ళనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 15 నుంచి విదేశీ పర్యటనకు వెళు న్నారు. అక్కడ క్రీడా ప్రాంగణాలను పరిశీలించనున్నారు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్ ల్యాండ్ యూనివర్సిటీ ని కూడా సందర్శించనున్నారు. అక్కడి నుంచి అటు దావోస్ సదస్సుకు రానున్నారు.ఏపీ సీఎం చంద్రబాబు సైతం తన మంత్రివర్గ సహచరులతో వెళ్ళనున్నారు. ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా చంద్రబాబు దావోస్ పర్యటన కొనసాగనంది. దీంతో ఇద్దరి నేతల సామర్థ్యం తేలిపోనుంది. ఏపీకి ఎక్కువగా పెట్టుబడులు వస్తాయా? తెలంగాణ తనుకు పోతుందా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. గత ఏడాది జనవరిలో జరిగిన పెట్టుబడుల సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. 40 వేల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు సాధించారు. అదే సమయంలో ఏపీ నుంచి ఎటువంటి ప్రభావం లేకుండా పోయింది. మొన్నటి ఎన్నికల్లో వైసిపి ఓటమికి అది కూడా కారణం. దీంతో చంద్రబాబు రేవంత్ కి మించి పెట్టుబడులు తెస్తారా? ఆ పరిస్థితి ఉందా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది.

# ఫార్ములా రేసులో కొత్త మలుపులు

హైదరాబాద్, జనవరి 3, అవినీతే లేనప్పుడు కేసు ఏంటి. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు. కేసులో అస్సలు పస లేదు. అదో లొట్టపీసు కేసు అంటూ ఫార్ములా ఈ ? రేస్ వ్యవహారంపై కేటీఆర్ ఏవేవో మాట్లాడారు. కానీ, తెర వెనుక కథంతా నడిపిస్తున్నారు. ఏసీబీ కేసు నుంచి తప్పించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తూనే, ఈడీ కేసు విషయంలోనూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఈడీ నోటీసుల ప్రకారం, కేసులో ఏ3గా ఉన్న బీఎల్ఎన్ రెడ్డి విచారణకు హాజరు కావాలి. కానీ, రాలేదు. తనకు గడువు కావాలని లేఖ రాశారు. అదే బాటలో ఐఏఎస్ అరవింద్ కుమార్ కూడా ఈడీకి లేఖ పంపారు. వీరి లేఖలపై స్పందించిన అధికారులు 8న బీఎల్ఎన్ రెడ్డి, 9న అరవింద్ హాజరవ్వాల్సిందేనని నోటీసులు ఇచ్చారు. అయితే, విచారణకు డుమ్మా వెనుక కేటీఆర్ చక్రం తిప్పినట్టుగా తెలుస్తోంది.ఫార్ములా ఈ ? రేస్ వ్యవహారంలో రూల్స్‌కు విరుద్ధంగా ప్రజాధనం ట్రాన్స్‌ఫర్ అయింది. అదికూడా పన్నురూపంలో ఎక్కువ మొత్తంలో ఖర్చుచేసి మరీ ఇచ్చారు. దీని వెనుక కర్త, కర్మ, క్రియ అన్నీ కేటీఆర్. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా మీడియా సమక్షంలో పలుమార్లు ఒప్పుకున్నారు. కానీ, ఏసీబీ కేసుపై హైకోర్టును ఆశ్రయించి, తనకేం తెలియదని అంతా అధికారులేనంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో ఈడీ కూడా దూకుడుగా వ్యవహరించడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. ఈనెల 7న విచారణకు రావాలని ఈడీ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు పంపారు. వెళ్లాలా వద్దా? అనే అయోమయంలో ఉన్న కేటీఆర్, లాయర్లతో చర్చలు జరుపుతున్నారు.కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్ కంటే ముందే ఏ2, ఏ3 అయిన అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిని విచారించాలని ఈడీ అధికారులు నిర్ణయించారు. కానీ, అనూహ్యంగా వారిద్దరూ తమకు సమయం కావాలని కోరారు. అదికూడా కేటీఆర్‌ను విచారించే తేదీకి తర్వాతే వస్తామని చెప్పారు. దీంతో తనకంటే ముందే వారిద్దరు విచారణకు వెళ్తే ఉచ్చు బిగుసుకుంటుందనే కేటీఆర్ వారిని వెళ్లనివ్వలేదన్న చర్చ జరుగుతోంది. తాను హాజరయ్యాకే వారిద్దరూ ఈడీ ముందుకు వెళ్లేలా చేస్తే, కేసు నుంచి తప్పించుకునే ఛాన్స్ ఉంటుందనేది కేటీఆర్ ప్లాన్‌గా అనుకుంటున్నారు.ఎందుకంటే, తన కంటే ముందే ఏ2, ఏ3 వెళ్తే వారి స్టేట్మెంట్ రికార్డ్ చేస్తారు. దాని ప్రకారం ప్రశ్నలు ఉంటాయి. లేదంటే వ్యూహాత్మకంగా గుచ్చిగుచ్చి అడుగుతారు. అప్పుడు ఏం చెప్పినా ఉచ్చు బిగుసుకునే అవకాశం ఉంటుంది. అందుకే, బీఎల్ఎన్ రెడ్డిని, అరవింద్‌ను కేటీఆర్ ఇప్పుడు విచారణకు వెళ్లకుండా ఆపారని అంతా అనుకుంటున్నారు. అయితే, కేటీఆర్ నిర్ణయంతో బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్ అసంతృప్తిలో ఉన్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది.ఈడీ షెడ్యూల్ ప్రకారం ఇప్పుడు విచారణ జరగడం లేదు. కావాలని ఆలస్యం చేశారు. అదికూడా కేటీఆర్ విచారణ తర్వాతే వెళ్లేలా ప్లాన్ చేసుకున్నారు. దీనివల్ల కొత్త చిక్కులు వచ్చే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తోంది. ఈడీ అధికారులు నిఘా పెంచి విచారణ సమయంలో మరిన్ని చిక్కు ప్రశ్నలు వేసే అవకాశం ఉందంటున్నారు. బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్‌కు ఇది తలనొప్పి వ్యవహారమేనని అంచనా వేస్తున్నారు. మరోవైపు, లొట్టపీసు కేసు అంటూనే తెర వెనుక చేస్తున్న డ్రామాలు చూస్తుంటే, కేటీఆర్ భయం భయంగా ఉన్నట్టుగా అర్థం అవుతోందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

# ఉప్పల్.... ట్రాఫిక్ తిప్పల్...

హైదరాబాద్, జనవరి 3, ఉప్పల్ పట్టణంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవ ర్ బ్రిడ్జి) నిర్మాణ పనులను తిరిగి ఎప్పుడు ప్రారంభిస్తారోనని ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నా రు. కారిడార్ నిర్మాణ పనులపై నిర్లక్ష్యం ఎవరిదో ఏ మో కానీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వాహనాదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తు న్న ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు ప్రధాన రహదారి విస్తరణతో పాటు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రత్యేక నిధులు కేటాయించింది. ఇట్టి ని ర్మాణ పనులకు కేంద్ర మంత్రి నితిన్ గట్కరి రాష్ట్ర మంత్రులతో కలిసి భూమి పూజ చేసిన విషయం తె లిసిందే.ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి మేడిపల్లిలోని సి పిఆర్ఐ వరకు 6.5 కిలోమీటర్ల వరకు చేపట్టాల్సిన కారిడార్ నిర్మాణ పనుల ప్రారంభించారు. కొంతకా లం చకచకా పనులు ముందుకు సాగాయి. పిల్లర్స్ పూర్తి చేసి కొంత భాగం కొద్ది దూరం వరకు మా త్రమే స్లాబుల్ కూడా వేశారు. ఇంతలోనే ఏమైందో ఏమో కానీ మధ్యలోనే అర్ధాంతరంగా ఇట్టి పనులు నిలిచిపోయాయి. నిర్ణీత గడువులో పూర్తి కావలసిన కారిడార్ నిర్మాణ పనులు ఏళ్లు గడుస్తున్నా ముం దుకు సాగడం లేదు. దీంతో ట్రాఫిక్ సమస్య మరిం త తీవ్రమైందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నల్లచెరువు వరకు మ ధ్యలో తరచూ వాటర్ లేక డ్రైనేజీ పైప్లైన్ పనులు జ రుగుతుండడం, పగులుతుండడం వల్ల ట్రాఫిక్ సుడిగుండములో వాహనాదారులు ఇరుక్కొని తీవ్ర ఇ బ్బందులకు గురవుతున్నారు.జాతీయ రహదారు లు, జిహెచ్ఎంసి అధికారులు మౌనంగా ఉండడం తో ట్రాఫిక్ పోలీసులు ముందుగా స్పందిస్తున్నారు. విధుల్లో భాగంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ఈ స మస్యను శాశ్వతంగా పరిష్కరించలేకపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో, ఆదివారం సెలవు దినం రోజు న ట్రాఫిక్ సమస్యతో వాహనాదారులు పడుతున్న క ష్టాలు వర్ణనాతీతం. ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు అర్ధాంతరంగా నిలిచిపోయిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను నెల రోజుల్లోగా తి రిగి ప్రారంభించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ క్రమములో సమస్యను స్వయంగా తెలుసుకోవడానికి ఉ ప్పల్‌లో పర్యటించారు. ఈ విషయంలో అసెంబ్లీలో కూడా చర్చ జరిగింది. అయినా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనుల విషయములో జాప్యం జరుగుతోంది. అతిపెద్ద రైల్వే జంక్షన్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. డిసెంబర్ 28వ తేదీన ప్రారంభించాల్సి ఉండగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆకస్మిక మరణం పట్ల రైల్వే జంక్షన్ ప్రారంభోత్సవం వాయిదా పడింది. త్వరలో ప్రారంభోత్సవం కాను న్న నేపథ్యంలో అప్రోచ్ రోడ్లు ఎంతో అవసరం. ఉ ప్పల్ ప్రధాన రహదారితో పాటు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. వరంగల్ జాతీయ రహదారిలోని చెంగిచర్ల చౌరస్తా నుంచి ఇండియన్ గ్యాస్ చౌరస్తా మీదుగా మల్లాపూ ర్ ఎలిఫెంట్ బ్రిడ్జి వరకు రహదారి విస్తరణతో పాటు మరమ్మత్తులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ప లువురు అభిప్రాయపడుతున్నారు. రైల్వే జంక్షన్ ప్రారంభమైతే మరింత రద్దీ పెరిగే అవకాశం ఉం దని, ప్రజా ప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా కృషి చేయాలని ప్రజ లు కోరుతున్నారు. రహదారి విస్తరణ పనులతో పా టు మరమ్మత్తులను సైతం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సావిత్రీబాయి పూలే గారికి

## మాజీ మంత్రి నివాళులు

వనపర్తి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ నాయకులతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజములో ఆన్న మూఢ నమ్మకాలు,రుగ్మతలు,నిరక్షరాస్యతపట్ల అవగాహన కలిగి పట్టుదలతో చదివి భర్త జ్యోతిరావు పూలే సహకారముతో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహించి మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్ ,వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్ ,నందిమల్ల అశోక్ ,కురుమూర్తి యాదవ్ ,జత్రు నాయక్ , ప్రేమ్ నాథ్ రెడ్డి ,కౌన్సిలర్ కంచ రవి ,సూర్యవంశం గిరి ,చిట్యాల రాము , జోహెబ్ హుసేన్, మాజీ సర్పంచులు గౌడ నాయక్ జయరాములు నారాయణ నాయక్ ముద్దు సార్ నాయకురాలు సాయి లీల, కవిత లక్ష్మణ్ బాబు, శివ , అఖిల్ తోట శీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు మరో ౨౦౦ కొత్త పంచాయితీలు

హైదరాబాద్, జనవరి 3,కొత్తగా మరో 200 గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రభు త్వం ఆలోచన చేస్తోంది. శాసనసభ ఎన్నికలకు ముందు ఆయా ప్రజాప్రతినిధులు స్థానికంగా ఇ చ్చిన హామీ మేరకు ఇప్పుడు ఒత్తిడి పెరుగుతోంది. కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయాలని కోరు తూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిల నుంచి పం చాయతీరాజ్ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు. తండా లు, గూడెంలు, పెద్ద గ్రామాలకు అనుబంధంగా ఉన్న కొన్ని ఆవాసాలను కొత్తగా పంచాయతీలుగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. ఎన్నికల ప్రచార స మయంలో ఆయా స్థానిక ప్రజల కోరిక మేరకు త ప్పకుండా పంచాయతీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు పంచాయతీ సమరానికి సమయం దగ్గర పడడంతో కొత్త పంచాయతీల ఏర్పాటు అంశం తెరమీదకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే పం చాయతీరాజ్ చట్ట సవరణ చేసి పలు మార్పులు చేర్పులు చేసింది. కొన్నిచోట్ల పంచాయతీలను ము న్సిపాలిటీల్లో కలిపింది. మరికొన్ని మున్సిపాలిటీల ను నగర పాలక సంస్థలుగా మార్పు చేసింది. దీం తో పాటు చట్టంలో పలు నిబంధనలను కూడా స వరించింది.పంచాయతీల్లో రిజర్వేషన్లు, ఎన్నికలు తదితర అంశాలను ప్రభుత్వం కొలిక్కి తెస్తోంది. ఇదే సమయంలో కొత్త పంచాయతీలను కూడా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను పరిష్కరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీల సంఖ్య పెరిగితే అందుకు అనుగుణంగా కేంద్ర నిధులు పెరుగుతాయని భావిస్తున్నారు. కొత్త పం చాయతీల ఏర్పాటుకు ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత ప్రభుత్వం కొత్త గ్రామ పంచాయతీలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోన్న నేపథ్యంలో పాత పంచాయతీలతో పాటు కొత్తగా ఏర్పాటు అవుతున్న మరో 200 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించేలా అధికారులు యోచిస్తున్నారు. కొత్త పంచాయతీల్లో వార్డులు, ఓటర్ల జాబితా కూడా సిద్ధం చేస్తున్నారు. తాజాగా 200 పంచాయతీలను ఏర్పాటు చేస్తే మొత్తం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల సంఖ్య 13,191కు పెరుగుతుంది. కాగా కొత్త పంచాయతీల ఏర్పాటుపై ప్రభుత్వం అధికారికంగా నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది.కొత్తగా ఏర్పాటు చేయాలని కోరుతున్న గ్రామపంచాయతీల్లో అత్యధికంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు వంటి ఏజెన్సీ జిల్లాల్లోనే ఉన్నాయని సమాచారం. ఆయా జిల్లాల్లో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల నుంచి పంచాయతీ రాజ్ శాఖకు విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. కొత్త గ్రామ పంచాయతీలపై ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామని, ఎలాగైనా ఏర్పాటుచేసి తీరాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నారు. దీంతో అవసరమైన చోట్ల ఇప్పటికే ప్రతిపాదనలను తీసుకున్న పంచాయతీ రాజ్‌శాఖ పరిశీలన తర్వాత జనాభా దూరం తదితర పారామీటర్ల ఆధారంగా సుమారు 200 కొత్త పంచాయతీల ఏర్పాటు చేయాలనే ఆలోచనకు వచ్చింది. అయితే ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు తక్కువ జనాభా ఉండడంతో చాలా ప్రతిపాదనలను తిరస్కరించి, ఆయా ప్రజాప్రతినిధులకు ఇప్పటికే సమాచారాన్ని ప్రభుత్వం అందించింది.ఒక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలంటే కనీసం 350 మంది జనాభా ఉండానే నిబంధన కారణంగా ఇబ్బంది ఎదురవుతోంది. 350 జనాభా నిబంధన చాలా చోట్ల అడ్డంకిగా మారింది. ఈ కనీస జనాభా నిబంధనను మార్చయినా అన్నింటికీ ఒకే చెప్పాలని ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. తాము ప్రతిపాదించిన ఒక్క గ్రామాన్ని కూడా తొలగించవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాలు ఆయా గ్రామ పంచాయతీలకు దూరంగా ఉండడం వల్ల పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయి. అభివృద్ధి విషయంలో తమను నిర్లక్ష్యం చేస్తున్నారని గూడాలు, తండాల ప్రజలు ఆరోపిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన అభ్యర్థుల ముందు ఇదే డిమాండ్ పెట్టారు. తాము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని అభ్యర్థులు హామీ ఇచ్చారు. ఇప్పుడా హామీ నిలుపుకునే అవకాశం రావడంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టారు. ఎన్నికలకు ముందే పంచాయతీలను ఏర్పాటు చేస్తే పార్టీకి కూడా కలిసి వస్తుందని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. గూడేలు, తండాలు, అనుబంధ గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే అక్కడి ప్రజలకు దూరభారం కూడా తగ్గుతుంది. కేంద్ర, రాష్ట్రం నుంచి ప్రత్యేక నిధులు కూడా పెరిగి వల్ల అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

## భారత రాష్ట్రసమతి వర్సెస్ భారత జాతీయ కాంగ్రెస్....

# బస్తీ మే సవాల్...

హైదరాబాద్, జనవరి 3, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ గురువారం బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు సవాల్ విసిరారు. బీసీలపై కపటప్రేమను చూపుతున్న కవిత, ముందుగా తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు.

హైదరాబాద్ పీసీసీ కార్యాలయంలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా, వారికి న్యాయంగా అందాల్సిన నిధులను ఏ ఒక్క సంవత్సరంలో కూడా ఖర్చు చేయకుండా వారిని నిట్టనిలువునా ముంచిందని విమర్శించారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత బీసీలపై కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం వారిపై మొసలికన్నీరు కారుస్తోందన్నారు.బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదన్న మహేష్ గౌడ్, అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకొచ్చారన్నారని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసి వారి గొంతు కోసింది బీఆర్ఎస్ అన్నారు. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న ఎమ్మెల్సీ కవిత దాన్ని పోగొట్టుకోవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడంతో ఎటూ పాలుపోని ఆమె, రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇప్పుడు బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని సీరియస్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతను ఏర్పాటు చేయడం సాధ్యపడుతుందా..? మీ ప్రభుత్వ హయాంలో మంత్రులుగా బీసీలకు ఎంత ప్రాధాన్యతిచ్చారో బహిరంగ రహస్యమేనని విమర్శించారు మహేష్ గౌడ్. మీ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కిన మీరు, ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. బీసీల పేరుతో ధర్నా చేయాలని నిర్ణయించిన మీకు టీపీసీసీ అధ్యక్షులుగా కొన్ని ప్రశ్నలను సంధిస్తున్నానని, మీరు వీటికి సరైన సమాధానం కవిత చెప్పాలన్నారు.

ప్రశ్నలు ఇవే..

? కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లను 23 శాతం నుండి 42 శాతానికి పెంచడం కోసం చర్యలు తీసుకొని, అందులో భాగంగా సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నాం

? బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ద్వారా పంచాయతీలు, మున్సిపాల్టీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు ప్రాతినిథ్యం లభించే అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా..?

? స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు చర్యలు చేపడుతున్నందుకు ధర్నా చేస్తున్నారా..?

? స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ధారించడానికి గాను ప్రజా ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో కమిటీని నియమించినందుకు ధర్నా చేస్తున్నారా..?

? జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగేందుకు రాష్ట్రంలో కులగణన చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా..?

? గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమ బడ్జెట్ను 2971.32 కోట్ల రూపాయలకు పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..?

? కాంగ్రెస్ ప్రభుత్వం గీతన్నల ఆవేదనను గుర్తించి తాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..?

? గీతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు ధర్నా చేస్తున్నారా..?

? బీసీ సామాజిక వర్గానికి సంబంధించి 10 సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..?

? ఎమ్బీసీ కార్పొరేషన్కు రూ.400 కోట్లు కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?

? మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లోని వివిధ విభాగాల్లో 5136 మంది ఉద్యోగులను నూతనంగా నియమించినందుకు ధర్నా చేస్తున్నారా..?

? బీసీ హాస్టళ్లకు పక్కా భవనాల నిర్మాణాల్లో భాగంగా ఇప్పటికే 20 నిర్మాణాలకు కోసం 100 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?

? గురుకులాల్లో డైట్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతానికి పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..?

? 28 యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ నూతనంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నందుకు ధర్నా చేస్తున్నారా..?

? బీసీ కార్పొరేషన్ కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 73 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటుందని, ఓర్వలేని రాజకీయాలు వద్దన్నారు. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. బీసీల కోసం మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరమని మహేష్ గౌడ్ అన్నారు. మరి కవిత వీటికి ఏం సమాధానం ఇస్తారో వేచిచూడాలి.

# రేపటి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం

**విజయవాడలో లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి లోకేష్**

**రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రులు, ఎమ్మెల్యేలు.**

**ప్రైవేటుకు ధీటుగా నాణ్యమైన విద్యకు మంత్రి లోకేష్ చర్యలు**

అమరావతి: రాష్ట్రంలో గత అయిదేళ్ల అస్తవ్యస్త పాలనలో దెబ్బతిన్న ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి లోకేష్ లాంఛనంగా ప్రారంభిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 398 సమీపంలోని పాఠశాలలకు అనుసంధానమై ఉన్నాయి. అక్కడ భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలకు కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు. వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చుచేయనున్నారు. మంత్రి లోకేష్ ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దేందుకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి.

# గంగుల కోట బద్దలు కొట్టాల్సిందే...

కరీంనగర్, జనవరి 3, కరీంనగర్ ప్రాంతంలో రాజకీయ చైతన్యం ఎక్కువ. ఇక్కడ ప్రతిసారి రాజకీయాలు హాట్‌హాట్‌గా ఉంటాయి. ప్రస్తుతం ఎలాంటి ఎన్నికలు లేకున్నా అక్కడ రాజకీయాలు హాట్‌హాట్‌గా మారిపోయాయి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పాగా వేసేందుకు మంత్రి పొన్నం, మాజీ మంత్రి గంగుల తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ముఖ్యంగా ఈ ఇద్దరు నేతలు కరీంనగర్ ఎన్నికల్లో గతంలో ముఖాముఖి తలపడ్డారు. ఇప్పుడు కరీంనగర్ సిటీ కాంగ్రెస్‌కి మంత్రి పొన్నం ప్రభాకర్ పెద్దదిక్కుగా ఉంటే.. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చక్రం తిప్పుతున్నారు.2023 ఎన్నికలలో కొన్ని సమీకరణాల కారణంగా కరీంనగర్ నుంచి కాకుండా హుస్నాబాద్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు పొన్నం. దానిపై గంగులు కమలాకర్ తనకి భయపడే పొన్నం వేరే ప్రాంతంలో పోటీ చేశారని పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా ఇటీవల అసెంబ్లీ లో కూడా పొన్నం ప్రభాకర్ పై పరోక్షంగా విమర్శలు చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడ అసెంబ్లీ లో ధీటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ విమర్శలు, ప్రతి విమర్శలు అసెంబ్లీకి పరిమితం కాకుండా కరీంనగర్ చుట్టూ కూడా తిరుగుతున్నాయి. రానున్న మున్సిపాల్ కార్పొరేషన్ ఎన్నికలు వీరిద్దరికి కీలకంగా మారాయి.కరీంనగర్‌లో బీఆర్ఎస్ కంచుకోటను బద్దలు కొడతానని గతంలోనే పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. గత రెండు ఎన్నికలలో కరీంనగర్ కార్పొరేషన్‌లో బీఅర్ఎస్ హవానే కొనసాగింది. ఆ రెండు ఎన్నికలలో కాంగ్రెస్ గట్టి పోటీ కూడా ఇవ్వలేక పోయింది. కరీంనగర్‌ను వరుసగా నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచిన గంగుల కమలాకర్ కార్పొరేషన్‌లో కూడా తన పట్టు నిలుపుకుంటూనే వచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండడం, పొన్నం మంత్రిగా వ్యవహరిస్తుండడంతో పట్టు సాధించేందుకు ఇదే సరియైన సమయం అని కాంగ్రెస్ భావిస్తుంది. పలువురు బీఅర్ఎస్ కార్పోరేటర్లు కూడా ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.మరోవైపు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో మూడవ సారి కూడా గులాబీ జెండా ఎగురవేసేందుకు గంగుల కమలాకర్ వ్యూహాలకు పదును పెడుతూ కార్పొరేటర్లు చేజారి పోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గతంలో చేసిన స్మార్ట్ సిటి పనులు ఇతర కార్యక్రమాలు తమని గట్టేక్కిస్తాయని గంగుల ధీమాగా కనిపిస్తున్నారు . ఎన్నికలకి ఇంకా సమయం ఉన్నప్పటికి ఇద్దరు నేతలూ ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టకుండా జాగ్రత్తలు పడుతున్నారు.పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికి కరీంనగర్‌పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. కరీంనగర్‌లో ఏ చిన్నపాటి కార్యక్రమం జరిగినా పాల్గొంటున్నారు. గతంలో బీఅర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. స్మార్ట్ సిటీ పనులలో కూడా అక్రమాలు జరిగాయని ఇప్పటికే విచారణకి ఆదేశించారు. మొత్తానికి ఈ ఇద్దరూ నేతలు కూడా ఏ అవకాశం వచ్చిన పరస్పర విమర్శలతో రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. చేరికలపై దృష్టి పెడుతున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను ఇప్పటి నుంచే సవాల్‌గా తీసుకుని పార్టీ బలోపేతంపై స్పెషల్ ఫోకస్ పెడుతుండటంతో రెండు పార్టీల శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది.

## రైతు కూలీల సాయంపై తర్జన భర్జనలు

వరంగల్, జనవరి 3,భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి 12వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని..ఎన్నికలప్పుడు హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. అధికారంలోకి వచ్చి ఏడాది అయిపోయింది.

రేవంత్ ప్రభుత్వం రెండో ఏడాదిలోకి అడుగుపెట్టింది. దీంతో సంక్రాంతి కానుకగా రైతుభరోసా ఇంప్లిమెంట్ చేయాలని భావిస్తున్నారుఅదే సమయంలో భూమి లేని రైతు కూలీలకు ఆర్థిక సాయం అమలుపై రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఒక్క ఎకరా కూడా వ్యవసాయ భూమి లేకుండా, కూలి పనులు చేసుకొని జీవిస్తున్న అత్యంత నిరుపేదలకు ఆర్థిక సాయం చేసే పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీల్లో అర్హులను గుర్తించడం కష్టతరంగా మారిందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.ఇంటింటి సర్వే లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం కోటి 16లక్షల కుటుంబాలు ఉన్నాయి. దీంట్లో పట్టాదారు పాసు పుస్తకాలున్న రైతులు 70 లక్షలని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. మిగిలిన 46 లక్షల కుటుంబాలకు భూమి లేదు. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది.తెలంగాణలో మొత్తం 53 లక్షల మందికి ఉపాధి హామీ గుర్తింపు కార్డులున్నా, వారిలో 32 లక్షల మంది మాత్రమే రోజూ కూలీ పనులకు వెళ్తున్నట్లు కార్డులు చలామణిలో ఉన్నాయి. ఈ కార్డుదారుల్లో భూమి లేని వారు దాదాపు 21 లక్షల నుంచి 23 లక్షల వరకు ఉండొచ్చని ప్రభుత్వం ప్రాథమిక అంచనాకు వచ్చింది. కానీ వీరిని మాత్రమే 12వేల రూపాయల ఆర్థిక సాయానికి అర్హులుగా గుర్తిస్తే..మిగతా వారి నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఆందోళన ప్రభుత్వ వర్గాల్లో కనిపిస్తోంది.రైతు కూలీలకు సాయంపై ఏ ప్రాతిపదికన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేయాలన్న దానిపై ప్రభుత్వం దగ్గర ఇంకా క్లారిటీ లేదని తెలుస్తోంది. కొంతమంది ఉపాధి హామీ కూలీలను మాత్రమే రైతు కూలీలని అర్హులుగా గుర్తించి, మిగతా వారిని తప్పిస్తే వారిలో వ్యతిరేకత వస్తుందని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు. దాని ప్రభావం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని అంచనా వేస్తున్నారట.ఒకవేళ ఏ షరతు లేకుండా ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలుగా ఉన్న 46 లక్షల మందికి ఏడాదికి 12 వేల చొప్పున చెల్లిస్తే 5వేల 2వందల కోట్లు అవసరం అవుతాయి. అంటే మొదటి విడతలో 6వేల చొప్పున చెల్లించినా 2వేల 600 కోట్లు కావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులను చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదంటున్నారు అధికారులు.అలా కాదని ఉపాధి హామీ పనులకు వెళ్తున్న 23 లక్షల మందికి 12వేల చొప్పున చెల్లిస్తే 2వేల 7వందల కోట్ల రూపాయలు కావాల్సి ఉంటుంది. అంటే మొదటి విడతలో 6వేలు చెల్లిస్తే 1350 కోట్లు అవసరం. కాబట్టి ఆర్థిక భారాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ పనులకు వెళ్తున్న వారికి మాత్రమే 12వేల సాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు పంటలు పండించే రైతులతో పాటు, పది ఎకరాలలోపు భూములకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వాలనే యోచనలో ఉంది రేవంత్ సర్కార్.

అయితే రైతు భరోసా, రైతు కూలీలకు సాయంపై కోత పెడితే పబ్లిక్ రెస్పాన్స్ ఎలా ఉంటుందోనని టెన్షన్ పడుతోంది ప్రభుత్వం. ఇప్పటికే రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రతిపక్షం విమర్శిస్తోంది. ఇది కోతల ప్రభుత్వమని ఇప్పటికే అపోజిషన్ అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా, రైతు కూలీలకు సాయంపై కసరత్తు చేయడంలో బిజీగా ఉందట తెలంగాణ ప్రభుత్వం. చూడాలి మరి ప్రభుత్వం గైడ్‌లైన్స్ రిలీజ్ చేసిన తర్వాత పబ్లిక్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో.

## నాలుగు జిల్లాల్లో భూములు బంగారం

రంగారెడ్డి, జనవరి 3, రీజనల్ రింగ్ రోడ్డుతో హైదరాబాద్ అభివృద్ధి వేరే లెవల్‌కు వెళ్తోందనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా నగరం చుట్టుపక్కల 4 జిల్లాల్లో అభివృద్ధి వేగంగా జరగనుంది.

దేశానికి స్వాతంత్ర్యం రాకముందే హైదరాబాద్ సంస్థానం చాలా రిచ్.

స్వాతంత్ర్యం వచ్చాక.. భాగ్యనగరంలో వేలాది ఎకరాల ప్రభుత్వ ఆస్తులు ఉండేవి. అప్పటికే దేశంలో ఎక్కడా లేనివిధంగా కట్టడాలు, నిర్మాణాలు హైదరా బాద్‌లో వెలిశాయి. ఆ తర్వాత కాలక్రమేనా పరిశ్రమల అభివృద్ధి, ఫార్మా రంగం అభివృద్ధి హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చింది. సైబర్ టవర్స్ నిర్మాణం, ఐటీ ఎగుమతులు హైదరాబాద్ అభివృద్ధి బంగారు బాటలు వేశాయి.ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకున్నాయి. తద్వారా నగర అభివృద్ధితో పాటు.. భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా హైదరాబాద్ ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో.. నగర రూపురేఖలు మారిపోయాయి. గతంలో ఉన్న నగరం కంటే.. దాదాపు 10 నుంచి 15 కిలోమీటర్ల మేర అభివృద్ధి చెందింది.తాజాగా.. రీజనల్ రింగ్ రోడ్డుతో హైదరాబాద్ అభివృద్ధిని ఎవరూ ఆపలేని విధంగా తయారైంది. ముఖ్యంగా రియల్ రంగంలో దేశంలోని ప్రధాన నగరాలతో పోలిస్తే.. హైదరాబాద్ భూములకు ఎక్కువ డిమాండ్ పెరిగింది. ఇతర రాష్ట్రాల వారు కూడా హైదరాబాద్ పరిసరాల్లో భూములు కొనుగోలు చేయాలని ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా ఇటీవల రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణమయ్యే 4 నాలుగు జిల్లాల్లో భూములు కొనుగోలు చేయడానికి ముందుకొస్తున్నారు.రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనులు మొత్తం ఐదు ప్యాకేజీల్లో చేపడుతున్నారు.

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా దీన్ని నిర్మించనున్నారు. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు తోపాటు.. జాతీయ రహదారులు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మార్గాలను దృష్టిలో పెట్టుకుని ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 11 ఇంటర్‌ఛేంజ్‌లతో పాటు టోల్‌ప్లాజాలు, రెస్ట్‌రూంలు, సర్వీసు రోడ్లు, బస్‌బేలు, ట్రక్ బేలు నిర్మించనున్నారు. ప్రస్తుతం నాలుగు వరుసలుగా నిర్మిస్తున్నా.. భవిష్యత్తులో ఆరు, ఎనిమిది వరుసలుగా పెంచుకునే అవకాశం ఉంది.దీంతో ఇప్పుడైతే.. ఈ 4 జిల్లాల పరిధిలో భూముల ధరలు బంగారంతో పోటీ పడుతున్నాయి. ఉత్తరభాగంలో నిర్మించే నాలుగు వరుసల రహదారికి 11 జాతీయ, రాష్ట్ర రహదారులు అనుసంధానం కానున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేగా వ్యవహరించే ఈ రహదారికి అనుసంధానంగా ఉండే మార్గాల ద్వారా.. హైదరాబాద్ నగరంతో పాటు నగర శివారులోకి కూడా రాకుండానే నేరుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణం చేయవచ్చు. అందుకే ఈ జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటు, నివాస సముదాయాల కోసం భూముల కోసం ఎక్కుమంది అన్వేషిస్తున్నారు.రిజనల్ రింగ్ రోడ్డు వినియోగంలోకి వస్తే.. వివిధ జిల్లా కేంద్రాలకు కూడా నేరుగా వెళ్లవచ్చు. అంతర్రాష్ట్ర వాహనాలకు దూరం తగ్గనుంది. ఫలితంగా హైదరాబాద్ ప్రాంత పరిధిలో వీటి తాకిడి తగ్గే అవకాశాలున్నాయి. కనెక్టివిటీ పెరగడంతో ఎకనామిక్ కారిడార్‌గా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనుంది. ఈ రహదారితో అనుసంధానమయ్యే జిల్లాల్లోనూ వ్యాపారరంగం మరింత వృద్ధి చెందనుంది. ఇంటర్‌ఛేంజ్‌ల వద్ద వివిధ ఆకృతుల్లో రోడ్లను నిర్మించనుండడంతో ఈ ప్రాంత రూపురేఖలు కూడా పూర్తిగా మారిపోనున్నాయి.

## బాల అకాడమీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

నంద్యాల స్థానిక నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత విచ్చేసి మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి, భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి మరియు కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే 1831 వ సంవత్సరం జనవరి 3 వ తేదీన జన్మించింది ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించి నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత మరియు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ

### -నేడు ఆయన జయంతి మరియు ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం




ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ... ఆయన ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరానికి 20 మైళ్ళ దూరంలోనున్న మారుమూలలో నున్నటువంటి రాన క్రూవె గ్రామంలో మౌనిక్ సైమన్ దంపతులకు జనవరి 4, 1809లో జన్మించారు. దారిద్ర్య రేఖకు మైళ్ళ దూరంలోనున్న నిరుపేద కుటుంబం, మౌనిక్ సైమన్ దంపతులకు ముగ్గురు సంతానంలో చివరి వాడే లూయిస్ బ్రెయిలీ. మౌనిక్ సైమన్ దంపతులు వృత్తిరీత్యా చర్మకారులు. లెదర్ ఉపయోగించి జీన్లు, రకాల సామాగ్రి తయారుచేసి చుట్టుపక్క ఊళ్లల్లో అమ్ముకుంటూ పోషణ సాగించేవారు. లూయిస్ బ్రెయిలీ చాలా చురుకైనవాడు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే వాళ్ళ అన్న పుస్తకాలు చదివేవాడు. తన తండ్రితో ఒక రోజు గుర్రపు జీన్లు తయారుచేసుకునే వాళ్ళ షాపుకు వెళ్ళాడు. అక్కడున్న పదునైన చువ్వ, కత్తులతో తండ్రిని అనుకరిస్తున్నాడు. తండ్రి కూడా పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఈసారి మాత్రం పదునైన కత్తి నాన్నను అనుకరిస్తూ ఉన్న క్రమంలోనే ఎగిరి వచ్చి ఒక కంటిలో గుచ్చుకుంది. స్థానిక హాస్పిటల్‌లో వైద్యునికి తల్లిదండ్రులు చూపించారు. బీదరికం కారణంగా మంచి వైద్యం అందించ లేకపోవడంతో కంటిచూపు మొత్తం పోయింది. మొదట ప్రమాదానికి గురైన కన్ను కొంత కాలానికే ఇన్‌ఫెక్షన్ అయి రెండవ కంటిచూపు తన 5వ ఏట పూర్తిగా కోల్పోయి అంధత్వానికి దారితీసింది. అందరిలాగానే తన కొడుకు చదువుకోవాలనే ఆశయంతో మౌనిక్ సైమన్ దంపతులు లూయిస్ బ్రెయిలిని అక్క అన్నతో పాటుగా వారి గ్రామంలో నున్న పాఠశాలకు పంపించారు. ఆ పాఠశాలలో బ్రెయిలీ కనబరిచిన అద్భుత ప్రతిభను గమనించిన తన తండ్రి చెక్కపై మేకుల అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి గురైయ్యేవారు.

ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీన్ హావే చేత ప్రారంభం అయిన అంధుల పాఠశాలలో పుస్తకాలు అన్నీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి అంధులు తడిమడం ద్వారా గుర్తుపట్టేట్లు చేసి విద్యాబోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం సాధ్యపడేది కాదు. దీనితో సంతృప్తి చెందనటువంటి లూయిస్ బ్రెయిలి 1821లో చార్లెస్ బార్ బెరియన్ అను సైన్యాధికారి రూపొందించినటువంటి పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవాడు. బార్ బెరియన్ పాఠశాలలో చేరి 12 చుక్కల లిపితో కొంత కాలం చదువుకొనసాగింది. దానితో సంతృప్తి చెందకుండా దానిపై అనేక పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి బ్రెయిలి పేరు మీదగానే నామకరణం చేయడం మూలంగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది.

లూయిస్ బ్రెయిలీ మేధాశక్తికి బహుమతిగా నేషనల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ నందు ప్రొఫెసర్ పోస్టుకు 1833లో ఎంపికయ్యారు. లూయిస్ బ్రెయిలి విద్యార్థులకు హిస్టరి, ఆల్‌జిబ్రా, చరిత్ర పాఠ్యాంశాలు బోధించేవారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమిస్తూ 1839లో సున్నితమైన సులభతరమైన డెకాపాయింట్ అను కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి పరిచాడు. లూయిస్ మంచి సంగీత విధ్వాంసుడు. ఇతను 1834 - 1839 వరకు ఫ్రాన్స్ దేశంలోనున్న చర్చిల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చేవాడు. వాలంటీన్ హాలే చనిపోయిన తర్వాత అనంతరం వచ్చిన అంధుల పాఠశాల ప్రిన్సిపల్‌గా వచ్చినటువంటి డాక్టర్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, లూయి?సను చరిత్ర పుస్తకాన్ని మొత్తం బ్రెయిలి లిపిలోకి అనువాదం చేసినందుకు తన ఉద్యోగం నుంచి తీసేసాడు.లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించబడిందంటేనే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది. బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన తర్వాత ఆయన గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ విద్యా సంస్థలకు, పట్టణాలకు పేర్లను పెట్టుకుంటున్నాయి. మన దేశంలో రెండు రూపాయల కాయిన్‌ను, యుఎ?సఎ ఒక డాలరును, ఫ్రాన్స్, జర్మనీ ప్రపంచ వ్యాపితంగా చెల్లుబాటయ్యే పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా చిన్ననాటి నుంచి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న లూయి?సను ట్యుబరిక్యులోస్ అను మహమ్మారి వ్యాధి పట్టిపీడించడంతో 1852లో తన సొంత గ్రామం అయిన క్రూవెలో ప్రాణాలు విడిచాడు. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన రెండు సంవత్సరాల అనంతరం లిపి ప్రాచుర్యంలోకి వచ్చింది. యూరోప్‌లో 1873 అనంతరం లిపి విస్తరించింది

## ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆపరేషన్ స్మైల్ ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ సాధిక్ హుస్సేన్





ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.. ఆపరేషన్ స్మైల్-కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమీపంలో గల ఐకె రెడ్డి చౌరస్తాలో మెకానిక్ దుకాణంలో సోదాలు నిర్వహించగా,ఇద్దరు మైనర్లు చట్ట విరుద్ధంగా పనిచేస్తున్నట్లు గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని తెలిపారు.మైనర్లను పనిలో ఉంచుకున్న యజమాని అజీజ్ పై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.చట్ట విరుద్ధంగా మైనర్లు పనిలో ఉంచుకుంటే యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారులు ఎస్ నరేందర్,సగ్గంరాజు, హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ జమీర్, కానిస్టేబుల్ లు ముత్యం,నరేష్, వజ్రమ్మ,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ట్యాంకర్ బోల్తా అధికారుల అప్రమత్తం

చెన్నై ప్రమాదకర గ్యాస్ ట్యాంకర్ బోల్తా పడిన ఘటన తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తురు శివారులో చోటుచేసుకుంది. అవినాశి లోని ఫ్లై ఓవర్‌పై ఓ గ్యాస్ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. అయితే, ఈ ప్రమాదంలో ట్యాంకర్‌కు డ్యామేజ్ అవ్వడంతో లిక్విడ్ గ్యాస్ వేగంగా లీక్ అవుతోంది. అయితే, భారీ పేలుడు సంభవించే అవకాశం ఉండటంతో అప్రమత్తమైన పోలీసులు ఫ్లై ఓవర్ చుట్టుపక్కల ప్రాంతాల వారికి అక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నారు.

# సినిమా



## 'జరగండి' సాంగ్ వర్క్ అయిపోలేదట



రామ్ చరణ్ కొత్త చిత్రం 'గేమ్ చేంజర్' ఇంకో వారం రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రకరకాల కారణాల వల్ల ఈ సినిమా విడుదల బాగా ఆలస్యమైంది. గత ఏడాది దసరా టైంకే రిలీజ్ చేయాలనుకుని.. అంతకు ఆరు నెలల ముందే ప్రమోషనల్ కంటెంట్ ఇవ్వడం మొదలుపెట్టారు. అందులో భాగంగా రిలీజ్ చేసిన తొలి పాట.. జరగండి జరగండి. శంకర్ మార్కు భారీ విజువల్స్.. తమన్ మార్కు బీట్‌తో ఈ పాట బాగానే ఆకట్టుకుంది. ఐతే ఒకసారి ఆడియో సాంగ్ రిలీజ్ చేశారంటే.. ఇక అదే ట్రాక్ సినిమాలోనూ పెట్టేస్తారు. మధ్యలో మార్పులు చేర్పులంటూ ఏమీ ఉండవు. కానీ ఈ పాటకు మాత్రం తమన్ మళ్లీ వర్క్ చేశాడట. ఆడియోలో విన్నదానికంటే స్క్రీన్ మీద ఇంకా బెటర్‌గా ఉండేలా అడిషన్స్ చేశారట. ఇలా ఎప్పుడో కానీ జరగదు. కానీ 'జరగండి' పాట ఫైనల్ విజువల్స్ చూశాక తాను ఆ పాటను అలా వదిలేయలేకపోయానని అంటున్నాడు సంగీత దర్శకుడు తమన్. 'గేమ్ చేంజర్'కు సంబంధించి జరిగిన ఒక ట్విట్టర్ స్పేస్‌లో పాల్గొన్న తమన్.. ఈ ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. ఇటీవలే సీజీతో పాటు అన్ని హంగులూ పూర్తయిన 'జరగండి' పాట విజువల్స్‌ను తనకు శంకర్ పంపించాడని.. అది చూసి తన కళ్లను తానే నమ్మలేకపోయానని తమన్ చెప్పాడు. ఈ సాంగ్ నమ్మశక్యం కాని విధంగా, విజువల్ ఫీస్ట్‌గా ఉంటుందని అతను తెలిపాడు. ఈ విజువల్స్ చూశాక పాటను ఇంతకుముందు ఉన్నట్లే వదిలేయడానికి తనకు మనసు ఒప్పలేదని.. దీంతో డ్రమ్మర్ శివమణితో పాటు మ్యూజిషియన్లను.. అలాగే సింగర్స్‌ను మళ్లీ పిలిపించి.. కొన్ని ఆకర్షణలు జోడించామని.. కాబట్టి రేప్పొద్దున థియేటర్లలో ఈ సాంగ్ మామూలుగా ఉండదని.. ఎవ్వరూ సీట్లలో కూర్చోరని తమన్ ఎలివేషన్ ఇచ్చాడు. ఇక సినిమాలో మొత్తం ఆరు పాటలు ఉంటాయని చెప్పిన తమన్.. త్వరలోనే హీరో మీద వచ్చే ఒక ఇంటెన్స్ సాంగ్ రిలీజ్ చేయబోతున్నట్లు వెల్లడించాడు. పాటలన్నీ విజువల్‌గా కూడా అద్భుతంగా ఉంటాయని అతను హామీ ఇచ్చాడు.

## మొదటి పరీక్ష గెలిచిన శంకర్



గత ఏడాది భారతీయుడు 2 రిలీజైనప్పుడు దర్శకుడు శంకర్ కెరీర్ లోనే మొదటిసారి విపరీతమైన ట్రోలింగ్ కు గురయ్యారు. ఐ, స్నేహితుడు లాంటి ఫ్లాపులు వచ్చినప్పుడు కూడా విమర్శలు తక్కువే కానీ టెక్నీషియన్ గా ఆయన అపారమైన మేధాశక్తి అంటే అందరికీ గౌరవమే. నిన్న రాజమౌళి మాటల్లో బయట పడింది ఇదే. కానీ 1996లో వచ్చిన బ్లాక్ బస్టర్ కి సీక్వెల్ తీయాలనే తొందరపాటులో కథా కథనాలు సరిగా కుదిరాయో లేదో చూసుకోకుండా వందల కోట్లు ఖర్చు పెట్టేయడం వల్ల దారుణమైన ఫలితం దక్కింది. దాని ప్రభావం గేమ్ ఛేంజర్ మీద ఎక్కడ పడుతుందోనని ఫ్యాన్స్ టెన్షన్ పడిన మాట వాస్తవం. కానీ ఇప్పుడా ఆందోళన అక్కర్లేదు. నిన్న ట్రైలర్ చూశాక సందేహాలు తీరిపోయాయి. మరీ బాహుబలి రేంజ్ లో ఎక్స్ ట్రాడినరి అనలేం కానీ ఒక కమర్షియల్ పొలిటికల్ థ్రిల్లర్ నుంచి ఏమేం ఆశిస్తామో అవన్నీ శంకర్ పర్ఫెక్ట్ గా బ్యాలన్స్ చేసినట్టు అర్థమయ్యింది. కోలీవుడ్ మీడియాలోనూ గేమ్ ఛేంజర్ పట్ల పాజిటివ్ రెస్పాన్స్ కనిపించడం విశేషం. ఒకే ఒక్కడు, జెంటిల్ మెన్ నాటి శంకర్ గుర్తుకు వచ్చారని ప్రశంసల వర్షం కురిపించారు. ఆర్ఆర్ఆర్ హీరోగా రామ్ చరణ్ కు తమిళనాడులో మంచి గుర్తింపు ఉంది. ఇప్పుడీ గేమ్ ఛేంజర్ కంటెంట్ కనక క్లిక్ అయితే అక్కడ మార్కెట్ పెంచుకోవడానికి ఉపయోగపడుతుంది. అసలు భారతీయుడు 3కి బజ్ రావాలన్నా, బిజినెస్ జరగాలన్నా గేమ్ ఛేంజర్ బ్రహ్మాండంగా ఆడి తీరాలి. శంకర్ మాటల్లో ఆ నమ్మకం కనిపిస్తోంది.

## విశాల్ సినిమాకు మోక్షం



ఏదో క్యాస్టింగ్ పెద్దగా లేని సినిమా ల్యాబ్ లో మగ్గుతుందంటే సహజం అనుకోవచ్చు. కానీ పేరున్న హీరో, ఇమేజ్ ఉన్న డైరెక్టర్ కాంబోలో మూవీ ఏకంగా దశాబ్దం పైగా థియేటర్లకు రాకుండా ఆగిపోయిందంటే వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. 2012లో విశాల్ తో దర్శకుడు సుందర్ సి 'మదగజరాజా' తీశారు. ఏడాదికే షూటింగ్ పూర్తయ్యింది. బిచ్చగాడు ఫేమ్ విజయ్ ఆంటోనీ సంగీతం సమకూర్చాడు. కానీ ఏవేవో కారణాల వల్ల ప్రింట్లు బయటికి రాలేదు. నిర్మాతలు ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. విశాల్ మార్కెట్ బాగా ఉన్నప్పుడు ఇలా జరగడం అభిమానులను కలవరపరిచింది. సరే అందరూ దాన్ని మర్చిపోయారనుకుంటే ఇన్ని సంవత్సరాల తర్వాత మదగజరాజకు మోక్షం దక్కింది. జనవరి 12 విడుదల చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అజిత్ విడాముయార్చి వాయిదా వేసుకోవడంతో ఒక్కసారిగా తమిళ నిర్మాతలు పొంగల్ సీజన్ ని క్యాష్ చేసుకునేందుకు ఎగబడుతున్నారు. సుమారు డజను సినిమాలు బరిలో దిగేందుకు రెడీ అవుతున్నాయి. మదగజరాజకు కొన్ని సానుకూలంశాలు ఉన్నాయి. వరలక్ష్మి శరత్ కుమార్, అంజలి హీరోయిన్లు. మెయిన్ కమెడియన్ గా సంతానం నటించాడు. బాక్ అరణ్మయి 4తో తిరిగి ఫామ్ లోకి వచ్చిన సుందర్ బ్రాండ్ బిజినెస్ పరంగా ఉపయోగపడుతుంది. తెలుగులోనూ గతంలో ఇలా ఆలస్యమైన ప్రాజెక్టులు ఉన్నాయి కానీ మరీ ఇంత గ్యాప్ తో వచ్చినవి అయితే తక్కువ. మదగజరాజని డబ్బింగ్ చేసే అవకాశాలు దాదాపు లేనట్టే. గేమ్ ఛేంజర్, డాకు మహారాజ, సంక్రాంతికి వస్తున్నాంని తట్టుకుని నిలబడటం కష్టం.

## ఉర్రూతలూగిస్తున్న 'దబిడి దిబిడి'



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన సినిమా విడుదలవుతుందంటే తెలుగునాట ఉండే సందడే వేరు. ఈ సంక్రాంతికి ఆయన 'డాకు మహారాజ్' చిత్రంతో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటివరకు రెండు పాటలు విడుదల కాగా, రెండింటికీ మంచి స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడవ గీతం విడుదలైంది. 'డాకు మహారాజ్' చిత్రం నుంచి అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న మూడవ గీతం 'దబిడి దిబిడి'ని తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. విడుదలైన కొద్ది నిమిషాల్లోనే ఈ పాట సామాజిక మాధ్యమాల్లో ఒక ఊపు ఊపుతోంది. నందమూరి బాలకృష్ణ అంటే డైలాగ్ లకు పెట్టింది పేరు. అలాంటి బాలకృష్ణ చిత్రాలలోని అత్యంత ప్రజాదరణ పొందిన డైలాగ్ లతో రూపుదిద్దుకున్న 'దబిడి దిబిడి' గీతం అభిమానులకు నిజమైన విందును అందిస్తోంది. ఈ మాస్ నృత్య గీతాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించారు. ఈ పాటలో బాలకృష్ణతో కలిసి ఊర్వశి రౌతేలా కాలు కదిపారు. తమ అసాధారణ ఎనర్జీతో, అదిరిపోయే స్టెప్పులతో మాస్ ప్రేక్షకులు మెచ్చేలా పాటను మలిచారు. నందమూరి బాలకృష్ణ సినిమా అంటే తమన్ ఏ స్థాయిలో సంగీతం అందిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీరి కలయికలో వచ్చే ప్రతి పాట ప్రేక్షకులని రంజింపచేస్తుంది. ఇప్పుడు 'దబిడి దిబిడి' కోసం తమన్ మరోసారి అద్భుతమైన సంగీతాన్ని అందించారు. వాగ్దేవి తన శక్తివంతమైన గాత్రంతో పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. ఇక ప్రతిభావంతులైన గీత రచయిత కాసర్ల శ్యామ్ సాహిత్యం గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాలి. సంగీతానికి తగ్గట్టుగా డైలాగ్ లతో అద్భుతమైన సాహిత్యం అందించారు. సంగీతం, సాహిత్యం చక్కగా కుదిరి.. ఇది గొప్ప నృత్య గీతంగా మారింది. విజయ్ కార్తీక్ కన్నన్ అద్భుతమైన విజువల్స్, శేఖర్ వీజే అదిరిపోయే కొరియోగ్రఫీ ఈ పాటను నిజమైన మాస్ ట్రీట్ లా మార్చాయి.

## సినీ నటి హేమకు ఊరట



గతేడాది టాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన బెంగుళూరు రేవ్ పార్టీ కేసులో సినీ నటి హేమకు ఊరట లభించింది. ఈ కేసులో నటి హేమతో పాటు మరికొంత మంది డ్రగ్స్ తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొన్న విషయం విదితమే. ఇందులో బెంగళూరు పోలీసులు నటి హేమతో పాటు మొత్తం 88 మందిని నిందితులుగా చేరుస్తూ చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన కర్ణాటక హైకోర్టు తాజాగా కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. సినీ నటి హేమ న్యాయవాది కోర్టులో హేమ ఎలాంటి నిషేదిత డ్రగ్స్ తీసుకున్నట్లుగా ఆధారాలు లేవని వాదనలు వినిపించారు. అనంతరం పోలీసుల వాదన విన్న కోర్టు ఈ కేసుపై మధ్యంతర స్టే విధించింది. సుమారు నాలుగు వారాలు ఈ స్టే కొనసాగనుంది. ఇప్పటికే హేమ తాను ఎలాంటి డ్రగ్స్ తీసుకోలేదని పలుమార్లు స్పష్టం చేశారు. గతంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను కలవడానికి ప్రయత్నాలు కూడా చేసింది. అలాగే ఈ కేసు వ్యవహారంలో ఆమెపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నిషేధం విధిస్తూ.. 'మా' నిర్ణయం తీసుకుంది. హేమ విచారణలో నిజంగా తప్పు చేసినట్లు తెలిస్తే 'మా' ఆమెను బ్యాన్ చేస్తుందని అధ్యక్షుడు మంచు విష్ణు ప్రకటించి, ఆ వెంటనే ఆమెపై బ్యాన్ విధించారు. తర్వాత ఆమెపై 'మా' నిషేధం ఎత్తివేసినట్లుగా అధికారికంగా ప్రకటించిన విషయం విదితమే.

## నాగచైతన్యకు అల్లు అరవింద్ హామీ

తండేల్ విడుదలకు ఇంకో 35 రోజులు మాత్రమే ఉంది. ఇప్పటిదాకా ప్రమోషన్లు ఊపందుకోలేదు. సంధ్య థియేటర్ దుర్ఘటనలో అల్లు అర్జున్ కేసులో ఇరుక్కోవడం, తర్వాత జరిగిన పరిణామాల వల్ల గీతా ఆర్ట్స్ బృందం రెండు వారాలకు పైగా ఆ ఒత్తిడిలోనే ఉండిపోయింది. దీంతో తండేల్ పబ్లిసిటీ మీద దృష్టి పెట్టేందుకు మనసు రాలేదు. ఇంకోవైపు ఈ పరిణామాలు అక్కినేని ఫ్యాన్స్ కి మనస్థాపం కలిగించాయి. చైతు కెరీర్ లోనే అతి పెద్ద ప్యాన్ ఇండియా మూవీకి ప్రమోషన్లు మొదలుకాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కానీ కారణాలు జెన్యూన్ గా ఉండటం వల్ల ఎవరిని ఏం అనలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 7 విడుదల మీద సందేహాలు ముసురుకోవడంతో అలాంటిదేమి లేదని, ఖచ్చితంగా చెప్పిన డేట్ కి రిలీజ్ చేయడంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని అల్లు అరవింద్ చైతుకి చెప్పడంతో పాటు తనను కలిసిన కొందరు ఫ్యాన్స్ కి హామీ ఇచ్చినట్టు సమాచారం. అంతే కాదు బన్నీ వ్యవహారం కొలిక్కి వస్తోంది కాబట్టి ఇకపై ప్రమోషన్ ఎలా చేయాలనే దాని మీద ప్రత్యేక దృష్టి పెడతామని, బన్నీ వాస్ తో కలిసి ప్రణాళికను సిద్ధం చేయబోతున్నామని చెప్పారట. సో అభిమానులు టెన్షన్ పడేందుకు ఏమి లేదు. చిన్న ప్యాచ్ వర్క్ మినహా తండేల్ దాదాపు పూర్తయ్యే స్టేజిలోనే ఉంది. దర్శకుడు చందూ మొండేటి టైం వృథా కాకుండా పోస్ట్ ప్రొడక్షన్ పనులను దగ్గరుండి చూసుకుంటున్నాడు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతంలో ఇప్పటిదాకా వచ్చింది ఒక పాటనే. కీలకమైన రెండో జాతర సాంగ్ ని ఎల్లుండి రిలీజ్ చేయబోతున్నారు.

## 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నాం



పెళ్లి తర్వాత కొన్ని రోజుల పాటు పసుపు తాడుతో కనిపించింది కీర్తి సురేష్. పెళ్లయిన తర్వాత హీరోయిన్లంతా మళ్లీ సాధారణ జీవితంలోకి వచ్చేస్తారు. కానీ కీర్తిసురేష్ మొత్తం మెడలో పసుపు తాడుతోనే తన సినిమా ప్రచారానికి వచ్చింది. దీని వెనక స్టోరీని ఆమె బయటపెట్టింది. "మా సంప్రదాయం ప్రకారం పెళ్లి తర్వాత కొన్ని రోజుల పాటు పసుపు తాడుతో చేసిన మంగళసూత్రాన్ని మెడలో ధరించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఓ మంచి రోజు చూసి పసుపు తాడు స్థానంలో బంగారం చైన్ పెట్టుకోవచ్చు. నా పెళ్లి తర్వాత బంగారం గొలుసు ధరించడానికి మంచి రోజులు రాలేదు. అందుకే పసుపు తాడుతోనే ప్రచారానికి వచ్చాను. నిజానికి మా కుటంబంలో కొందరు కావాలంటే తాడు తీసేసి, గొలుసు వేసుకోవచ్చన్నారు. కానీ సంప్రదాయం పాటించాలని నాకే అనిపించింది"అని కీర్తిసురేష్ చెప్పింది. ఇక 15 ఏళ్ల నుంచి ప్రేమలో ఉన్నప్పటికీ కీర్తిసురేష్–, ఆంటోనీ ప్రేమ విషయం బయటకు రాలేదు. దీనికి కూడా కారణం వెల్లడించింది. "మా ఇద్దరి కామన్ ఫ్రెండ్స్ కోలీవుడ్‌లో లేరు. అందుకే మా ప్రేమ విషయం రహస్యంగా ఉంది. ఇక పెళ్లి విషయానికొస్తే, 2022 ఏప్రిల్ నుంచే పెళ్లి గురించి మేం మాట్లాడుకుంటూ వచ్చాం"అని కీర్తి వెల్లడించింది.



# క్రీడలు



## తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులకే ఆలౌట్ అయిన టీమిండియా!



భారత్, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో ఐదో, చివరి టెస్టు సిడ్నీ వేదికగా జరుగుతోంది. ఈరోజు మ్యాచ్‌లో తొలిరోజు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అతను టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్‌లో భారత్ రెండు మార్పులు చేసింది. రోహిత్ స్థానంలో శుభ్‌మన్ గిల్, ఆకాష్ దీప్ స్థానంలో ప్రసిద్ధ్ కృష్ణ జట్టులోకి వచ్చారు. మిచెల్ మార్ష్ స్థానంలో ఆస్ట్రేలియా బ్యూ వెబ్‌స్టర్‌తో బరిలోకి. ప్రస్తుతం ఈ సిరీస్‌లో కంగారూ జట్టు 2-1 ఆధిక్యంలో ఉంది. అయితే ఐదో టెస్టులో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ జట్టు మరోసారి నిరాశపరిచింది. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 185 పరుగులకే ఆలౌట్ (×చీణ చాశ్రీశ్రీ హాబ్) అయింది. భారత్ బ్యాటింగ్ లో సింగిల్ డిజిట్‌కే నలుగురు ఆటగాళ్లు ఔటయ్యారు. ఇందులో నితీశ్ కుమార్ రెడ్డి డకౌట్ కూడా ఉంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ 40 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. పంత్ తర్వాత రవీంద్ర జడేజా 26, బుమ్రా 22, గిల్ 20, విరాట్ 17 పరుగులతో ఉన్నారు. ఆసీస్ బౌలింగ్‌లో బోలాండ్ 4 వికెట్లు తీయగా.. స్టార్క్ 3, కమిన్స్ 2, లియాన్ 1 వికెట్ తీశారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25 ఉత్కంఠ గరిష్ట స్థాయికి చేరుకుంది. గత 50 ఏళ్లలో ఎవరూ చేయలేని ఘనతను ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ సాధించాడు. భారత బ్యాట్స్‌మెన్‌పై ఘోరమైన బౌలింగ్‌తో ఈ బౌలర్ క్రికెట్ చరిత్రలో తన పేరును నమోదు చేసుకున్నాడు. కెరీర్‌లో కేవలం 13వ టెస్టులోనే అందరినీ ఆశ్చర్యపరిచి రికార్డు సృష్టించాడు. 35 ఏళ్ల 267 రోజుల వయసులో ఈ ఫాస్ట్ బౌలర్ తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సాధించాడు. ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోలాండ్ 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తన అద్భుతమైన బౌలింగ్‌తో భారత బ్యాట్స్‌మెన్‌లను దెబ్బతీశాడు. తొలి సెషన్‌లో యశస్వి జైస్వాల్ (10), విరాట్ కోహ్లీ (17)లను అవుట్ చేయడం ద్వారా బోలాండ్ టీమ్ ఇండియాకు రెండు పెద్ద షాక్‌లు ఇచ్చాడు. అతని అద్భుతమైన ప్రదర్శన ఆస్ట్రేలియాను పటిష్ట స్థితిలో నిలిపింది. రిషబ్ పంత్, నితీష్ రెడ్డిలను వరుస బంతుల్లో అవుట్ చేయడం ద్వారా బోలాండ్ తన టెస్టు కెరీర్‌లో 50 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఇది అతని 13వ టెస్టు మ్యాచ్ మాత్రమే. విశేషమేమిటంటే.. బోలాండ్ 35 ఏళ్ల 267 రోజుల వయసులో 50 టెస్టు వికెట్లు తీసిన అతి పెద్ద ఫాస్ట్ బౌలర్‌గా నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు 1975లో న్యూజిలాండ్‌కు చెందిన బెవాన్ కాంగ్డన్ (37 ఏళ్ల 10 రోజులు) పేరిట ఉంది.

## తెలుగు తేజాలు జ్యోతి, దీప్తిలకు ‘అర్జున’ పురస్కారాలు




న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం 2024 ఏడాదికి ప్రకటించిన అవార్డుల జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన జ్యోతి యర్రాజి, పారా అథ్లెట్ జీవాంజి దీప్తిలకు చోటు దక్కింది. ప్రతిష్టాత్మక మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డుకు ఈసారి నలుగురు ఎంపిక కాగా.. అర్జున అవార్డుకు ఎంపికైన 32 మంది అథ్లెట్ల జాబితాలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంకు చెందిన జ్యోతి యర్రాజి, వరంగల్ జిల్లాకు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి ఉన్నారు. అర్జున అవార్డుకు ఎంపికైన 32 మందిలో 17మంది పారా అథ్లెట్లు. 2014నుంచి అథ్లెటిక్స్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న జ్యోతి.. 2019లో తొలిసారి జాతీయ అండర్-18 మహిళల హర్డిల్స్‌లో స్వర్ణ పతకం కైవసం చేసుకొని అందరిదృష్టిని ఆకర్షించింది. 2022 ఆసియా క్రీడల్లో 100మీ. హార్డిల్స్‌లో రజత పతకం సాధించి పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ 100మీ. హార్డిల్స్‌లో భారత్‌నుంచి ప్రాతినిధ్యం వహించిన ఏకైక మహిళా అథ్లెట్ జ్యోతి యర్రాజి చరిత్ర సృష్టించింది.

పారిస్ పారా ఒలింపిక్స్‌లో మహిళల 400మీ. 20 విభాగంలో దీప్తి కాంస్యం సాధించింది. 55.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని ఈ ఫీట్ సాధించింది. ఇక ఖేల్‌రత్న అవార్డుకు మను భాకర్(షూటింగ్), గుకేశ్(చెస్), ప్రవీణ్ కుమార్(పారా అథ్లెటిక్స్), హర్మన్‌ప్రీత్ సింగ్(హాకీ) ఎంపికయ్యారు. జనవరి 17న రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వీరంతా అవార్డులు అందుకోనున్నారు.

## రోహిత్ శర్మకు మరో షాక్.. టీమిండియా వన్డే జట్టుకు కొత్త కెప్టెన్!



రోహిత్ ఇప్పటికే టీ20 ఇంటర్నేషనల్ నుండి రిటైర్ అయ్యాడు. గతేడాది 17 ఏళ్ల తర్వాత టీ-20 ప్రపంచకప్‌ను తన టీమ్‌ఇండియా గెలుచుకునేలా చేశాడు. అతను చివరిగా ఆగస్టులో శ్రీలంకతో వన్డే మ్యాచ్ ఆడాడు. సిడ్నీ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో భారత జట్టు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ ఆడడం లేదు. ఈ మ్యాచ్‌లో ప్రస్తుత సిరీస్‌లోని మొదటి టెస్టులో భారత్‌ను విజయపథంలో నడిపించిన జస్ప్రీత్ బుమ్రా అతని స్థానంలో కెప్టెన్సీని చేపట్టాడు. దీన్ని బట్టి ఇప్పుడు టెస్టుల్లో కెప్టెన్‌గా రోహిత్ కనిపించడం లేదన్న విషయం స్పష్టమవుతోంది.గతేడాది టీ20 ప్రపంచకప్‌ను జట్టును గెలిపించిన రోహిత్ వన్డే కెప్టెన్సీని కోల్పోవచ్చునని ఇప్పుడు వార్తలు వస్తున్నాయి. ఓ నివేదిక ప్రకారం.. రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో హార్దిక్ పాండ్యా భారత్‌కు నాయకత్వం వహించడాన్ని చూడవచ్చు. ఇప్పటి వరకు మూడు వన్డేలు, 16 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. నివేదికల ప్రకారం.., ఫిబ్రవరిలో పాకిస్తాన్, దుబాయ్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం నాయకత్వ ఎంపికలను చర్చించడానికి దీజజ× సిద్ధంగా ఉంది. రోహిత్ కెప్టెన్సీపై చర్చ జరిగితే ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాను ఈ పదవికి ఎంపిక చేయవచ్చు. హార్దిక్‌కి ఇప్పటికే రెండు వైట్‌బాల్ ఫార్మాట్‌లలో కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం ఉంది. ఇది కాకుండా రోహిత్ ఇప్పటికే టీ20 ఇంటర్నేషనల్ నుండి రిటైర్ అయ్యాడు. గతేడాది 17 ఏళ్ల తర్వాత టీ-20 ప్రపంచకప్‌ను తన టీమ్‌ఇండియా గెలుచుకునేలా చేశాడు. అతను చివరిగా ఆగస్టులో శ్రీలంకతో వన్డే మ్యాచ్ ఆడాడు. అయితే టీ20ల నుంచి రిటైర్ అయిన రోహిత్ శర్మ టెస్టులకు కూడా గుడ్ బై చెప్పనున్నట్లు తెలుస్తోంది. అందుకోసమే సిడ్నీలో ఆసీస్‌తో జరుగుతున్న చివరి మ్యాచ్‌కు ఆయన గైర్హాజరీ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వన్డేలకు కూడా రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని ఊహాగానాలు మొదలయ్యాయి.

## తీరు మార్చుకొని టీమిండియా..



సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్టు కోసం భారత కెప్టెన్ రోహిత్ శర్మ భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో భాగం కాలేదు. అతను ఈ మ్యాచ్‌కు విశ్రాంతి తీసుకునే ఎంపికను ఎంచుకున్నాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్-గవాస్కర్ సిరీస్ చివరి టెస్టు జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అతని నిర్ణయం తప్పని ఆస్ట్రేలియా బౌలర్లు నిరూపించారు. ఈ సిరీస్‌లో భారత బ్యాట్స్‌మెన్‌ల ప్రదర్శన చెప్పుకోదగిన విధంగా లేదు. భారత బ్యాట్స్‌మెన్‌ల పేలవ ఫామ్‌ను ఆస్ట్రేలియా బౌలర్లు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. సిడ్నీ టెస్టులో భారత్ ప్లేయింగ్ ఎలెవన్‌లో రెండు ప్రధాన మార్పులు కనిపించాయి. పింక్ టెస్ట్ భారత్‌కు చాలా ముఖ్యమైనది. బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను నిలబెట్టుకోవాలంటే భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం తప్పనిసరి. బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భారత్ తరఫున అత్యంత విజయవంతమైన బ్యాట్స్‌మెన్‌గా నిలిచిన యశస్వి జైస్వాల్.. సిడ్నీ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రాణించలేకపోయాడు. ఐదో టెస్టులో స్కాట్ బౌలాండ్ చేతిలో అవుట్ అయ్యాడు. జైస్వాల్ 26 బంతులు ఎదుర్కొని 10 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్ మరోసారి నిరాశపర్చాడు. సిరీస్‌లో తొలి 3 మ్యాచ్‌ల్లో రాహుల్ ఆటతీరు బాగానే ఉంది. మెల్‌బోర్న్ తర్వాత రాహుల్ కూడా సిడ్నీ టెస్టులో 4 పరుగులకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. అతను 4 పరుగుల స్కోరు వద్ద ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. సిడ్నీ టెస్టులో పునరాగమనం చేసిన శుభ్‌మన్ గిల్ కూడా 20 పరుగులు చేసి ఔటయ్యాడు. నాథన్ లియాన్ బౌలింగ్‌లో స్టీవ్ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి మూడో వికెట్‌గా పెవిలియన్ బాట పట్టాడు. శుభ్‌మన్ గిల్ 64 బంతుల్లో 20 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. సిడ్నీ టెస్టులో భారత్ కేవలం 17 పరుగుల వద్ద 2 వికెట్లు కోల్పోయింది. దీంతో భారత్ కష్టాలు పెరిగాయి. అయితే తర్వాత విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ భాగస్వామ్యం జట్టును మళ్లీ మ్యాచ్‌లోకి తీసుకొచ్చింది. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ మధ్య 39 పరుగుల భాగస్వామ్యం ఉంది. ఆ తర్వాత నాథన్ లియాన్ శుభ్‌మన్ గిల్ వికెట్‌ను తీసి ఆస్ట్రేలియా జట్టులో జోష్ నింపాడు. అయితే ఒకానొక దశలో కోహ్లీ క్రీజుల్లో సెట్ అవుతున్నాడు అనుకోగా.. ఆసీస్ బౌలర్ టీమిండియాకు బిగ్ షాక్ ఇచ్చాడు. 69 బంతుల్లో 17 పరుగులు చేసిన విరాట్ కోహ్లీని బోలాండ్ ఔట్ చేశాడు. దీంతో భారత్ జట్టు 72 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం క్రీజులో రిషబ్ పంత్ (14), రవీంద్ర జడేజా (4) ఉన్నారు. ఈ వార్త రాసే సమయానికి భారత్ స్కోర్ 4 వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది.

## రోహిత్ శర్మ కారణంగా గిల్ బయట ఉంటున్నాడు



మెల్‌బోర్న్ టెస్ట్ ఓడిన తర్వాత గంభీర్ టీమిండియాకు క్లాస్ పీకినట్లు వార్తలువచ్చాయి. అయితే అవి తప్పుడు వార్తలు అంటూ, అలాంటిదేమి లేదని గంభీర్ చెప్పాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్‌లో ఇప్పటివరకు నాలుగు టెస్టు మ్యాచ్‌లు జరిగాయి. ప్రస్తుతం సిరీస్‌లో ఆస్ట్రేలియా జట్టు 2 మ్యాచ్ లు గెలిచి భారత్ పై ఆధిక్యం ప్రదర్శించింది. సిరీస్‌లోని చివరి టెస్టు రేపు జనవరి 3 నుంచి సిడ్నీలో జరగనుంది. ఈ టెస్ట్ మ్యాచ్‌కు ముందు విలేకరుల సమావేశంలో గౌతమ్ గంభీర్ కెప్టెన్ రోహిత్‌ను తుది జట్టులో ఉంచాలనుకోవట్లేదని చెప్పాడు . అయితే ఇక్కడ ఆశ్చర్యపడాల్సిందేమి లేదు. ఈ సిరీస్ లో రోహిత్ తీవ్రంగా నిరాశపరిచాడు. రెండంకెల స్కోర్ చేయడానికి ఆపసోపాలు పడ్డాడు. ముఖ్యంగా తనకు బాగా నచ్చిన ఫుల్ షాట్ ని ఆడేందుకు కూడా ఇబ్బంది పడుతున్నాడు. ఈ సిరీస్ లో రోహిత్ 31 పరుగులు మాత్రమే చేశాడంటే హిట్ మ్యాన్ ఫామ్ ఎంత దారుణంగా ఉందొ అర్థం చేసుకోవచ్చు. సిడ్నీ టెస్ట్ భారత్ కు అత్యంత కీలకంగా మారిన వేళ రోహిత్ ని పక్కనపెట్టే ఆలోచనలో గంభీర్ ఉన్నట్లు తెలుస్తుంది. సిడ్నీ టెస్ట్ మ్యాచ్ రోజు పిచ్‌ని బట్టి రోహిత్ ని ఆడించాలా వవద్ద అనేది డిసైడ్ చేస్తామని గంభీర్ పేర్కొన్నాడు. ఈ సమాధానంతో రోహిత్ శర్మ రిటైర్మెంట్ వార్తలకు గంభీర్ ఆజ్యం పోశాడు. ఇప్పుడు ఈ విషయంపై భారత మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి స్పందించాడు. రోహిత్ రిటైరైతే అదేమీ పెద్ద విషయం కాదని అంటున్నారు. రోహిత్‌కు 37 ఏళ్లు కావడం, అతను ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉండటం వల్ల శుభ్‌మన్ గిల్ లాంటి ఆటగాడు బయట ఉండాల్సి వస్తుందని శాస్త్రి చెప్పాడు. 2024లో 40 సగటు కంటే ఎక్కువ ఉన్న గిల్ వంటి యువ ఆటగాళ్ళు వేచి ఉన్నారు. నాణ్యమైన ఆటగాడు బెంచ్‌పై కూర్చోవడం ఆశ్చర్యపరుస్తుందని శాస్త్రి తన అభిప్రాయాన్ని తెలిపాడు. మరోవైపు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లో కెప్టెన్ రోహిత్ నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడానికి వచ్చాడు. కానీ అతను మైదానంలో భిన్నంగా కనిపించాడు. రోహిత్ ఎక్కువసేపు మైదానంలో ప్రాక్టీస్ చేయలేదు. జస్ప్రీత్ బుమ్రా మాత్రమే అతనితో మాట్లాడటం కనిపించింది. రోహిత్ ని చూస్తుంటే టీమ్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఏదో గొడవ జరిగినట్లు అనిపించింది. మెల్‌బోర్న్ టెస్ట్ ఓడిన తర్వాత గంభీర్ టీమిండియాకు క్లాస్ పీకినట్లు వార్తలువచ్చాయి.

# మాజీ మంత్రిణి కలసిన మణికొండ బీ.ఆర్.ఎస్ నాయకులు



**గండీపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 03** జనవరి 2025మాజీ మంత్రిణి, ప్రస్తుత మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని, భారత రాష్ట్ర సమితి రాజేంద్ర నగర్ ఇంఛార్జి, రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలవడానికి మణికొండ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వారి ఇంటికి వెళ్ళడం జరిగినదని, ఈ సందర్భముగా రాబోయే అన్నీ ఎన్నికలలో బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని కార్యకర్తలకు పిలుపునిస్తు రానున్న పంచాయతీ ఎన్నికలతో పాటు కౌన్సిల్ కానీ కార్పొరేషన్ ఎన్నికలకు గాని స్థానిక నాయకులు సంసిద్ధులుగా ఉండాలనీ అందు నిమిత్తం ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా ఎల్ల వేళలా మేముంటామని హామీ ఇచ్చారని, పార్టీ తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో పాలు పంచుకొంటూ ప్రజా సౌకర్యార్థం ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని సీతారాం ధూళిపాళ తెలుపుతూ, ఈ కార్యక్రమంలో ధనరాజ్, రూపా రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, అందె లక్ష్మణ్ రావు, ఉపెందర్నాథ్ రెడ్డి, విజయ లక్ష్మి, రాంసుబ్బా రెడ్డి, ఆరీఫ్ మొహమ్మద్, టోనీ, జై, శ్రీధర్, సుమ, రేఖ, కృపాకర్, రవి, అనూష, మంజు, అన్ను, గుట్టమిది నరేందర్, విఠల్, మాల్యాద్రి నాయుడు, కిరణ్ తది తరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో బీసీ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే గారి 194 జయంతి వేడుకలు.

## సావిత్రి భాయి పూలే సంఘసంస్కర్త, ఆదర్శ మహిళ.
## సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్.





**తూప్రాన్, జనవరి, 3. ప్రజాబలం ప్రతినిధి :**-మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తూప్రాన్ లో భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే గారి 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్,నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. సావిత్రిబాయి పూలే సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే సతీమణి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని మరియు మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్,మచ్చ యాదగిరి ,గడ్డం ప్రశాంత్ కుమారు మాట్లాడుతూ ఈ రోజు మహిళలకు చాలా శుభదినం. మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన శ్రీమతి సావిత్రిబాయి పూలే గారి జయంతిని మహిళా దినోత్సవం గా జరుపుకోవడం వల్ల మనము ఆమెకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతాము కాబట్టి మహిళా దినోత్సవం గా జరుపుకోవడం ద్వారానే మనం ఆమెకు నిజమైన నివాళులు అర్పించడం జరిగిందనీ తెలిపారు. మహిళా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బండ నాగరాజు యాదవ్ గడ్డం ప్రశాంత్ కుమార్, మచ్చ యాదగిరి,జైపల్ రాథొడ్, గడ్డమీది నాగరాజు గౌడ్ , జిడిపల్లి బాలయ్య వివిధ కుల సంఘల నాయకులు,ప్రాజప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే 194వ జయంతి

## సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగిస్తాం
## కాంగ్రెస్ ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతి అధికారికంగా జరపడం అభినందనీయం
## అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 03 :** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తామని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తోగరు రాజు అన్నారు.శుక్రవారం పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే జయంతిని నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో మొట్టమొదటి సారిగా మహిళలకు, దళితులకు, గిరిజనులకు,వెనకబడిన తరగతులకు అందరికీ విద్య అందించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. బాలిక విద్య, వితంతు విద్య, కోసం ఎన్నో పాఠశాలల నెలకొల్పిందన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చొప్పదండి రమేష్,బైరం లింగన్న,జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, చాతరాజు రాజేష్,మామిడి సన్నీ, కండె మొగిలి,అడ్లురి శివ,బానేష్ మేకల,మినుముల వేణు,మంచాల కుమార్,మొగిలి,ప్రదీప్,జోసెఫ్ , చుంచు సతీష్,నవీన్ తరులు పాల్గొన్నారు.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు
## అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 03 :** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది.మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.(భారతియ న్యాయ సంహిత) %దీచీూ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.డీజే,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.చిన్నపిల్లలు వృద్ధులు రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా,శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు.ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.(భారతియ న్యాయ సంహిత) %దీచీూ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు.

# యాదవులకు జనాభా ప్రాతిపదికగా చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలి

## అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వక్తల డిమాండ్




**ఇల్లందు ప్రతినిధి జనవరి 03 (ప్రజాబలం)** బీసీ కులాలలో అధిక జనాభా గలిగిన యాదవులను పార్టీలు, ప్రభుత్వాలుఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని, గద్దెనెక్కిన తర్వాత యాదవులకు పదవులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ విషయాన్ని సహించేది లేదని, భవిష్యత్తులో ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే ప్రతిఘటన తప్పదని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పార్టీలను ఉద్దేశించి హెచ్చరించారు హైదరాబాద్ శుభం కన్వెన్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది తెలంగాణ జనాభాలో దాదాపు 20 శాతం ఉన్న యాదవులకు చట్ట సభలలో గాని రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో గాని, జిల్లాస్థాయి పదవులలో గాని నేటి ప్రభుత్వం అవకాశం కల్పించడం లేదని, గత ప్రభుత్వంలోనే కనీసం గుడ్డిలో మెల్లగా అన్నట్లు అవకాశాలు వచ్చాయని, ఈనాటి అధికారపార్టీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, ఇదే విధంగా కొనసాగితే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో తమ సత్తా చూపక తప్పదని, వెంటనే రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులను, జిల్లాస్థాయి పదవులను ప్రకటించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో యాదవులకు గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు ఆసరా పెన్షన్ కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతల రవీందర్ యాదవ్, ఈశ్వరమ్మ, మహబూబ్ నగర్ నుండి శ్రీనివాస్ యాదవ్, మేకల రాజేందర్, బొంతు శ్రీదేవి యాదవ్, గొర్ల యశ్వంత్, బమ్మిడి శ్రీనివాస్ పోచబోయిన శ్రీహరి, మైల్ కోల్ మహేందర్, శేఖర్ యాదవ్, యడ్ల హరిబాబు, తోడేటి లింగరాజు, పల్లెబోయిన శ్రీనివాస్ వేల్పుల రవికుమార్, మేకల మల్లికార్జునరావు మరియు జిల్లాల నుండి యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# బోడెపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో అఫ్రా కు ఆర్థిక సాయం అందజేసిన బోడెపూడి రాజా



**ఖమ్మం నియోజకవర్గ ప్రతినిధి జనవరి 3** (ప్రజాబలం) ఖమ్మం నియోజకవర్గం బోడపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు పేద విద్యార్థులకు పేద ప్రజలకు బియ్యం కూరగాయలు పంపిణీ చేసినాడు వరదల కాలంలో అనేకమంది ప్రజలను ఆదుకుంటూ ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజల మనల్ని పొందినాడు తాజాగా ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 38 వ డివిజన్ లో గల ఖిల్లా లో నివాసం ఉంటున్న షేక్ నజీమా కుమార్తె అయిన షేక్ అఫ్రా కు కరాటి బ్లాక్ బెల్ట్ పోటీలకు పోటీపడుతున్న అభినందలు తెలుపుతూ బోడేపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థికసహాయం ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు యువ నాయకులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఖమ్మం లో భారీ ర్యాలీ

## నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ




**ఖమ్మం నియోజకవర్గ ప్రతినిధి జనవరి 3 (ప్రజాబలం)** ఖమ్మం నియోజకవర్గం సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అత్యద్భుతమైన మహా ప్రదర్శన తో పాటుగా ర్యాలీ జరిగినది తెలంగాణ తల్లితో, డప్పులతో, కోలాటాలతో, బతకమ్మలతో, నీటి బిందెలతో ఖమ్మం జడ్పీ సెంటర్ నుంచి మయూరి సెంటర్ వరకు, మయూరి సెంటర్ నుంచి జెడ్పీ సెంటర్ వరకు భారీ ర్యాలీగా వచ్చి అద్భుతమైన ప్రదర్శన చేసి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయా లు ఉట్టిపడే విధంగా ఖమ్మం పట్టణ ప్రజలను ఆకర్షించే విధంగా మహాద్భుతమైన ప్రదర్శన తో భారీ ర్యాలీ చేయడం జరిగింది ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద కోలాటాలతో బతకమ్మలతో డప్పులతో, నీటి బిందెలతో మహిళలు అద్భుతమైన కళా నృత్యాలు చేసి ఖమ్మం పట్టణ ప్రజలను ఆకర్షించే విధంగా సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అద్భుతమైన ప్రదర్శన చేయడం చాలా గర్వముగా ఉన్నది తెలంగాణ సంస్కృతి, ఆచార సాంప్రదాయాలకు ప్రతీక బతకమ్మలు, కోలాటాలు వాటిని అద్భుతంగా ప్రదర్శించి తెలంగాణ ప్రజలతో పాటు, యావత్తు భారతదేశముతో పాటు, ప్రపంచ దేశాలలో ఉన్న తెలుగు వారికి అంకితం చేస్తున్నాము అనే ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు ఈ కార్యక్రమం లో షేక్ చాందిభి రాయల సంధ్య, రణబోతుల ఉమా, దిరిషాల ఉమా, మహేశ్వర పు మాధవి, సున్నం దీప్తి, దుగ్గిరాల కోటీశ్వరి, రేణుక, కల్వకుంట్ల శాంతి, సిహెచ్ నాగమణి, షేక్ సోనీ, ఊటుకూరు సింధు, నాగమణి, సుజాత, స్వరూప, వరలక్ష్మి, కవిత, రమా దేవి, సంగీత, జ్యోతి, శ్రీలక్ష్మి, రమాదేవి, సత్యవతి, రత్తమ్మ, ఈశ్వరమ్మ మొత్తం 162మంది సఖి జాతీయ మహిళా మండలి సభ్యులు పాల్గొని ఘన విజయం చేసినారు

# నేడు ఖమ్మం కు డాక్టర్ కే ఏ పాల్ రాక

## సర్పంచ్ లు మేధావులతో ఆత్మీయ సదస్సు

## మీడియాతో ముఖాముఖి



**ఖమ్మం ప్రతినిధి జనవరి 03 (ప్రజాబలం)**ఖమ్మం ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ రేపు ఖమ్మం రానున్నారు ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సదస్సులను నిర్వహిస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్లు చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను పూర్తి చేశారు

ఈనెల 4 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మంలోని బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించనున్నారు. అనంతరం సర్పంచులు మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వివిధ సామాజికవర్గాల కు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## మహిళా జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే

## -టి.జి.పి.ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పులేటి నరేష్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 3** :అణగారిన మహిళల జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే అని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పులేటి నరేష్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మందమర్రి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో ముందుగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పు కోసం సావిత్రి బాయి పూలే దంపతులు పునాది వేశారని, మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణచివేతలకు గురైనవారికి న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని తెలిపారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. మహిళలను అక్షరాస్యులను చేయడానికి సావిత్రిబాయి పూలే ఎంతో శ్రమించారన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుపద్మజను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మంతెన సదానందం, ప్రధాన కార్యదర్శి బియ్యాల ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు పులిపాక శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి శానగొండ సంపత్, కోశాధికారి కొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

## జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 3:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జనవరి 3వ తేదీన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్రమంతటా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను జరుపుకొనుటకు ఆదేశాలు జారీ చేయబడినవి.

తదనగుణంగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని పాఠశాలల యందు గల మహిళ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించడంమైనది. అదేవిధంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయబడినది. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల యందు ఉపాధ్యాయ బృందము మరియు విద్యార్థులచే సత్కారము చేయబడినారు.

## చదువుల తల్లి సావిత్రి బాయి పూలేకు ఘన నివాళులు

## యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 3** స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. నూతన వ్యవస్థ కోసం,ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలా మంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ, ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ మహానీయురాలి జయంతి జనవరి 3 వ తేదిని పురస్కరించుకొని, మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్ణయించడం అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి వర్గానికి గతంలో ఎన్నడు లేని విధంగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళ ఉపాధ్యాయులకు సన్మానం



హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 3 తేదీ 03 :01: 2025 రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులుగా ఉన్నటువంటి జి. అన్నపూర్ణ,జె. రాధికారాణి,సిహెచ్.కౌసల్య,డి. ఉమాదేవి లను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్.వేణు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జనవరి 3న 1831 లో నైగా మహారాష్ట్ర రాష్ట్రంలోని సతారా జిల్లాలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించారు. 1840 సంవత్సరంలో జ్యోతిరావు పూలే తో వివాహము జరిగిన తర్వాత సావిత్రిబాయి పూలే విద్యభ్యాసము నేర్చుకుని భర్తతో కలిసి సామాజిక రుగ్మతలను కులమత బేధాలను బాల్య వివాహాలను రూపుమాపడానికి బాలికల విద్యను మెరుగుపరచడానికి ఎంతో కృషి చేశారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి మిన్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసినటువంటి జ్యోతిరావు పూలే ని 1840 లో వివాహం చేసుకున్నారు,భర్త జ్యోతిరావు పూలే సహకారంతో విద్యభ్యాసాన్ని నేర్చుకుని 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు. అలాగే సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. స్ఫూర్తిదాయకంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సామాజిక రుగ్మతలను సాంఘిక దురాచారాలను విడనాడి దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు జి. అన్నపూర్ణ,జె. రాధికారానీ,సిహెచ్. కౌసల్య,డి. ఉమాదేవి లను ఘనంగా సత్కరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, ఉపాధ్యాయులు సిహెచ్. వేణు,కే. శంకర్,ఎం. సమిరెడ్డి,కె. సత్యనారాయణ,ఏ. సురేష్ ,ఏ.మనోహర్ రెడ్డి,ఎం సుధాకర్, సిహెచ్. రామకృష్ణ, ఎస్. విశ్వతేజ విద్యార్థులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 3** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) ఉపాధ్యాయ సంఘ 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైనటువంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారికి స్కేల్ తో కూడిన వేతనాన్ని మంజూరు చేస్తూ రెగ్యులర్ చేయవలెనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలైనటువంటి పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు, పిఆర్సి నీ వెంటనే ప్రకటించాలని 317 ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారి స్థానికతను పరిశీలించి బదిలీ చేయాలని, భార్యాభర్తల ఉద్యోగులను వెంటనే ఒకే జిల్లాకు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలైనటువంటి పి ఆర్ సి, పెండింగ్లో ఉన్న డిఎలు, 317 ద్వారా ఏర్పడిన ఉద్యోగుల సమస్యలు, ఉపాధ్యాయుల సర్దుబాటు, సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉన్న కారణంగా వారి స్థానంలో రెగ్యులర్ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం అసమాంజసమైనటువంటి ప్రక్రియ అని సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించి స్కేల్ తో కూడినటువంటి వేతనాన్ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల డిటిఎఫ్. అధ్యక్షులు సిహెచ్. వేణు, ప్రధాన కార్యదర్శి ఎస్. సంపత్ మరియు డిటిఎఫ్ సీనియర్ కార్యకర్తలు ఎం. సమిరెడ్డి, జి. ప్రకాష్, బాలరాజు, జి .అన్నపూర్ణ, జె. రాధికారానీ, సిహెచ్. కౌసల్య, సిహెచ్. రామకృష్ణ, ఎం. సుధాకర్, కే. శంకర్, కె. సత్యం, ఏ. సురేష్, ఏం. మనోహర్ రెడ్డి, డి. ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆంగ్ల భాష పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలా చర్యలు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఆంగ్లంలో మాట్లాడేందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి

## భాష పట్ల విద్యార్థులలో భయం, మొహమాటం తొలగించాలి



**ఖమ్మం ప్రతినిధి జనవరి 03 (ప్రజాబలం)** ఖమ్మం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు శుక్రవారం కొణిజర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నందు తరగతి గదులు, డిజిటల్ క్లాసు రూమ్ లు తిరిగి విద్యార్థులతో ముచ్చటించారు వి కెన్ లెర్న్ ఇంగ్లీష్ డిజిటల్ క్లాస్ రూంలో ఇంగ్లీష్ బోధనను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం కాలంలో ఇంగ్లీష్ భాష పరిజ్ఞానం, మాట్లాడే విధానం పై విద్యార్థులకు కలెక్టర్ అవగాహన కల్పించారు విద్యార్థులతో కలిసి ఇంగ్లీష్ లో మాట్లాడారు. తప్పు అయిన సరే మనం ఇంగ్లీష్ మాట్లాడడం రోజు ప్రయత్నించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ భోధన కార్యక్రమం అమలవుతున్న విధానం ఉపాధ్యాయులు చెప్పే బోధన, విద్యార్థుల భాషా పురోగతి పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు

వి కెన్ లెర్న్ ఇంగ్లీష్ భాషా అమలుపై జిల్లా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు, ఆంగ్లం మాట్లాడటంలో విద్యార్థుల పురోగతి, పాఠశాల టైం టేబుల్, తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 34 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 6వ, 7వ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సును విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలా చూడాలని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ లో విద్యార్థుల పురోగతి పరీక్షిస్తూ ఉండాలని, విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడుకునేలా మనం వారిని ప్రోత్సహించాలని అన్నారు విద్యార్థులు నమ్మకంతో ఆంగ్లంలో సునాయసంగా మాట్లాడేందుకు చాలా సమయం పడుతుందని, విద్యార్థుల స్థితి గతులను ప్రతి క్వార్టర్ కు పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు విద్యార్థులకు కాన్సెప్ట్ అర్థమయ్యేలా బోధన జరగాలని, క్లాస్ లో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహిస్తూ వారు కూడా ఆంగ్ల భాష మాట్లాడేలా చూడాలని అన్నారు విద్యార్థులు తప్పులు మాట్లాడినా వెంటనే కరెక్ట్ చేయాల్సిన అవసరం లేదని, ముందు భయం, మొహమాటం లేకుండా విద్యార్థులు మాట్లాడడం ముఖ్యమని, విద్యార్థులలో నమ్మకం కలిగితే భాష నేర్చుకోవడం ఎక్కువ సమయం పట్టదని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, కొణిజర్ల తహసీల్దారు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాగౌడ్ వర్ధంతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 3** :మందమర్రి పట్టణంలో ఘనంగా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఎల్లా గౌడ్ 5 వ వర్ధంతి గురువారం పట్టణంలో పాత బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదెలు ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ కేంద్ర నాయకులు కాంపల్లి సమ్మయ్య మాట్లాడుతూ నోముల ఎల్లా గౌడ్ కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ లో తిరగాలంటే భయపడిన రోజుల్లో పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని ముందుకు నడిపించే కాంగ్రెస్ పార్టీని కాపాడిన గొప్ప నేత ఎల్లాగౌడ్ అని అన్నారు. చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామిని, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణని కలిసి మందమర్రిలో నోముల ఎల్లా గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు గౌడ సంఘం నాయకులు నోముల ఎల్లా గౌడ్ కుటుంబ సభ్యులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్మల్ కలెక్టరేట్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు.విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి,సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని,తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు.అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు.ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా,వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు.ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని,అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్,పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి,ఏవో సూర్యారావు, ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన సావిత్రిబాయి పూలే బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్



**ప్రజాబలం చెన్నూర్ నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 3 :** స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిని సావిత్రిబాయి పూలేని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు అన్నారు. గురువారం మందమర్రి పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ

జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సావిత్రిబా పూలే చిత్రపటానికి మాల వేసి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షుడు సకినాల శంకర్. మందమర్రి పట్టణ గౌరవాధ్యక్షుడు పోలు శ్రీనివాస్ లు మాట్లాడుతూ సావిత్రిబా పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసారన్నారు. జ్యోతీరావ్ పూలే భార్య సావిత్రిబాపులే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, కోశాధికారి కాదలి శ్రీనివాసరావు. జిల్లా ప్రధాన కార్యదర్శి. నేరెళ్ల వెంకటేష్. పట్టణ ముఖ్య సలహాదారుడు రామసాని. శేఖర్. మందమర్రి మండల అధ్యక్షుడు కుదిరె అంజయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ బెర వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ దేవలపల్లి ప్రభాకర్. ఎదులపురం రాజు. పోలు సంపత్. గాండ్ల సంజీవ్. మాదగొని శంకర్. పోలు కుమార్. కొక్కుల సారంగపాణి గట్ల సారంగపాణి. స్వచ్ఛంద సేవా అధ్యక్షులు ఇబ్రహీం సామాజిక కవి రచయిత సుందిళ్ల రాజయ్య రమేష్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ తరగతులకు ఆహ్వానం




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 3** :సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత శిక్షణ తరగతులు టైలరింగ్,బ్యూటీషియన్,మగ్గం వర్క్, కంప్యూటర్ కోర్స్ (డి. స. ఏ) తరగతులను మందమర్రి ఏరియలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోవలసిన వారు, సింగరేణి ఉద్యోగి భార్య వారి పిల్లలు, మాజీ ఉద్యోగి భార్య వారి పిల్లలు, భూ నిర్వాసితులు మరియు మందమర్రి ఏరియలోని కే.కే ఓ.సీ.పీ ప్రాజెక్టు మరియు ఆర్కే.ఓ.సి.పి ప్రాజెక్ట్ రామకృష్ణాపూర్, మరియు చుట్టుప్రక్కల గ్రామాల మహిళలు శిక్షణ కొరకు జనవరి 4 నుండి 9 వరకు జి.ఎం ఆఫీస్ లోని పర్సనల్

డిపార్టుమెంట్, సింగరేణి సేవాసమితిలో దరఖాస్తు చేసుకోగలరని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పైన తెలిపిన వివరముల కొరకు 7032878575, 8688150431 సంప్రదించాలని కోరారు.

# ప్రైవేటు హాస్పటల్లను సందర్శించిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 3** శుక్రవారం నాడు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ హాస్పటల్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న లలిత డెంటల్, బిట్లాస్ డెంటల్, మమత డెంటల్, పి ఆర్ కె డెంటల్, దుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను పరిశీలించడం జరిగింది. పరిశీలన లో భాగంగా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అనుమతి పత్రాలను వార్డులను మరియు పేషెంట్స్ కు అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి పరిశీలించారు.పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్పత్రులు నడిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..




# ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ...."ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్" "వేల గొంతులు లక్ష డప్పులు"మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం మద్దతుగా అన్ని సామాజిక వర్గాల డప్పు కళ బృందాల నాయకులు/కళాకారుల సమావేశం హైదరాబాదులోని హబ్సిగూడలో జరిగిందిముఖ్య అతిథిగా ఓఖీఖూ అధినేత మందకృష్ణ మాదిగ గారు పాల్గొని డప్పు కొట్టి ప్రసంగించి దిశానిర్దేశం చేశారుఈ కార్యక్రమంలో ఉమ్మడి పది జిల్లాల గాయకులు,డప్పు కళాకారులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com